కావ్యనాటకాదిపరిశీలనము.

అవ్వారి సుబ్రహ్మణ్య శాస్త్రి.

వెల రు 1—0—0.

కావ్యనా — దిపరిశీలన; ౨.

వ్యాసరచనాభ్యాసమున కుపయోగించుపుస్తకము.

ఇందలి

విషయానుక్రమణిక.

౩—మృచ్ఛకటికనాటకౌచితి.

మట్టిబండి కథనెల్ల సూచించుచు రసప్రసారాస్పదమగుచున్నదనుట.

౪—నైషధములు.

కొన్నిచోట్ల శ్రీహర్షుఁడు మించుట కొన్నిచోట్ల శ్రీనాథుఁడుమించుట.

౫—లక్షణనిర్బంధము

దశరూపకములోని నియమబాహుళ్యము. అలంకారదృష్టి. అనునవి విమర్శింపఁబడినవి

౬—చింతామణిసూచన.

గ్రామ్య గ్రాంథిక భాషల విచారణచేయబడినది.

౭—వ్యాకరణబాహుళ్యము.

భాషాప్రవేశసాధనమగు వ్యాకరణము సంస్కృతములోవలె విరివి గాక ఇంగిలీషులోవలె మితముగ నుండవలెననుట.

౮—ద్రౌపదిరోషము.

ఉద్యోగపర్వమున వ్యాసుఁడు ప్రకటనగఁజూపిన యీభావమును రాజశాంతోచితమగునట్లు నిగూఢముగా సూక్తివైదగ్ధ్యముతోఁ దిక్కన ధ్వనింపజేయుట.

౯—భారతకవియౌచితి.

సంజయరాయభారములో శ్రీకృష్ణధర్మనంజయుల నైపుణ్యమును సముచితముగఁ జూపుట.

౧౦—బమ్మెరపోతరాజుకవిదృష్టి.

రజోగుణప్రధానుఁడగు హిరణ్యకశిపునిభావములచొప్పెత్తినట్లువ్రాయుట.

వలయువారు

అవ్వారిసుబ్రహ్మణ్యశాస్త్రిఁ-కొవ్వూరు, పశ్చిమగోదావరిజిల్లా.

ఉత్తరరామచరిత్ర.

భవభూతి రచితమైన యుత్తరరామచరిత నాటకమునకుఁ బ్రకృతి వాల్మీకి రచితమైన శ్రీమద్రామాయణోత్తరకాండమందలి కథయై యున్నది ఆకథాంశములను గొన్నిటిని సూచించియుఁ గొన్నిటిని విడనాడియుఁ గొన్నిటిని లాతిపర్యవసానముల కుపయోగించుకొనియుఁ గొన్నిటిని మార్చియుఁ గొన్నిక్రొత్తలు కల్పియు భవభూతిమహాకవి నాటకమును వ్రాసియుండెను.

పట్టాభిషేకానంతరమున శ్రీరాముని వందిజనులు నుతించుటను వాల్మీకి వాకొనెను. ఆవిషయమును భవభూతి మహాకవి ప్రస్తావనలో నటునిచేత „తేనహి నిరూపయతు రాజ్ఞస్సుపరిశుద్ధా ముపస్థానపద్ధతిం భావః" అని సూచన సేయించి దానిచే సీతాపవాద మెల్లరయెడల వ్యాపించియున్నదను నంశమును వాల్మీకిప్రోక్తమును బ్రసంగ సంగతిగాఁ జెప్పించుచున్నాఁడు. "సర్వథా ఋషయో దేవతాశ్చ శ్రేయో విధాస్యంతి" అని వాక్యార్థసూచన చేయుచున్నాఁడు. మఱియు "యేనామ కేచి దిహ నః ప్రథయ న్త్యవజ్ఞాం జానంతి తే కిమపి తాన్ప్రతి నైష యత్నః" అని యితర స్థలమునఁ జెప్పఁబడిన కవియౌద్ధత్యము గూడ నీప్రసంగము

వసే "వాచాం సాధుత్వే దుర్జనో జనః" అని లోకుల పామరత్వముమీఁద వినుపుకొనుటచే వ్యక్తపఱుపఁబడె. పట్టాభిషేకమునకు వచ్చిన జనకుఁడుమున్నగు రాజులు మొదలైనవారందఱును వెళ్ళిరనియు, వానరులును రాక్షసులును రెండుమాసములుండిపోయిరనియు వాల్మీకి వ్రాసెను. అదియుంతయుఁ బ్రస్తావనలో సూత్రధారుఁడు "కిమిదానీం విశ్రాంతచారచరణాని చత్వరస్థానాని" అని యడిగినప్పుడు నటునిచేఁ జెప్పించెను.

ఈప్రసంగములోఁ గలిపి ఋశ్యశృంగుని యజ్ఞమునకు వసిష్ఠుఁడును అరుంధతియుఁ గౌసల్యాకైకయీసుమిత్రలును బోయిరని తనచేఁ గల్పింపఁబడిన యంశమును జెప్పెను. ఈకల్పన సీతను గర్భభారాలసను గానడవులకుఁ బాపుటయందలి యసంభవమును దీసివేయుచున్నది. తల్లులును వసిష్ఠుఁడు నరుంధతియు నయోధ్యలో నుండిరేని వారు నిరోధింపరా? కావున నిది యసంభవము. అనిపించుచున్నది. అట్లనిపింపకుండుట కీకల్పన పనికివచ్చుచున్నది ఇదిగాక "యుక్తః ప్రజానామనురంజనే స్యాః" అను వసిష్ఠునిసందేశమున కాయన దూరస్థుఁడై యుండినప్పుడే పామరజనాపవాదము గూడ సహింపఁగూడ దనువ్రతముఁ జేసికొనుటకు శ్రీరాములవారి కవకాశము కలిగినది. లేక వసిష్ఠులవారే సమీపమున నున్న "సతాం కేనాపి కార్యేణ లోకస్యారాధనం మతమ్" అనుసిద్ధాంతము నెట్లు సమన్వయించి శ్రీరామచంద్రునకుఁ

గలిపియుండునో! ఇట్టియాశంక లెవ్వియు సద్దుకొనకుండ భవభూతిమహాకవి శ్రీరామాజ్ఞానువర్తులైన రామలక్ష్మణభరతశత్రుఘ్నాదులనుమాత్రమే యయోధ్యలో నిలిపి వసిష్ఠాలగు పెద్దలను దూరమునకుఁ దఱుముచున్నాఁడు. జనకుఁడు వెళ్లుటను వాల్మీకి కథారూపముగఁ జెప్పి యూరకుండెను. భవభూతి దానిని సీతారామపాత్రౌచిత్యపోషణ ద్వారమున రసపోషణ కుపయోగించుకొనుచున్నాఁడు. తండ్రివియోగమున జానకికి వైమనస్యము కలిగినది. ఆమె వైమనస్యమును బోగొట్టుటకు శ్రీరామచంద్రుఁడు ధర్మాసనమును విడిచిపెట్టి వాసగృహమున కేఁగె. సీత గురుబంధువియోగములు సంతాపకరములనుచున్నది. దీనిచే నాయికకుండవలసినశాలీనత సీతయందుఁ జూపఁబడినది శృంగార నాయకులలోని యనుకూలునిరీతి శ్రీరామునియందుఁ బ్రదర్శింఁబడినది. ఈవియోగము నే సంతాపకరముగ భావించి విమనస్కురాలగు సీత శ్రీరామచంద్రవియోగమున కెంతగా సంతాపమందియుండునో అని వర్ణింపఁబడఁబోవు సీతాశోకమున కీకల్పన పరిపుష్టి నొసఁగెడిని. అట్లే ఈపాటి సీతావైమనస్యమున కోర్వఁజాలని శ్రీరామచంద్రుఁ డడవిలో సీత నొంటిగ డింపించి యెంతగా శోకవ్యాకులుఁ డయ్యెనో! అని శ్రీరామునియందుఁ బ్రదర్శింపఁ బడఁబోవు శోకసమృద్ధికి సైతమీకల్పన చేయూఁతనొసఁగుచు రసపోషక మగుచున్నది.

అష్టావక్రుని రాక శ్రీమద్రామాయణమునఁ గన్పట్టలేదు. భవభూతి కల్పించినాఁడు. ఈకల్పనలో బావమఱఁది యజ్ఞమునకుఁబోక సీతావినోదమునకై శ్రీరాముఁ డింట నుండెననుటచే సీతయందు శ్రీరామునికిఁ గలప్రేమ వ్యక్తమగుచున్నది. "ధర్మాసనా ద్విశతి వాసగృహం" అనుటచే రాజధర్మభర్తృధర్మములకు సమప్రాధాన్య మిచ్చి యీకల్పనచే బంధుప్రేమకన్న సీతాప్రేమ కాధిక్యమునొసఁగుచు శ్రీరాము నిచ్చట ననుకూలనాయకునిగఁ బ్రదర్శించుట కవిపని యైనది. మఱియు నీయష్టావక్రాగమనకల్పనలో గర్భిణియగు సీత కోరిక దీర్చుటయందలి యావశ్యకత తల్లులయొక్కయు శాంతయొక్కయు నరుంధతియొక్కయు సందేశమువలనఁ గలుగుచున్నది. దీనివలన సీత నిద్రలేచునప్పటికి లక్ష్మణుఁడు రథములో సన్నద్ధుఁడై యుండినప్పుడు తనతో వచ్చెదనన్న శ్రీరాముఁడు రాలేఁడేలొకోయని సీత కనుమానము కలుగలేదు. తన కోర్కెఁ దొందఱగాఁ దీర్పవలసినదగుటచే శ్రీరాముఁడితరకార్యవ్యగ్రతచే రాలేదని తలఁచి శ్రీరాముఁడు లేకుండఁ దాను వెళ్లుటకు సమ్మతించెనేమో సీత. అభిజ్ఞానశాకుంతలము షష్ఠాంకములో వసుమతీదేవి నిట్లే "కార్యజ్ఞా కార్యోపరాధం మే పరిహరతి" అనిభర్తృకార్యానుకూల్యము గలదానినిగ మహాకవి కాళిదాసుఁడు చూపినాఁడు. ఇదియు నుంగాక యీయష్టావక్రప్రసంగములోని వసిష్ఠసందేశమొకటి ముఖ్యముగ లోకాపవాదభీతుఁడగాఁబోవు రామచం

ద్భుని విచారసాగరములో నొకప్రవాహమునకు నెట్టుటకుఁ జాలుచున్నది. శ్రీరాములవారికి సీత నడవులకుఁ బంపుటచేఁ గల్గు మహా కఠినత్వమును గురుభక్తిరసముచేత లోపింపఁ జేయుచున్నది. భద్రుఁడు సీతాపవాదమును శ్రీరాములతోఁ జెప్పెడిదినముననే ప్రాతఃకాలమున నంతఃపురమందు శ్రీరాముఁడు గర్భిణియగు సీతను "నీకేమికోరిక గలదని చెప్పుము" అనెను. "గంగాతీరతపోవనముల సంచరింపఁ గోరిక గలదు. ఒకరాత్రియైనఁ దపోవనమున నివసింపవలెను." అని సీత కోరుకొనెను. ఇది యిట్లు చూపుట భవభూతికిష్టము కాలేదు. సీత తపోవనసంచారకాంక్షకుఁ గారణమును బ్రదర్శింప సమకట్టి చిత్రదర్శనమును దననాటకములో సమకూర్చెను. చిత్రములోఁ బూర్వము చూడఁబడిన యడవులు కొండలునదులు బయళ్లు మొదలైనవి చిత్రింపఁబడియున్నవి. వాని నన్నింటిని వివరముగాఁ జూచుటంజేసి యప్పటిసందర్భము లన్నియు స్మృతికి వచ్చినపిమ్మట నెంతెంతలేసి కష్టములైనను స్మరింపఁబడునప్పుడు వినోదముగనే యుండును కాన వనసంచారకౌతూహలము జానకికిఁ గలిగినదని చెప్పవలెనని నాటకకవి యుద్దేశము. ఇదిగాక యీనాటకమున సంభోగశృంగారము మొట్టమొదట సమృద్ధిగ వర్ణింపఁబడుచుండుటచేతను, చిట్టచివరఁ గూడ నదియే ప్రదర్శింపఁబడుఁ గావునను, ద్వితీయాద్యంకములం దెల్లయెడలఁ గరుణావిప్రలంభము వర్ణింపఁబడుఁ గావునను బ్రవాసవిప్రలంభమును స్మరణరూపమునఁ గొంత చూపించి

సీతారాముల పరస్పరవియోగాసహిష్ణుత నత్యంతసంతాప పారవశ్యములతోఁ గనిపింపఁజేయవలయు నను కవియూహాయు నీచిత్రదర్శనముచేతనే నెఱవేఱినది. ఇంక నన్యోన్యసందర్భము లలో జిత్రదర్శనమున సీతారాముల యుత్తమగుణములెల్లఁ బూసగ్రుచ్చినట్లు చూపఁబడినవి.

సీతారాములు—వాల్మీకిభవభూతులు.

శ్రీరాములవారి పత్నియుఁ బరమపతివ్రతయు నగు జానకినిగూర్చి పట్టణములలోనను బల్లెలలోనను బెద్దయపవాద మొకటి కల్గినది. రావణాసురుఁడు కొంతకాలము లంకలో నుంచికొనిన పుడమిపట్టి నేలుకొనుట గొప్పతప్పని శ్రీరాముని చరిత్రమును బౌరజానపదులెల్లరు నెక్కడఁ జూచినను నిందింపసాగిరి. అది భద్రుఁడనుచారునివలన శ్రీరాముల వారికిఁ దెలిసినది. అది యసత్యమగునో యని పలువురను శ్రీరాములవారు విచారించిరి. నిజమని తేలినది. తన ప్రవర్తనమును దుష్టముగా సమర్థించుచుండి ప్రజలు రాజైన తన్నుఁ బ్రమాణముగాఁ గొని యధర్మప్రవర్తను లగుదురని శ్రీరాముఁడు భావించెను. ఈయెడఁ దాను జేయవలసిన కృత్యము

నుగూర్చి స్వయముగ శక్తికొలఁది నాలోచించుకొనెను. అప్పుడు, సీత గర్భిణియైయుండి యాశ్రమవాసమును దౌహృదముగాఁ గోరియున్న సంగతి యయ్యనఘుని జ్ఞప్తికిఁ దట్టెను.

సీతామహాదేవికి ఋషివాటికలకన్న సౌధములు లిష్టములు కావు జానకికి ఋషికన్యకలకన్న నంతఃపురతరుణు లింపునింపరు. శ్రీరామపత్నికి గోమయలిప్తవేదికలవలె గచ్చుటరుగులు సొంపుగ నుండవు నదీప్రవాహములు జూచుకొనుచుఁ బచ్చికబయళ్లలోఁ దిరుగుచు జింకపదువుల నదలించుచుఁ గానన విహంగకూజితము లాలకించుచుఁ గాలక్షేపము సేయుట సీతకు జీవితఫలముగాఁ దోఁచుచున్నను ఋషుల ధర్మపురాణము లామెకుఁ గర్ణరసాయనములు కావుననే గర్భవతియైయుండి యామె ఋష్యాశ్రమనివాసమును గోరికొనినది. ఇట్టి సీత ప్రకృతిని చిరకాలసన్నిహితపరిచితుఁడగు శ్రీరామచంద్రుఁ డెఱుంగును. ఇతరులగు మనమందఱము మనభావములతోఁ బోల్చుకొని పెఱరాచకన్నియలకంబలె నామెకును రాజభోగములందును రాజ్యాధికారములందును రక్తి గలిగియుండునని తలంచెదము. కావుననే సీత నడవులకంపుటచే శ్రీరాముఁ డతికఠోరహృదయుఁడుగ మనకుఁ గన్పట్టుచున్నాడు. కాని శుద్ధసత్త్వవిలసితమై సుఖైకానుభవరసికమైయుండు జానకి దివ్యప్రకృతిని శ్రీరామచంద్రునివలె లాంతివారెవ రెఱుంగఁగలరు?

అప్పుడు శ్రీరాములవారాయమను ఋషాశ్రమములలో విడిచిపెట్టి పౌరజానపదులకు ధర్మవిశ్వాసమును ప్రబలఁ జేయుచు రాజధర్మమైన ప్రజారంజకత్వమును నిల్పుకొనఁ దలఁచెను. సీతప్రకృతినిబట్టి సీత కది యెక్కువ క్లేశకరము కాదనియు నెంచియుండును. ధర్మమాహాత్మ్యము తెఱిఁగి చాల కాల మరణ్యవాస సహచరియునై యున్న జానకి తన ధర్మ నిర్వాహణము నెడ ననుమోదమునే చూపుననుకొని యుండును. లక్ష్మణుఁ డడవిలో దింపి రామాజ్ఞను జెప్పినపుడు సీత శ్రీరామునితోఁ జెప్పుమని "పౌరాపవాదమువలన శ్రీరామచంద్రునకుఁ గళంకము గలిగిన నేనుమాత్రము బరిహరింపవలసినదానను గానా"? అనినది. మఱియుఁ బ్రజలను సోదరులవలెఁ జూచుకొనుచు ధర్మప్రవర్తనుల జేయుటకుఁ జేసిన యీపని పరమధర్మ మనినది లోకమునఁ గీర్తికన్న మిన్న లేదనినది. జానకియొక్క యీపవిత్రభావము మనస్సునఁ దట్టియుండుటం బట్టియే దాశరథి పామరులగు ప్రజలధర్మపథమున కభిముఖులు కాకుండుటకు సీతను గంగకు దక్షిణముగాఁ దమసా నదియొడ్డున నున్న వాల్మీకి తపోవనమున నిర్జనముగా నుండు నెడ దించిరమ్మని లక్ష్మణున కాజ్ఞ యొసఁగెను. సీతను లక్ష్మణుఁడు దించివచ్చిన చోటు వాల్మీకి యాశ్రమమున కెక్కువ దూరమున లేదు. ఇక్ష్వాకువంశమున గౌరవము గలిగి దశరథున కిష్టసఖుఁడై శ్రీరామచంద్రుని సుచరిత్రము నెఱిఁగియున్నవాఁడు వాల్మీకి. అమ్మహర్షి

యీ మహాపతివ్రతామణి యోగక్షేమము లరయఁగలడని శ్రీరాములవారూహించియుందు రేమో ! శ్రీరాముఁడు మోమోడి సీత కీయంశము నగరమునఁ దెలుపలేక పోయెను.

లక్ష్మణుఁ డవనిజను గంగ యవ్వలి యొడ్డునఁగల వాల్మీకితపోవనమున దించి శ్రీరామాజ్ఞను జెప్పలేక ఖిన్నుఁడై యేడ్చుచుండెను. సీత నిర్బంధముచే నెట్టకేలకు శ్రీరామాజ్ఞ నిట్లు వచించెను. 'సభా మధ్యమున శ్రీరాముఁడు నిన్నుఁగూర్చి దేశములో వ్యాపించియున్న దారుణాపవాదమును విని సంతప్తహృదయుఁడై నన్నీపనికి నియోగించినాఁడు. నేను నిన్నిచట వదలిపెట్టి పోవలసినవాఁడనై యున్నాడను. ఈ గంగాతీరమున నిది పవిత్రమును రమణీయమునైన బ్రహ్మర్షుల తపోవనము. మహాయశస్సంపన్నుఁడు విప్రుఁడు వాల్మీకిమహర్షి యిచటఁ గలఁడు. ఆయన మాతండ్రిగారి కిష్టసఖుఁడు. ఆయనపాదముల నీడ నీ వుపవాసపరాయణురాలవై సుఖముగ నుండుము. శ్రీరాముని హృదయమున నిల్పికొని పతివ్రతవై మనుము. నీకు మంచి శ్రేయస్సు గలుగును.'

ఇట్లు చెప్పి లక్ష్మణుఁ డేఁగినపిదప శ్రీరామవియోగ దుఃఖమున మూర్ఛిలి లేచి జానకి యేడ్చుచుండఁగాఁ బుషి కుమారులు చూచి పోయి వాల్మీకికిఁ జెప్పిరి. ఆయన దివ్యదృష్టితో నంతయు నెఱింగి యర్ఘ్యముఁ గొనివచ్చి "నీవు శ్రీరాముని భార్యవు. దశరథుని కోడలవు. నీయందే పాపమును లేదు. నే నెఱుఁగుదును. నాపరిసరమునకుఁ జేరినావు.

కావున నీ వీక నాకులపడవలదు. మా యాశ్రమసమీపమున గొందఱు స్త్రీలు తపశ్చర్యాపరాయణలై యున్నారు. వారియొద్ద నీవు సుఖముగ నుండవచ్చును; రమ్ము ,, అని యామెను దోడుకొనిపోయెను. సీతయు ఋషి వెంటఁబోయి యా తాపస స్త్రీల సందర్శనముఁ జేసెను. వాల్మీకి యామె కులగోత్రములఁ నెల్లఁ జెప్పి యామె యోగక్షేమముల నరయుచుండుఁడని వారల కామెనప్పగించెను.

౨

శత్రుఘ్నుఁడు లవణాసురుసిఁ జంపఁబోవుచు వాల్మీకి యాశ్రమములో నొకరాత్రి నివసించెను ఆరాత్రియందే కుశలవులు పుట్టిరి. అయ్యుదంతమునువిని యానందపడి శత్రుఘ్నుఁ డరిగియుండెను. ఇట్టిసందర్భములంబట్టి చూచిన జానకీవృత్తాంత మయోధ్యకుఁ దెలియువచ్చుచునే యుండవచ్చునని పించు కాని శ్రీరామచంద్రుఁడు పరార్థతత్పరుఁడగుటచే భ్రాంతులైయున్న ప్రజలలో నధర్మదృష్టి యేర్పడునో యను భయమునను అపవాదభీరుత్వమును ధర్మమును నెలకొల్పుటయందలి దీక్షచేతను సీతయోగక్షేమముల నరయుట మొదలైన యంశములను బూర్తిగ వదలుకొని యుండును. బంగారు సీత ప్రతిమను బెట్టుకొని యజ్ఞము లొనర్చుచుండె. ఇది సీతారాముల విశుద్ధప్రణయమును సూచించుచున్నది. ధర్మమునకు సామ్రాజ్యము నిచ్చి యనురాగమును దృఢీకరించుట ధార్మికులచరిత్రలలోని పవిత్ర చిహ్నము.

ఈరీతినున్న వాల్మీకిరచనను బట్టి చూచిన నుత్తరరామచరిత్ర నాటకమునందుఁ గన్పట్టినంత కాఠిన్యము శ్రీరామచంద్రుని యెడమునకుఁ గన్పట్టదు. ‚ సౌమిత్రీ! నా భర్త యొక్క రాజవంశమునకు హాని వచ్చును గాన నేను గంగలోఁ బడి ప్రాణహత్యఁ జేసికొనను” అనిన సీత సౌశీల్యగరిమయు భగ్నము గాదు. భవభూతి సీత చేత,

„హా ఆర్యపుత్ర ! కుమారలక్ష్మణ ! ఏకాకినీం అశరణాం ఆసన్నప్రసవవేదనాం హతాశాం శ్వాపదా అభిలషంతి”

అనిపించుచున్నాఁడు. శోచనీయదశయొక్క పరమావధియే సీతయందుఁ జూపఁబడినది. ఘోరారణ్యములో దిక్కులేక యొంటిగ విడిచిపెట్టఁబడుట ప్రసవకాలబాధ యేర్పడుట దుష్టమృగములు తనమాంసమునకై వచ్చుచుండుటయను నీస్థితి కంటె నింకొకకష్టము లోకమునఁ గలదా? ఇట్టికష్టములకుఁ దాళఁజాలక జానకి గంగలోఁ బడినది. ఎంతటియాపద! సీత నిట్టియాపదకు గురి యగునట్లు చేసిన శ్రీరాములవారిని భగవంతుఁ డనెడిదృష్టి విడనాడి చూచితిమేని ఆయన కన్నఁ గఠినుఁడును ఆలోచన లేనివాఁడును స్త్రీద్రోహియుఁడును గను పట్టఁడు. పలుచోట్ల నీప్రసంగమును దెచ్చి భవభూతి యీ మహావిపత్తును మన చెవుల కతికఠోరముంగ వినిపించుచుండును. లవుఁడు చదివిన రామాయణశ్లోకమువలన సీత జ్ఞప్తికి రాఁగా జనకుఁ డనుచున్నాఁడు.

"నూనం త్వయా నరిభవంచ వంనచ ఘోరంతాంచ వ్యథాం ప్రసవకాలకృతామవాప్య, క్రవ్యాద్గణేషు పరితః పరివారయత్సు, సంత్రస్తయా శరణమిత్యసకృత్స్మృతో౽హమ్."

ఇందులోఁ బైకష్టములలో లోకులయపవాదమువలనఁ గలిగిన యవమాన మొకటి చేర్పఁబడినది. సీతయు నిట్టి భావము గలిగియుండినట్లు "నసహిష్యే అనుభవితుం జీవలోకస్య పరిభవం" అనుచున్నది.

శ్రీరాముఁడును సీతకుఁ దాను గలిగించిన యాపదను గూర్చి యిట్లనుచున్నాఁడు.

"శైశవాత్ప్రభృతి పోషితాం ప్రియాం, సౌహృదాదపృథగాశ్రయా మిమామ్; ఛద్మనా పరిదదామి మృత్యవే, సౌనికే గృహశకుంతికా మివ."

మఱొకచో—

విస్రంభా దురసి నిపత్య జాతనిద్రాామున్ముచ్య ప్రియగృహిణీంగృహస్యశోభామ్, ఆతంకస్ఫురితకఠోరగర్భగుర్వీమ్, క్రవ్యాద్భ్యోబలిమివ దారుణః క్షిపామి.,,

అనుచున్నాఁడు. మఱియొకచో—

"క్రవ్యాద్భి రంగతిలకా నియతం విలుప్తా" అని తలంచుచున్నాఁడు. తృతీయాంకమున వాసంతి యిట్లు విలపించుచు రాముని దూషించుచున్నది.

"అయి కఠోర, యశః కిల తే ప్రియం, కి మయశో నను ఘోర మతఃపరమ్; కి మభవ ద్విపినే హరిణీదృశః, కథయ నాథ! కథం బత మన్యసే.,,

ఈసందర్భములవలన వాల్మీకి సాయమున కవకాశము గలుగునట్లు వాల్మీకితపోవనసమీపమున సీతను లక్ష్మణుఁడు రామాజ్ఞచే వదలివచ్చెననుమాటయే పూర్తిగా భవభూతిచే విడనాడఁబడినట్లు కన్పట్టును. దీనిచే భవభూతిగారి కేమి సిద్ధించినది? రససమృద్ధి సిద్ధించినది. సాధింపఁదలఁచుకొనినది శోకాతిశయము. దాని కాలంబనమైన సీత నతిశోచ్యదశలోఁ జూపవలెను. అందుద్దీపనములుగ వెనుకఁ జెప్పఁబడిన దారుణాపదన్నియు సీతయందుఁ గూర్పఁబడినవి. దీనివలన శ్రీరామచంద్రులవారి కత్యంత కఠోరత కళంకముగా నేర్పడుచున్నది.

"నఖల్వద్యైవ సౌమిత్రే! జీవితం జాహ్నవీజలే
త్యజేయం రాజవంశస్తు భర్తుర్మే పరిహాస్యతే."

అను సీత శుద్ధబుద్ధి మాసిపోవుచున్నది. కాని దానిపైపునకుఁ గవిదృష్టి ప్రసరించలేదు. రసప్రవాహమున నిమీలితనేత్రుఁడై యోలలాడుచున్నాఁడు, ఇచ్చట సహృదయులును శ్రీరామ పాత్రౌచిత్యము మనసునకుఁ దాఁకనంతటి తన్మయత వహింపవలయునని కవికోరికయై యుండవచ్చును.

జనకుని యౌచిత్యము సైత మొకవిధముగఁ గన్పట్టుచున్నది. బ్రహ్మవేత్త యగు జనకుఁడు జ్ఞానవైరాగ్యనిధిగాఁ జూపఁబడవలసియుండియు సీతాశోకమున మిగుల ఖేదమొందుచున్నట్లు పరిదర్శింపఁబడుచున్నాఁడు.

“న మే నికృంతన్ మర్మాణి క్రకచఇవ మన్యుర్విర మతి,, “ప్రత్యగ్రఇవ మే దుఃఖసంవేగో న శామ్యతి,,

ఇత్యాదిచతుర్థాంక వాక్యములీయంశమునఁ బ్రమాణములు.

మఱియు శోకాతిశయమునం గలిగిన కోపముగూడ జనకునందుఁ జూపఁబడినది కౌసల్య దుఃఖలజ్జాది పరవశయై వసిష్ఠాశ్రమమునఁ దన్నుఁ జూచుటకు వచ్చి యీయవస్థలో జనకు నెట్లు కనుఁగొనుదునా ? అని సంశయించుచు సధోముఖయై యున్నది అప్పుడామెను జూచి జనకుఁడు నిందాగర్భముగాఁ బ్రజాపాలకుని తల్లి కారోగ్యమా,, అనుచున్నాఁడు. ఈనిష్ఠుర వాక్యముచే సగము చచ్చియున్న కౌసల్య పూర్తిగాఁ జచ్చిపోయినది.

“లక్ష్మణుఁడు సీత నడవిలో వదలె,, నని రామాయణ కథను లవుఁడు చెప్పఁగా,

“పతద్దైవశసవజ్రఘోరపతనం శశ్వన్మమోత్పశ్యతః క్రోధస్య జ్వలితుం ఝటితి త్యవసరశ్చాపేన శాపేన వా.,,

అని జనకుఁడు శాపముఁ బెట్టఁబోవుచున్నాఁడు చూడుడు. ఎంతటి వ్యాకులత్వమును ఎంతటిశోక మోహాపారవశ్యమును బ్రహ్మవేత్తయందుఁ జూపుచున్నాఁడో!

దీనివలన నిట్టి జ్ఞానుల జ్ఞానబలమునుసైతము తల క్రిందులు సేయఁగలిగిన శోకమును సమృద్ధిగఁ జూపఁగలిగి

సీత యెంతటి ఘోరాపదలపాలయినదో మనకుఁ జూపుచున్నాఁడు. ఇవి రససిద్ధులగు మహాకవులపోకడలై యుండును.

రసప్రవాహములందును అలంకారరంజనములందును సర్వార్థమును జరిత్రముగఁ దీసికొనరాదు, చమత్కారకాండమును వేఱుపఱిచి వాస్తవార్థమునఁదిగి పాత్రౌచిత్యానుసంధానము సేయవలెను. ఇట్టిదృష్టి నుపయోగించితిమేని వాల్మీకిప్రోక్తమును భవభూతి యన్యథా చేసినదెల్ల రసపోషణముననే కాని సీతారామపాత్రౌచితి వాల్మీకిప్రోక్తమందే ఆయుత్తమై యుండును.

భవభూతిరసము—కాళిదాసుని పాత్రౌచిత్యము.

సీతను గూర్చిన వాత్సల్యమును శోకద్వారమున జనకునియందు సమృద్ధిగ సాధింపఁదలఁచిన భవభూతి కవిబ్రహ్మ శ్రీరామునివలన సీతకుఁగలిగిన ఘోరాపదను స్మరించుచు శోకవిహ్వలుఁడగు జనకుని నుత్తరరామచరిత్ర నాటకమున మనకుఁ జూపుచున్నాఁడు. సీతకుఁ గలిగిన మహాపదను విని జనకమహారాజు గార్హస్థ్యమునుండి విరక్తుఁడై

వానప్రస్థాశ్రమమునఁ బ్రవేశించి చంద్రద్వీప తపోవనమునఁ దపస్సు చేసికొనుచున్నాఁడు; మాంసాహారము మానినాఁడు. ఎల్లప్పుడును హృదయమును బాయకున్న సీతాశోక మాయ వను ఎండఁబాఱినచెట్టును తొఱ్ఱలోఁ జేరిన నిప్పువలెఁ గాల్చి వేయుచున్నది. కూఁతునకుఁగల్గిన దురితము హృదయమునఁ బుండుచేసి నాటుకొని ధారావాహియైనశోకమును బుట్టించు చున్నది. అది యాయువుఁబట్టులను ఱంపమువలెఁ గోసివేయు చున్నది. విరమించునట్లు లేదు.

ఈ ముసలితనమునకుఁదోడు దుఃఖము; దానికిఁదోడు తపస్సులు; వీనిచే మిగులనెండుచుండియు నాయువు పోదు దేహము పడిపోకున్న దనుకొనుచు విషాదమందుచున్నాఁడు. నరకముల పాలగుదునను భయ మాత్మహత్యా ప్రయత్న మునుండి జనకుని మఱల్చుచున్నది. ఎన్నియేండ్లు గడచినను బ్రాఁతపడక సుస్పష్టముగఁ గన్పట్టుచు దుఃఖసంవేగము శమింపదయ్యె. నిశ్శంకగా నేడ్చుటకైన వీలులేకపోయె. నీ నిర్భాగ్యభాగ మిట్టిది. అనుకొనుచు లజ్జాశోక పరవశుఁ డగుచున్నాఁడు జనకుఁడు. సీతయొక్క పవిత్రత ననుసంధా నము సేయుకొలఁది జనకుని శోకప్పుడు పుత్రిక యనుభావము పోయి యామెయెడ భక్తి గలుగుచు వచ్చెడిదట. అట్టిసీత యోగ్యత జనకుని శోకసమృద్ధి కిప్పు డుద్దీపన విభావ మగుచున్నది.

"ఆసన్నప్రసవవేదన యగు సీత నొంటిగ నడవిలో వదలి లక్ష్మణుఁ డింటికిఁ బోయెను." అనువాక్యము లవుని

నరసవాక్కునుండి వినునప్పటికి జనకునికి దేహము తెలియు లేదు. శోకనిమగ్నుఁ డయ్యె. సీతా ! ఏకాకినివైన నీశరీర కుసుమమున కెట్టి దైవదుర్విలాస పరిణామము కల్గెను? పరాభవమును, ఘోరారణ్యవాసమును, ప్రసూతిబాధయు, దావరించి యుండఁ గ్రూరమృగములు చుట్టుకొనుచుండ నన్నుఁ బలుమాఱు స్మరించి యుందువు. అక్కటా ! పౌరులెంత నిర్దయులు? రాముండెంతటి యవిమృశ్యకారి !

పిడుగువంటి యీ ఘోరహింసను ఆకె తలపోయఁగా శాపముచేఁ గాని చాపముచేఁగాని కోపమును బ్రజ్వరిల్లఁ జేయవలసిన యవసరముగనే యిప్యాదము కన్పట్టుచున్నది. అని యాజ్ఞవల్క్య శిష్యుఁడు శాపమునకో యుద్ధమునకో సిద్ధమగుచున్నాఁడు. చూడుడు. "కర్మణైవహి సంసిద్ధి మాస్థితాజనకాదయః" అని భగవద్గీతలలోఁ గూడ మహాజ్ఞానిగాఁ బేర్కొనఁబడిన జనకునంతటివాఁడిట్లు శోకమోహములకు వశుఁడయ్యెననుట పాత్రౌచిత్యమునకు లోపము వాటిల్లఁజేయునో యనుశంక గల్గుచుండ లేదా ?

కాని దీనిచే రసమున కత్యంతసమృద్ధి సమకూరక పోలేదు. ఇట్టివి రసపక్షపాతవశులగు కవుల స్వరసరచనలు. అభిజ్ఞానశాకుంతల నాటకమున శకుంతల పతిగృహమున కేగు నప్పుడు కణ్వుఁడుసైత మిట్లే దుఃఖితుఁడగుచున్నాఁడు. సీత మృతినొందియుండునని జనకుఁడు దుఃఖించుచున్నాఁడు. శకుంతల తనయాశ్రమమును బాసిపోవుచున్నదని కణ్వుఁడు

శోకించుచున్నాఁడు. జనకు శోకముకన్న కణ్వునిశోకము కనీయముగనే కనఁబట్టుచున్నది. ఐనను గవు లీసందర్భములలోఁ గణ్వజనకులయందు సాధింపఁదలఁచుకొనినది కరుణరసమే. కాని సమానమైన రచనాపథమునందే కాళిదాసభవభూతు లిచ్చటనడచుచున్నారు ఇట్టిచోఁ దారతమ్యము వీరి శైలి భేదమునే సూచించును.

యాస్యత్యద్యశకుంతలేతి హృదయం సంస్పృష్ట ముత్కంఠయా, కంఠస్తంభితబాష్పవృత్తికలుష శ్చింతాజడం దర్శనమ్; వైక్లబ్యం మమ తావ దీదృశ మహో! స్నేహాదర ణ్యౌకసః పీడ్యన్తే గృహిణః కథంను తనయావిశ్లేషదుః ఖై ర్నవైః.

శకుంతలా ప్రయాణమును దలఁచుకొను కణ్వుని హృదయ ముత్కంఠ చింతమున్నగు వ్యభిచారిభావములకు వశమైనది. బాష్పము ప్రళయము మున్నగు సాత్త్వికభావములు పొడముచున్నవి. జనకునియందైన నంతకన్న శోకసమృద్ధి భవభూతిచే నెక్కుడు సాధింపఁబడలేదు. శోకసూచకమైన వాగ్వినియోగము మాత్రమే యెక్కువగఁ గూర్పఁబడినది. శ్రోతలకుగర్భనిర్భేదమగు మాటలచే రసప్రవాహమును వెల్లిగొల్పు చుంటయును అన్యపాత్రల చేష్టలు మున్నగువాని చేతను దేశకాలపరిస్థితుల నమర్చుటచేతను రససంపూర్తిని నిర్వహించుటయును ఆయాకవులపోకడలలోని భేదములు.

కాని యిచట నొకభేదము గన్పట్టుచున్నది. కణ్వుఁడు "వైక్లబ్యం మమ తావదీదృశ మహో!" అనుకొనుచున్నాఁడు. తనకట్టిశోకమును, అట్టియుత్కంఠయు, అట్టి చింతయుఁ గల్గుటనుగూర్చి యమ్మునియాశ్చర్యమందుచున్నట్లు "అహో" అనునవ్యయము సూచించుచున్నది. విస్మయ మారీతిగ నప్పుడుగల్గుటకు నిర్వికారచిత్తతయను శమము స్థాయిగనుండవలెను. అట్టి శాంతరసస్థాయిభావమగు శమము నెలకొనియుండుటచేతనే వికారహేతువు శకుంతలాస్నేహమునఁ గల్గుచున్నను మనస్సును వికృతినందనీయని ధీరత కణ్వునిలోఁ భాసిల్లుచున్నది. తరంగములవలెఁ బైకొనుచున్న శోకవికారములను కణ్వుఁడను శాంతిసముద్రము మ్రింగివేయుచున్నది. అట్టి పరిస్థితిలోఁ దన సహజశాంతితరంగముల యుత్పత్తిలయములను జూచి కణ్వమహర్షి విస్మితచిత్తుఁడగుట యుక్తముగనున్నది. శోకమోహపరవశుఁడగువానికి, "వృత్తిసారూప్యమితరత్ర" అనినట్లును, "యోయచ్ఛ్రద్ధస్స ఏవ సః" అనినట్లును, ఆయాశోకాదివికారముల నైక్యమంది తలక్రిందులగుచుఁ దాఁ దాత్త్వికవాంఛాపూర్త్యన్వేషణవ్యగ్రుఁడగుచుండుటయే కాని వానినిగూర్చి యాశ్చర్యమందునంతటి విశ్రాన్తియుండదు. "అద్భుతశ్చ తథా వీరాత్" అనుటచే వీరరసమువలన నద్భుతము గల్గవచ్చును. వైరాగ్యవీరత శత్రువులయిన వికారములను బరిమార్చుచుండుటం గూర్చియైనచో విస్మయము కల్గుటొప్పు.

మఱియు నిటఁ గరుణరసము ప్రధాన మైనచో, దాని యంగములైన యుత్కంఠాచింతలు వాచ్యములు కాఁగూడదు అనువాదములనుటగాక యింకొకదారి లేదు. శాంతరసము ప్రధానమైనచో, దానిని బ్రబలము సేయుటకుఁ గైకొనఁబడిన కరుణరససంచారిభావములు వ్యంగ్యములైన సూచ్యమైన శాంతికి వ్యవధాన మేర్పడుఁగాన రసికజనరంజనము తొందరగాఁగాదు. కాన వాచ్యములైన యుత్కంఠాదు లిచ్చటఁ గణ్వునియందు నెలకొనిన శాంతరసము సూచించుటయందే పర్యవసాన మందుచున్నవి.

ఇట్లు రసములు సాధించుటచే మహాకవిగారి సముచిత రససంధానచాతురి వెల్లడియగుచున్నది. స్థిరమైన శాంతరససిద్ధి కణ్వునియౌచిత్యమును బోఁగొట్టక నిల్పుకొనుచున్నది. కరుణరసప్రతిఘటన ప్రబలముగ సూచితమై యప్పుడు కావలసినకరుణరససమృద్ధిని దక్కువగాకుండఁ జేయుచు వాత్సల్యపోషణ మొనర్చుచున్నది. మైత్రీకరుణా ముదితోపేక్షలభావన ఋషి కనుచితము కాదు.

ఆప్రసంగమునకుఁ గావలసిన కరుణరసమును అంగముగఁ జేసియు, మహర్షియౌచిత్యమును నెలకొల్పఁ గలిగిన శాంతరసము నంగిగఁ జేసియు, ధ్వనిప్రస్థానమునఁ దాండవమాడించిన మహాకవి కాళిదాసుని యౌచిత్యపక్షపాతము నిరర్గళ ప్రతీతి వహించుచు "అనౌచిత్యాదృతే నాన్య ద్రసభంగస్య కారణమ్." అనెడి లాక్షణిక గ్రామణులకు మార్గదర్శియగుచున్నది.

ఉత్తరరామచరిత్రనాటకము

భవభూతిహృదయము.

1\. శ్రీనివాసుని యవతార మైనవాఁడు
నిర్మల గుణాకరంబయి నెగడువాఁడు
న్యాయ్య విక్రమమునకు స్థాన మగువాఁడు
రామచంద్రుఁ డెప్పుడును క్రూరమతి కాఁడు.

2\. రసముఁ బోషించుటకు నేను రామచరిత
నన్యథా చేసియుంటి నయ్యొ తెలుఁగుల
దాని నిజమైన కథగాఁగఁ దలఁచి లోకు
లకట ! భ్రమపడుచుండిరటంచుఁ దెలిసె.

3\. అమలినుఁడు ధర్మవిదుఁడు దయామయుండు
రామచంద్రుఁ డెక్కడఁ? గఠోరముగఁ క్రూర
ఘోరమృగ సమాకుల వనశ్రేణియందు
జనకతనయను డించి రమ్మనుట యెడ?

4\. శోకము సమృద్ధిగాఁ దోఁచి చొక్కఁజేయ
వలయు రసికాళి నన్న భావప్రపుష్టి
కొఱకుఁ గథను మార్పఁగవచ్చు సరసరీతి
నగు నిది రసజ్ఞ సంప్రదాయక్రమంబు

5. అట్టి రససంప్రదాయంబు నాశ్రయించి
భయముగా మీఁదఁబడవచ్చు శ్వాపదముల
నడుమ లక్ష్మణస్వామి జానకిని డించి
వచ్చె రామాజ్ఞనని నేను వ్రాసియుంటి.

6. రమణిని దలంచుకొని యేడ్చు రఘుకులమణి
కామెయార్తి యుద్దీపక మగును గాన
ఆమె దుస్థితి శోచనీయమగు పొంటె
నడవిమెకముల కాహార మయ్యెనంటి.

7. పిలిచినం బల్కునట్టి వారలును లేని
కానడవిలోనఁ గ్రూరమెకాలనడుమ
లక్ష్మణుఁడు డించె సీత నాలలన కట్టి
సమయమే ప్రసవించెడు సమయ మంటి.

8. పడఁతి యాకష్ట మనుభవింపంగలేక
తొందరగ గంగలోనికి దొర్లెనంటి
యిట్టి సీతయాపద తల యెత్త నీక
యుమ్మలిక రాము ముంచివేయు ననుకొంటి

9. అట్టి రాముశోకంబు శబ్దార్పితమయి
చర్వణాబలమునను రసముగ మారి
యార్ద్రహృదయులనెల్ల రసాబ్ధిలోన
మగ్నులం జేయునను రసమతముఁ గొంటి.

10. ఎవ్వఁడో బాల్యమందుఁ దానెత్తి పెంచి
నట్టిజనకుండు బ్రహ్మవిద్యావిదుండు
ధరణిజాతకై వత్సలతాప్రయుక్త
శోకమున మున్గిపోవుటఁ జూపియుంటి.

11. దండకారణ్యమునఁ దడ వుండి నట్టి
సీత మంచితనంబెల్లఁ జిత్తమునకు
వచ్చియుండిన కతన, జానకిస్థితి వినఁ
బడుట వాసంతికిఁ గుండెపగిలె నంటి

12. తమనకు వసిష్ఠునకు నరుంధతికి దశర
థావనీంద్రుని భార్యల కందఱకును
సీత యాపద తాపంబుఁ జేసె ననుట
వెలయుటకె వారలఁ బ్రవేశ పెట్టియుంటి.

13. ఇది యశేషము శోకసమృద్ధి రామ
చంద్రునందు సాధింపంగ సాధనమని
నాదుదృష్టి. శ్రీరామచంద్రప్రభువొక
ధర్మవీరుఁడుగా దీనఁ దనరఁ గలఁడు.

14. ఇట్టు వెల్లువలై పాఱునట్టి కరుణా
రసమును దిరస్కరించి ధర్మప్రజాను
రంజనోత్సాహ మున్న శ్రీరామ భూవ
రుండు ధర్మవీరులఁ బ్రధానుండు గాఁడె?

15. ఇట్టి శోకాబ్ధిలో మునక లేని యొప్పి
ధాత్రి నిక్ష్వాకుకులుల గోత్రవ్రతముగ
జానమీఱు ప్రజానురంజనమె చూచు
కొనుట ధర్మవీరుని చిహ్నమనఁగఁదగదె ?

16. ప్రేమపరమావధిని రఘువీరునందుఁ
జూపవలెనను పూన్కిచే శూద్రమౌని
వధనెపంబున దండకావనికి మరల
రాముఁనీడిచితిని రసరక్తిమన్ని.

17. అవనిసుతతోడ మున్ను సౌఖ్యముగనున్న
దేశములుగాంచి, జానకీదేవి యాట
నేర్పిన మయూరమున్ జూచి, నిజసతి ప్రణ
యమునఁబెంచిన కరికలభముఁ గనుగొని

18. పంచవటిలోన నారామభద్రుఁడపుడు
సీతను దలంచె; విలపించె, చింతమించె
మూర్ఛలోదించెఁ, బ్రియసతిముద్దుకేలు
సోక జీవించె రాముఁడంచు నొడివితిని.

19. రససమగ్రత కనుకార్యనసదృశమగు
హృదయపరిపాకమెయ్యది యిష్టమో ! క
వీశ్వరులకది సిద్ధించె నిచటఁ గొంత
రససమాలంబనంబగు రామునందు.

20. మరల లవుని పద్యము వినంబడినయపుడు
రామచంద్రుని యాత్మలోఁ బ్రేమయుఁ బరి
పాకమింకను శోకసంవర్ధనమునఁ
గలుగఁజేసినాఁడను రసఘట్టమెక్క.

21. అంతర్నాటికయందు ని
రంతర పోష్యమాణరసము రసికసు
స్వాంతములకెక్క సీతా
కాంత విపద నిడితి రాము కన్నుల యెదుటన్.

22. సీతతోఁ జిత్రపటము వీక్షించునపుడు
దండకావనోద్దేశముల్ దలఁచినపుడు
నాటకమున సీతార్తి గానఁబడినపుడు
మూర్ఛగాంచెను శ్రీరామభూమివిభుఁడు.

23. మూఁడుమూర్ఛలలో, నొకమూర్ఛకన్న
మఱొకమూర్ఛ రసావేశమహిమనింపు
సీత కేల్ సోక రాముండు సేదదీఱి
తెప్పిఱిలుట ప్రేమావధికొప్పుతీరు.

24. పదిమారదశల మూర్ఛయె
తుదిదశ మృతివర్ణనంబు దోషంబగుటన్
అది చూపఁబడియెఁ బ్రేమా
స్పదతా తత్త్వంబు రామభద్రుఁడుగాఁగన్

25 జనకుఁడు వసిష్ఠమౌని కౌసల్య కైక
మొదలయినవారు రాముని యెదుటఁబడుట
రాముపరిణతశోకసామ్రాజ్యమునకు
దుర్గసంరక్షణంబని తోఁచె నాకు.

26. అట్లగుట వారి నాల్గవయంకమునఁ బ్ర
వేశ పెట్టి వారల భావవీథి నిలిచి
యుచిత భావశాబల్య మొండొరులఁ గూడి
నపుడు చూపితి లోకసహజముగాఁగ.

27. అప్రియంబు నాశంకించు నాప్తహృదయ
మందు ప్రియసతియెడ రాముఁడప్రియంబు
వనట చేత నాశంకించె ననఁగఁదగదె?
కాఁగలదె? హానిభావనఁ గరుణరసము

28. అల్ల శాకుంతలంబు షష్ఠాంకమందు
నీఁగ శకుంతల దొరకుట గగనకుసుమ
మనఁడె దుష్యంతుఁడంత మాత్రన కరుణర
సము నభిజ్ఞానశాకుంతలమున నగునె?

29. ప్రాణము లేచివచ్చినది పాణిపదంబగు వస్తువైన యా
జానకితోఁక జేరికని చాలెడి యాభవభూతి భావమె
వ్వానికె యుంగనౌ. ప్రణయబంధరహస్యము విప్పి చెప్పఁగాఁ
బూనుమహాకవీశ్వరుల పోకడలివ్వి రసప్రణాళికల్.

30. రసము చిప్పిలునట్లుగా వ్రాయుచోట్ల
రసముఁ బోషించుకొఱకు వర్ణన మొనర్పఁ
బడిన వెయ్యవియో! వాస్తవంబు లెవియొ!
అని విమర్శించి కవిభావ మరయవలయు.

31. అందమైన యర్థాలంక్రియలను గాని
లలితరసవదలంకారములను గాని
అధికమౌ కవిప్రౌఢోక్తులందుఁ గాని
వర్ణనల వస్తువును వేఱుపఱుపవలయు.

32. తథ్య మనృతము గల చమత్కారసార
వర్ణనములందు లీనమై వస్తు వెప్డు
నొదిగి యల్లిన కాకరపాదలలోన
కానఁబడకుండు పచ్చనికాయవోలె.

33. అట్టి వస్తువు వర్ణనాభ్యంతరముల
మిణుకు మిణుకులాడుచునుండి మెఱయు దాని
గావ్యములలోనఁ బ్రతిభచేఁ గనఁగవలయు
నట్లు కానినాఁడు చరితం బనృత మగును.

34. అర్థవాదంబులఁ దొఱంగి యర్థములను
గైకొనెడిరీతి వేదాలఁ గానఁబడును
అట్టి సంప్రదాయంబె కావ్యాదులందు
వస్తువును గ్రహియించెడు పట్టవలయు.

వాల్మీకియుత్తరరామచరిత్ర.

35. సత్యముగ వ్యామలూరుసంజాతుడః ఋషి
రాజుసుకవి ఋతంభర ప్రజ్ఞచేత,
రచనచేసిన యుత్తర రామచరిత
పొందుపఱుతునిప్పుడు మనస్ఫూర్తిగాఁగ

36. ఒక్కఁడెవ్వఁడో చాకలి యక్కరణిని
జానకిని దూఱెననుట యసత్యవార్త
యెల్లయెడలఁ బ్రజలలోన కొల్లగాఁగఁ
బ్రబలిపోయెనా మిథ్యాపవాదమపుడు

37. ప్రజలలోన నా బాలగోపాలముగను
రావణుఁడు గొనిపోయిన రమణిఁ దెచ్చి
యేలుకొనుచుండె రాముఁడంచేవగించి
చర్చలొనరించుచుండిరి సభలుచేసి

38. ఎక్కడఁజూచినఁబోయినఁ బెక్కుగతుల
రామునింగూర్చియు జానకీరమణిఁగూర్చి
నిందలేవినఁబడఁజొచ్చె నిజము బాఁప
రామిచేఁ దెల్పె భద్రుఁడు రాము నెదుట

39. ఆప్తులను రాఘవుండధి కార్తితోడ
నడిగెనిది యెట్టిదనుచు వారందఱవని
మీఁదసాఁగిలఁబడి మ్రొక్కి మేదినీశ
సూనృతంబదియని రతిదీనముగను.

౧ వ నిశ్వాసము.

40. దానివిని సర్వధర్మసంస్థాపకుండు
రాముడనుకొనె-సద్ధర్మసీమకేమి
భంగములువాటిల్లునో! ప్రజలలోన
ధర్మమర్యాద కాపాడఁ దరమెయిట్లు?

41. ధర్మమార్గ యాత్రికులకు నిదర్శనముగ
నెల్లవిధులలోనను బృథివీశుడున్నఁ
బ్రభువుమీఁదఁ బ్రామాణ్యంబు ప్రజకుఁగల్గు
దానిచేతను ధర్మసంస్థలిలనడచు.

42. భూజనులనిన గోవులు
రాజేగోపాలుఁడనుసరణముల్లోఁ "యథా
రాజాతథా ప్రజా"యని
యీజగమున నాడుకొనుట యెఱుఁగనియదియే?

43. సృష్టికాలమాదిగఁ బ్రజకెల్లనచ్చి
పూర్ణధర్మస్థితిఁ బ్రమాణభూతులైన
రఘుకులధురంధరుల కులకీర్తి యెల్లఁ
గటకటా! నేఁడు కల్మషాక్రాంతమయ్యె.

44 స్త్రీజితుఁడు కామకాముఁడస్థిరవిషయుఁడు
స్త్రైకలోలుండు రాఘవుండనుకొనియెడ
రట్టె! జనులెల్ల వారికే నెట్టుల స్వైర
స ప్రవృత్తి గల్గింతునో! సత్పథమున.

45. బలవదనుశాసనంబునఁ బ్రజలను వశ
వర్తులుగ జేయుటయు రఘువంశమునకుఁ
దగినపనికాదు ప్రజలసంతసపఱుచుట
తరణికులజుల ముఖ్యవ్రతంబుగాన.

46. ప్రజలు తమయంత తామె ధర్మప్రభువుల
లక్ష్యముగఁ జేసికొని తమలక్షణములఁ
జక్కఁ జేసికొనుచునుంట సార్వభౌమ
లక్షణము. బలాత్కృతి నృపలక్షణంబె?

47. ప్రభువు నీచవర్తనుడంచు భ్రాంతిచేత
నైన బ్రజలదపోయుటర్హంబుగాదు
అట్టిప్రభువెపుడాదర్శమైప్రజలను
సుపథమున నడిపింప దక్షుండుగాఁడు,

48. అవనిపై నన్నివిధముల నభిమతంబు
కాకపోలేదు ప్రజలకిక్ష్వాకుకులము,
వెలసె వచనీయబీజంబు విధివశమున
నెట్టులగ్నిపరీక్ష వీరెఱుఁగఁగలరు?

49. సీతభావంబు నెఱుఁగు నాచిత్త మొకఁడె
నాదుచిత్తంబు నెఱుఁగు నానాతి యొకతె
మాయుభయుల మానసములు మాకుఁ గాక
లోకమున కెఱుఁగంగ శక్యంబులగునె?

50. కొన్ని జీవులు చిదిపి తాల్ గొరికి బ్రదుకు
కొన్ని మనుసోగ వెన్నెలల్ గ్రోలి పొదలు
భిన్నరుచులైన వానికిఁ బ్రీతిసరియు
తగవు కాదిందులోన నేకతరహా.

51. నాకునుం బోలె వ్రతము జానకికిఁ గూడ
సకలగతులఁ బ్రజానురంజనమె కాన
ప్రజలతృప్తి నిగోరి ధర్మము సలుపఁగ
జనకతనయకుఁ గలుగదు సందియంబు.

52. అదియునుం గాక నగరసౌఖ్యములకన్న
వనవిలాసంబు లాయమ భావమునకు
నచ్చియుండుఁ దదీయ మానసము ప్రకృతి
యట్టిదగుట యెఱుంగు నాయంతరాత్మ.

53. తమయభీష్టంబ లోకులందఱికభీష్ట
మనుచుఁదలపోయు టెప్పుడు యోగ్యంబు కాదు.
తమకు సుఖమైనదే సమస్తప్రజలకు
సౌఖ్యకరమనుటయుఁ బ్రశస్తంబు కాదు.

54. పరిమళించు సెజ్జఁ బవ్వళించుచు నిచ్చ
వసుధ నేలుఁ జక్రవర్తి సుఖము
నిసుకతిన్నెమీఁద నెత్తిగొంగడిలోన
మెలఁగువాని సుఖము మించఁగలదె?

55. ఆశ్రమప్రాంతభూములయందు సీత
జింకపదుపుల నడుమఁ బచ్చికబయళ్ల
సొంపుగను గాంచు మిక్కిలి చొక్కఁగలదు
మానసముఁ దన్పు సాయంసమయములందు.

56. ఒడ్డులను రెంటినిం గూడ నొరసికొనుచుఁ
బాఱుచుండెడి తమసాప్రవాహములను
సరసతరనిర్మలోదక భరితములగు
చిన్నకాల్వలఁ గని సంతసించు సీత.

3 నిశ్వాసము.

57. శాంతివాంఛించి యరుదెంచు సత్త్వములకు
నిలువనీడ నొసంగెడి నిర్మలుండు
కలఁడు కాఁడె వాల్మీకి యఖండబోధ
ధనుఁడు ధర్మాత్ముఁడు తమసాతటమునందు.

58. పురుషులకు విద్యలొసఁగుచుఁ బూర్ణబోధ
విలసితులఁ జేయుపాఠశాలలొకకొన్ని
యంగనలకు సముచితవిద్యల నొసఁగఁగ
నిలువఁబడినట్టి పాఠశాలలొకకొన్ని

59. తన పవిత్రాశ్రమమునందు ధర్మమార్గ
మునకుఁ జేయూతయొసఁగంగఁ దనరుచుండు
లోకసంగ్రహకర్త వాల్మీకి. యమ్మ
హామహుని యాశ్రయంబున నల్లరు సీత.

60. పలువురంగనలచటఁదపంబు విద్య
ధర్మమును జ్ఞానమును మోక్షకర్మములును
సతతమును విమర్శించుచు సత్యనిష్ఠ
కాలముంగడపుదురు సత్సంగకాంక్ష.

61. అచట సద్గోష్ఠిమఱిగి ధరాత్మజాత
యాత్మ స్మరియింపఁబోదమో ధ్యానసుఖమును
ఆజనస్థాన దినచర్యలనుభవంబు
నందు లేవె? జానకిశీలమభినవంబె?

62. ఇట్టులదీర్ఘాలోచన
పట్టుదలనొనర్చెఁగాని భావమునకు నే
పట్టునుదొరకకపోయెం
జిట్టచివరకిట్లు తేలిచెఁ గృత్యంబున్.

63. ఇట్టిచోనొక్కవ్యక్తి కిక్కట్టునుకొని
యందఱఁ జికాకుపఱుచుటన్యాయమగును
ఋషులయాశ్రమములవసియింపఁగోరి
యుండెజానకి. పంపెదనువిదసట్టకు,

౮ నిశ్వాసము.

64. తమ్ములఁబిలిపించి యుదం
తమ్మంతయుఁ జెప్పి జనకతనయ నుఱిచి స్వీ
యమ్మైన యాశయము దుః
ఖమ్మున మునుగుచు వచించె గద్గదమెసఁగన్.

65. అవనిసుత శుద్ధి నెఱుఁగు నాయంతరాత్మ
హవ్యవాహనుఁడును మెచ్చి యనుమతించె
పరమపావనియని నభోవాణి పలికె
దేవతలయొద్ద నాకిచ్చె దేవవిభుఁడు.

66. ఇంతటి పరీక్షమీఁద మహీంతనయను
స్వీకరించితి ధర్మవిశేషమనుచు
దీనిఁదప్పందురట పౌరజానపదులు
వసుధఁబ్రబలె నీమిథ్యాపవాదమిపుడు.

67. ఇప్పుడీయపవాద మెంతేసిమించెఁ
బట్టణంబులఁ బల్లెల బహువిధములఁ
గీర్తివంటి పూజ్యంబపకీర్తివంటి
నింద్యమును గానఁబడదుగా నిఖిలజగతి.

68. ఆర్యులగువారి యత్నముల్ యశముకొఱకె
వీడువాఁడనేనపవాద భీతిచేతఁ
బ్రాణములనైన మిమ్మైన నవనిజఁద్యజి
యింపనొక్కొ! యింతటిదుఃఖ మెఱుఁగనెపుడు.

69. అనుచులక్ష్మణుఁగని, యెదురాడవలదు
గంగ దక్షిణతటమునఁగలదు తపస
చెంతవాల్మీకి యాశ్రమం బింతినిగొని
పోయి యచ్చటడించిరమ్మ్న విజనవని.

70. నావుడంత వాల్మీకితపోవనమున
డించి లక్ష్మణుఁడడవిలోదింపలేదు
ఆతపోవనమపుడు విద్యలకుఠావు
శాంతికి నికేతనంబు మోక్షంబుత్రోవ.

71. ఎందఱో స్త్రీపురుషులు మోక్షేచ్ఛనచట
జేరియుండిరి సత్సంగ సిద్ధికొఱకు
అచటిమంచికాలక్షేప మవనితనయ
కమృతపారణకన్నఁబ్రియముగనుండె.

72. ఇంతకఠినత రామునకెట్లుచిత మ
టంచుఁ దోఁచుటయును విస్మయంబుకాదు
ధర్మవీరుని వజ్రాయుధమునుమించు
గట్టితనమది. యాచిక్కులట్టివపుడు.

73. ప్రజకుఁ బ్రభుపై భక్తివిశ్వాసములు న
శించె నిశ్శేషముగ దానఁజేసి జనులు
పాపభీతివీడిరి. రామభద్రుఁడపుడు
సలుపఁదొట్టె బలాత్కారశాసనములు.

74. తన్ను బాయఁ జాలని సీత తత్త్వ మెఱిఁగి
సుదతినపుడు రాముఁడు కంటఁజూడలేక
పంపెఁ జెప్పక. లక్ష్మణస్వామి దానిఁ
జెప్పలేక యే ఋషి కంటఁబడక వచ్చె.

75. పట్టణంబులఁ బల్లెలఁ బ్రాకియుండె
సువిద! నినుగూర్చి యపవాద మొకటి మిగుల
దానివిని రాఘవుండు సంతాపమంది
నన్నుబంచె నడవులలోన నిన్నుడింప.

76. అవనివిభుఁడపవాదభయంబువలన
నది గ్రహించెనుగాని గ్రాహ్యంబుగాదు
వహ్ని మెచ్చిన నీదుపావనత యేడ?
మంచిమెఱుఁగని యజ్ఞులమాటలేడ?

77. ఐనసిట డించి చనుట రామాజ్ఞ తల్లి!
పాతకపుమాటలవి నేను పల్కలేను
జాహ్నవీతీరమిది మనోజ్ఞంబు పుణ్య
మాశ్రమంబు బ్రహ్మర్షుల కాశ్రయంబు.

78. మెలఁగునిచట యశస్వి వాల్మీకిమౌని
ఆఋషిపదాంబుజచ్ఛాయ నాశ్రయించి
బుద్ధిలోపల శ్రీరామమూర్తి నుంచి
కాలమును శాంతచిత్తతఁ గడపుమమ్మ.

79. మూర్ఛిలుచుఁ దెప్పిరిలుచున మోసమోర
ఘూత్త్రమాయ రామాయ లోకోత్తరాయ
యనుచు మ్రొక్కుచుఁ జిత్రంబునందుచుఁ దల
యూఁచుచు విచేష్ట గొంతసేపుండె సీత.

80. వసుధఁబుట్టితి దుఃఖానుభవముకొఱకె
లక్ష్మణా! నేను. మున్వనులఁగా రఘువరు
పాదముల చెంతనుండుటం బ్రతికియుంటి
నయ్యనఘు వీడియెట్లుందు నిఁకనడవిలోన.

81. ఇత్తఱిగంగానదిలో
నిత్తనువుఁ దొఱఁగుటయును గృత్యముగాదో
సత్తమ! శ్రీరామునిలో
కోత్తరవంశంబు క్షయమునొందును గానన్.

82. ఎవరికిఁ జెప్పకొందు సుఖమేనియు దుఃఖము నేని నన్ను రా
ఘవుఁడు త్యజించివేయుటకుఁ గారణమెయ్యదియంచుఁ దెల్పుదుర్
సవినయభక్తి నత్తలకు సమ్మతి మ్రొక్కితినంచుఁ దెల్పు భూ
ధవునియనుజ్ఞ సేయుమికఁ బొమ్మిఁక. మందుత్తిగఁ బల్కుమాన్యపుర్.

౮౩. వదలివేసితి నవయశోభయమువలన
నవఘ! యీగతినన్ను నట్టడవిలోన
ఎఱుఁగుదువు నీతబుద్ధియు హితమతియును
భక్తిభావంబు నిత్యంబు భావమందు.

౮౪. కాకుత్స్థాన్వయమందుఁబుట్టితివి. యశఃకామంబు
నీసొమ్ము. సు
శ్లోకుల్ మెచ్చెడి ధర్మనిష్ఠగలవీలోకాపవాదంబునన్
నీకాదూష్యతఁ బొవఁగాఁదగనొకో! నేనైన.
లోకంబునన్
నీకన్నన్ గతినాకు లేదసువు లేనిన్ నీకునై పాయుదున్.

౮౫. నాకపవాదముకల్గెను
నాకాయమునొచ్చెనంచు నాహృదయమునన్
నాకై నేఁజింతిల. ధ
ర్మాకృతివై కీర్తిఁగనఁగదయ్య రఘువరా!

౮౬. నావుడు లక్ష్మణుండు రఘునాయకపాదసమీప
భూమికిన్
బోవుదు తల్లి! యంచుఁగరముల్ ముకుళించి
నమస్కరించి రెం
తోవనటన్ జనెన్. భయముతో జనకాత్మజ
యేకదృష్టి నా
త్రోవనెచూచిచూచి వగతో మతిలేకెలుగెత్తి
యేడ్చెన్.

87. ఫలపుష్పాదులకై వటు
వులుకొందఱువచ్చి సీతపాటున్న వాల్మీ
కులకుఁ దెలుపంగ వాల్మీ
కులు వచ్చిరి సీతయొద్ద కొందలముతొఁగన్

88. వచ్చి యూఱడించి వనితను జానకి!
జనకుబలెను నన్నుగనఁగదమ్మ
నీకుభయమువలదు నెలఁతరో! కష్టముల్
కాపురాలుసేయు కరణి గలదె?

89. పూర్వపాపఫలము పొలతిరో! దుఃఖమై
యెల్లజీవులఁదపియింపఁజేయు
పూర్వసుకృతఫలము నిర్వృతిఁ గలిగించు
దీనికై విచారమూనఁదగదు.

90. అస్మదీయాశ్రమపాత్రమందుఁ గొంద
ఱంగనామణుల్ సద్గోష్ఠియందభిరుచి
గలిగిశాంతిగాఁ గాలంబుగడపుకొనుచు
వాసమొనరించుచుందురు భక్తితోడ

91. స్త్రీల విద్యాలయములోనఁజేరి నీవు
చదువుకొనుచు సద్గోష్ఠితోడ దినములను
గడపుమమ్మ విజ్ఞానప్రకాశమొనఁగఁ
జ్ఞానమునకంటె మనకు మఃఖ్యంబులేదు.

92. అనుచు నూఱటగలిగించి యవనిజాత
వెంట రాఁజని బహువిధ విద్యలందు
నారితేరిన సతుల విద్యాప్రసంగ
శబ్దమొసఁగు కలాశాలఁదఱిసిమౌని.

93. జనకతనుజాత శ్రీరామచంద్రమూర్తి
యనుఁగుసతి మునియాశ్రమాభ్యంతరమున
కొంతకాలము వసియించు శాంతిఁగోరి
మీరలాశ్రయమొసఁగుఁడా మెలఁతకనియె

94. వారలందఱు స్నిగ్ధభావంబు గల్గు
కన్నులంగాఁగిలించి యక్కాంతనంతఁ
బ్రకటమగుచున్న బంధుభావంబుతోడ
నాదరించిరపూర్వసౌహార్దమొసఁగ.

95. గర్భవతియగు జానకీకాంతకచట
సములమైన కాలక్షేపమగుచునుండె
నిష్ఠతోడ సుసత్కథాగోష్ఠితోడఁ
బుష్టితోడ నితాంతసంతుష్టితోడ.

96 కొన్ని నెలలట్లు నడచెనక్కోమలి కటఁ
గలిగిరంతటఁ గవలపిల్లలొకనాఁడు
ఆదినంబుననే లవణాసుర విజ
యమున కేగుచు శత్రుఘ్నుఁడచటవిడిసె.

97. ఆనువార్తను విని యతఁడధిక మోద
మేదురాంతఃకరణుఁడయ్యె మేలు! రఘుకు
లాంకురం బేర్పడియెననునట్టి వార్త
వీనులార నిన్నాళ్లకు వింటిననుచు.

98. దీనిచే నప్పుడపుడు పృథ్వీతనూజ
వార్త లయ్యయోధ్యాపురవర్తులకును
హెచ్చుగా నెప్పుడుఁ దెలియువచ్చుచుండె
ననుచు నూహింప నవకాశము దురుపఁబడె.

99. వీణమీదను లయసమన్వితముగాఁగఁ
బాడ నేర్చిరి వాల్మీకితోడఁ జదివి
గేయముగనున్న యెల్లరామాయణమును
కుశలవుల్ కుశాగ్రనిశితకుశలమతులు.

100. అతిమహత్తరముగ రాముఁడశ్వమేధ
మపుడగుచునుండె నయ్యయోధ్యాపురమున
అచటి కేగి మదీయ రామాయణమును
బాడుఁడని కుశలవులను బంపె మౌని.

101. వారలిద్దఱయోధ్యకు వచ్చి సభలఁ
జత్వరంబుల నరవరాస్థానములను
సుమధురంబుగఁ బాడి సుశ్లోకులైరి
రంజిలెను రాముఁ డప్పాటరక్తివలన.

102. అంత వాల్మీకి రామభూకాంతుఁ డాసి
వీరు నీపుత్రకులటంచు విశదపఱిచి
సీత నిర్దోషయనుచు వచించినంత
నరపతి సభనడుమఁ బ్రమాణంబుఁ గోరె.

103. పౌరలోకంబు మెప్పింపఁ బార్థివునను
మతిని బడయంగ రోసి భూసుత శిరమును
వంచుకొని తల్లిధరణిఁ బ్రార్థించె మదిని
భూమి వివరంబొసంగెను బుత్రికపుడు.

104. నాటకంబులు లేవు రణములు లేవు
మూర్ఛలును లేవు వెక్కుడుపులును లేవు
గంగలోఁబడుటలు లేవు కాఱడవుల
దింపుటలు లేవు వాల్మీకి దివ్యవాణి.

శ్రీరఘుకులేశుఁ దప్పనాచిత్తమెఱుఁగ
దెవ్వరికటంచు వివరమ్ము నిమ్మనుచు సుత
దివ్యసింహాసనమున భూదేవి గూరు
చుండఁ బెట్టుకొంచుఁ జనియె నింపుపేర్మిను
శ్రీ తరుణిఁ బోలు సీత ర
సాతలమున కేగ సాధు! సాధు! "నమశ్శ్రీ
సీతాయై భూగర్భో
ద్భూతాయై" యనుచు జగము బోరనఁ బొగడెన్.

శ్రీ శ్రీ శ్రీ.

రసము.

కావ్యనాటకాదుల నొకఁడు కథానాయకుఁడగుటయు వానికిఁగావలసినదొకటి వానియత్నములకు గుఱియైయుండుటయు సంస్కృతవాఙ్మయమునఁ గలదు. కథానేతప్రకృతిని బట్టి కావలసినఫలము నిర్వహింపఁబడవలెను. కాన వాని స్థాయిభావము నొకదాని మొదటఁ బ్రకృతిగా సూచించి దానిని జావనీకుండఁ గథనడుపుటయు సంస్కృతపుస్తకములఁ గలదియే. కాబట్టి నాయకుని స్థాయిభావము (ప్రకృతి) బీజమనియు వానివాంఛితార్థము గార్యమనియు నాటకలక్షణములు చెప్పెడిని.

ఈబీజమునుబట్టియే నాయకుఁడెవఁడో రసమేదియో నిర్ధారణ యగుచుండును. ఇది యుత్సాహమైన వీరరసము కల్గు. నాయకుఁడు వీరుఁడగు. ఇది రతియైన నాయకుఁడు శృంగారనాయకుఁడగు. రసముశృంగారమగు. ఇది శోకమయిన రసము కరుణమగు. నాయకుఁడు దుఃఖియగు.

గ్రంథమందంతటను ఫలము సిద్ధించు జాడలును తత్ప్రయత్నములును గ్రమాభివృద్ధితోఁ దోఁచుచుండవలెను. బీజమయ్యేకథాభాగములఁ బలురూపుల నభివర్ధమానమగుచుండియుఁ బాఠకులకు వినువుగల్గుటకై వృద్ధిక్షయములకును దృష్టతాదృష్టతలకును భాజనమగుచుండవలెను.

ఫలములేని శోకపర్యవసాయికథలు ఇంగిలీషులోఁ గలుగటంజేసి యిప్పుడు దెల్గులోనికి దిగుచున్నవి. సంస్కృతమున లేవు. ఈసంప్రదాయమునకుఁ గరుణరస ముత్తరరామచరితమ్మునఁబ్రధానముగు ననువారివాదమున భంగము కల్గును. శోకముస్థాయి. ఇదియు బీజమనవలె. దీనికి ఫలమేముండును? ఏది యారంభమనవలె. ఫలములేనిచోఁ బ్రతిముఖసంధిలోని యత్నము దేనినిగూర్చి? నాయకుఁడు శోకియై వ్యసని కాఁడా?

శాకుంతలమృచ్ఛకటికాదులఁ గామము పురుషార్థము. మహావీరచరితము వేణీసంహారము అనర్ఘరాఘవము మున్నగువానిలో దుష్టసంహారమనెడి క్షాత్రధర్మము పురుషార్థము. ముద్రారాక్షసమనెడి నాటకములో రాజ్యమనెడి యర్థముగాని రాక్షస వశీకరణమనెడి యర్థముఁగాని మలయకేతుభేదమునర్థముఁగా నిదుష్టనందసంహారమునర్థమునుగాని కవినిర్వహింపఁ జేసియుండె. ప్రబోధచంద్రోదయము మొదలైనవి మోక్షపురుషార్థప్రధానములును గలవు. ఏదో ఒక పురుషార్థమును సాధించుట పురుషునకావశ్యకమనియు దానిప్రయత్నములనిట్లు దృఢచిత్తుఁడయి నడచుకోవలెననియు జనులకు బోధించుటయుండే యీకావ్యనాటకాదులకాంతాసమ్మితత్వము. ఈపురుషార్థము కార్యమనిచూపుచు దానితో నింకొకగొప్పలాభము ననుకోకుండలభించినదానిని జేర్చి

యద్భుతముగ నిర్వహణమును నాటకాదుల యంతములఁ జేయుఁడని నాటకలక్షణములు చెప్పెడిని. ఇట్టు లద్భుత ప్రమోదపూర్ణులై సామాజికులు లేక పాఠకులును బర్యావసానమున నొప్పుట వారికి శుభదాయకమని మానసతత్త్వ ప్రకృతిపరిశీలకులగు భారతీయకవులు విషాదాంతములుగ నాటకాలు గూర్పరైరి.

భోజనమునఁ దృప్తుఁడై సాధువు "అన్నదాతః! సుఖీభవ" అనవలెనని ధర్మశాస్త్రము కలదు. మహదాశీర్వచనమని సర్వకార్యాంతములఁగలదు ఇట్టి యాచారము తృప్తిఁజెందిన నిర్మలస్వాంతము మంచితలంపులు శుభఫలము నొసఁగునని తెల్పెడిని. చెడ్డతలంపులు నిర్మలమతులలోఁగల్గి హాని సేయునని శాపకథలు బోధించును. కాన నాటకదర్శనమున రసాబ్ధి నోలలాడి తన్మయులైన సహృదయుల స్వచ్ఛాంతఃకరణములు పర్యవసానమున శుభానుసంధానములతో నొప్పిన శుభకరములగుట, శుభభావనల భావికార్యాభినివేశములలోఁ గల్గించుటద్వారా కల్గనచ్చు. ఇది యసంభవముగ మానస పదార్థపరిశీలనమద్వీపాంతరీయులకన్న మిన్నగనెఱిఁగినట్టి పతంజలివంటి మునులవంశములలోఁబుట్టినట్టిభారతీయుఁడు తలఁపఁగూడదు. కాన విషాదాంతములు వెన్కనేర్పడలేదు.

ఉత్తరరామచరితనాటకములో కరుణరసమని కొందఱును ధర్మవీరరసమని కొందఱును కరుణవిప్రలంభమని మఱికొందఱును వచించుచున్నారు. సీత చచ్చినదని శ్రీరాము

సకుఁ దెలిసియున్నచోఁ గరుణమనియు లోకాంతరమున నున్నదని తెలిసినఁ గరుణవిప్రలంభమనియుఁ గరుణవాదులును శృంగారవాదులును రాముని యేడ్పులలోని పాటలను దమపక్షాల కనుగుణముగా నన్వయించుకొనుచున్నారు. కాని కరుణరసమున్న యెడల దశరూపకకర్త ఘోషించెడి పంచసంధుల యన్వయమెటు కుదురదేమో! కార్యమెయ్యది? ఫలమెద్ది? శోకమునకు నోరెండుటతప్ప ఫలముండదుకదా. ఇదిగాక ప్రతిముఖసంధిలో యత్నముండవలెను. ఇది యా సంధిలోని యర్థావస్థయని లక్షణాలు కలవు. ఈయత్నము కార్యమునుగూర్చి యుండవలెను. శోకపరిపాకమునుగూర్చి నాయకుడు యత్నింపఁడుగదా. శృంగారమున్న లోకాంతరగతనాయికాప్రాప్తి కార్యమును అపత్యలాభముకాని శత్రుఘ్నజయముకాని ఫలమును కావచ్చు. కాని నాయికాప్రాప్తికై రాముడు యత్నించినట్లు లేదు. ప్రతిముఖసంధి యర్థావస్థయునుకాలులేక కుంటును. కాన ధర్మవీరమును కొనిన వీలుగాఁదోఁచెడిని. ప్రజారంజనమే కార్యము. భార్యాపుత్రప్రాప్తి ఫలము. అష్టావక్రుఁడు వచ్చి చెప్పిన యుపదేశము మొదలు బీజోపక్షేపాదుల న్వయించును. దానికై యత్నము రామునికి లేకపోలేదు. సీతాత్యాగశత్రుఘ్నప్రేషణాదులా యత్నము లే, నాయికాప్రాప్తిఁగోరని రాముని శృంగారనాయకుని జేయుటకంటెను, పామరత్వము రామున కాపాదించు కరుణమును సాధించుటకంటెను నాటకమున

ముఖ్యరసముగఁబడు వీరమునే ఉత్తరరామచరిత్రమున ముఖ్య మనుట యుక్తముగాఁదోచు. "ఏకోరసః కరుణ" యని స్వయముగానే చెప్పెనందురు. కాని యాత్రేయియుక్కుడమున్న పాత్రలలో దుఃఖమును నిమిత్తభేదమున భిన్నమును చున్నది.

సాదృశ్యభేదములు.

ద్విజేంద్రలాల్ రాయలు శాకుంతల ఉత్తరరామ చరిత్ర నాటకములకుఁగల సాదృశ్యభేదముల నిట్లు వర్ణించు చున్నాఁడు.

సాదృశ్యము

1. రెండు నాటకములలోఁగూడ రాజుల పరిణయము వర్ణింపబడినది. 2 నాయికలు అమానుషీసంభవులుగ వర్ణింపఁ బడిరి. 3. ఏ కారణముననైననేమి నాయకులిద్దఱును నాయిక లను బరిత్యజించిరి. 4 పరిత్యక్తలయిన నాయకలు దైవశక్తి వలన తమ తమ మాతృమందిరములఁ జేర్పబడిరి. శకుంతల హేమకూటపర్వతమునను, సీత రసాతలమునను ఉండిరి. 5. వియోగము జరిగినపిమ్మట శకుంతలకును, సీతకునుగూడ సంతానము గలిగినది. ఆసంతానముద్వారముననే నాయికా నాయకులకు పునస్సంగమము గలిగినది.

భేదములు.

1. శాకుంతల నాయకుడు కాముకుడగు రాజు. ఉత్తర రామచరిత్ర నాయకుడు కర్తవ్యపరాయణుడగు రాజు.

2. శాకుంతలములోనివిషయము— ప్రేమయొక్క తొలుతటి యుద్వేగము. ఉత్తరరామచరిత్రలోని విషయము సుపరిచితమైన ప్రేమయొక్క గంభీరభావము.

4. కాళిదాసుని నాయకుడు అచిరకాలములో పరిణయమును విస్మరించును. భవభూతినాయకుడు చిరకాలమైనను నిరంతరము నాయికా స్మరణముతోనే కాలముపుచ్చును.

5. దుష్యంతుడు బహువల్లభుడు రాముడు ఏకపత్నీ వ్రతుడు.

నాయికలు.

శకుంతల యువతి, తాపసి, ఉద్దామకామ, చంచల, అధీర. సీత ప్రౌఢ, రాజకుమారి, ధీర. శకుంతల గర్వితి, సీత భయవిహ్వల. శకుంతల తపస్వినియైనను గృహస్థ. సీత గృహస్థయైనను ఒకవిధముగ వానప్రస్థ. శాకుంతలములోని నాయికానాయకులు కామినీకాముకులు. ఉత్తరరామచరిత్రిలో నాయికానాయకులు దైవసంపత్తుచే విరాజిల్లుచున్న దేవీ దేవరయు.

కరుణరసము.

నైశసే.హింసాకృత్యమును జెప్పెడియీపదము కరుణరసమును, మరణమును గొప్పహింసను దీసికొనిన దెల్పు. సాధారణముగ నీపదమువాచ్యార్థము చంపుటయెయగు. క్రవ్యాదోభ్యఇబలిమివ. దారుణఃతిపామి సానికే గృహాశకుంతికామివ,మనోరథస్య. యద్బీజంతద్దైవేనాదితోహ్యాతంలతాయాం పూర్వలూనా

యాం ప్రసవస్యోద్భవః కుతః. కరుణస్య మూర్తిరివ. నిరవధిక యంతు ప్రవిలయః కరుణోర్మయః కరుణాంతరంచవిద్యతే. కరుణాద్భుతరసంచ. నాశిత ప్రియతమః.

ప్రణష్టమివనామాపి జగజ్జీర్ణారణ్యంభవతి హికళత్రేహస్య పరతే.

తస్యాస్త్వద్దుహితు స్తథావిశసనం కిందారుణే! మృష్యథాః.

త్వంకాలేసతథావిధోహ్యపహృతః సంబంధబీజంచతత్.

కౌసల్య, హా! వత్సేఇదానీంతే శరీరకుసుమస్య ఝటితి దైవ దుర్విలాసపరిణామఏకాకిన్యావిపతితః .

పుటపాకప్రతీకాశో రామస్య కరుణోరసః

వీర రసము

1. ప్రసీదత. రుద్యతే. అతిగంభీరమాగూరణం మన్యోః. ఈశో పము ప్రజారంజనధర్మము వదలరానిదను రామభావము ను వెల్లడించుచు శ్రీరాముని ధర్మవీరుని జేయుచున్నది.

2. ప్రకృష్టస్యైవధర్మస్య ప్రసాదో మూర్తిసుందరః.

3. యుక్తః ప్రజానామనురంజనేస్యాః తస్మాద్యశోయత్పర మంధనంవః.

4. ఇయం హిరఘుసింహానాం వీరచారిత్రపద్ధతిః

5. ఆరాధనాయలోకస్యముంచతో నాస్తిమేవ్యథా

6. సీతా, అతఏవ రాఘవధురంధర ఆర్యపుత్రః ,

కరుణవిప్రలంభము.

స్నేహార్ద్రాః . శోకదారుణాః .

ఈ స్నేహపదము నిరాశదుఃఖము కాదనియు, ఆశాసహితదుఃఖమనియుఁ దెల్పుచుఁ గరుణవిప్రలంభమును సాధించెను.

క్రవ్యాద్భిరంగలతికా నియతం విలుప్తా. నియత మితిసంభావనాయాం అనిపాఖ్య ఊహకొఱకై కోటిక సంశయమైన యీసంభావన (ఊహ) సీత బ్రతికియుండవచ్చు ననియు నొకపక్షమును సూచించెడిని.

హృదయస్య విప్రలంభః విరహావ్యథేవ

ఏష తే కావ్యార్థః .

సీత లోకాంతరమున కేగినట్లు తెలిసికొని మూర్ఛిలిన వెంటనే యిట్లనుట కరుణవిప్రలంభమే యుత్తరరామ చరితమున ముఖ్యరసమని సూచించెను.

1. న కించిదపి కుర్వాణః సౌఖ్యైర్దుఃఖాన్యపోహతి, తత్తస్య కిమపి ద్రవ్యం యో హి యస్య ప్రియో జనః .
2. స హి స్నేహాత్మకస్తంతు రంతర్మర్మాణి సీవ్యతి.
3. వినిశ్చేతుం శక్యో న సుఖమితి వా.
4. జీవయన్నివ ససాధ్వసశ్రమస్వేదబిందురధికంఠ మర్ప్యతాం తథాకారయుఙ్ సానందం.
5. సాంసారికేషు విషయేషు వయంనసజ్జాః
6. హృదయంత్వేవ జానాతి ప్రీతియోగః పరస్పరం

7. దళతివజ్రం. గ్రావారోదితి.

8. తిరశ్చామాంతరాణి తత్త్వాన్యపస్నేహయతి

9. ఏహిజీవయమేవత్సం సౌమ్యస్పర్శేనపాణినా. లలాటేహృదయేచ స్పృశతి.

తమసాభాష.

ఈదృశస్తే నిర్మాణభాగః. కఠోరగర్భా. ప్రత్యనంతరీభవావః. నమోవాకం ప్రశాస్మహే. ఆత్మనః కలాం. ఉద్గీథవిదః. యుష్మత్ప్రసాదోపావానఏషమహిమా. పరస్పరాస్రాః. సభాజనోపస్థాయినః విపచ్యమానం.

ధర్మవీరము.

సాధకము.

మొదటనే అష్టావక్రి పరివేశము "యుక్తః ప్రజానామనురంజనేస్యాః" అను నుపదేశముచేఁ బ్రజాపాలనోత్సాహము రామునిలో నెలకొల్పుటకనితోఁచెడి. కాన బీజన్యాసాదులు ధర్మోత్సాహము బీజమనఁ గుదురు. ఆరంభయత్నములు ముఖప్రతిముఖసంధులందు" యదివాజానకీమపి" అనుమాటలచేతను "హంతదిజ్మనుథన్యం,,అనుమాటలచేతను సీతాత్యాగశత్రుఘ్నప్రేషణాదులచేతను ప్రజాపాలనకార్యమునకు సరిపోవును తృతీయాంకమున సీతనుగూర్చి రాముని చింత మితిమీఱెను గానను లవునిపద్యాలువినినప్పుడు సీతాధ్యానము ప్రబలెను గానను ఇట్టియితరసందర్భము లుండుటంజేసియుఁ బ్రతిముఖసంధిలోని బీజాలక్ష్యతయు గర్భసంధిలోని బీజ

నష్టతయుఁ బ్రాప్త్యాశయుఁ గుదురును. "క్రోధేనావమృశేద్యత్ర,, అను విమర్శసంధిలక్షణ సమన్వయము, చంద్రకేతుయుద్ధారభటివలన దోఁచు నశ్వమేధమను రాజధర్మము నిర్వహణామునను, శంబూకవధ మొనర్చి బ్రాహ్మణశిశువును బ్రతికించి రాముడు వచ్చెననుట చేతను సరిపోవును. నిర్వహణసంధిలో కార్యము ప్రజలు సీతకు నమస్కరించుచున్నారనుటం దోఁచు. శత్రుఘ్నుఁడు శత్రుజయము చేసి వచ్చుట ఫలము. ప్రథమాంకమున సీతాత్యాగ శత్రుఘ్నప్రేషణాదులును, ద్వితీయాంకమున బ్రాహ్మణశిశురక్షణార్థ శంబూకవధమును, రాజధర్మశ్రవణార్థ ఆగస్త్యోపసదనమును, తృతీయాంకమున నంతటిసీతచింతకల్గియుండియు సీతకై యత్నింపక యశ్వమేధ సంపూర్తి కేగెననుటయు, హిరణ్మయ సీతాప్రతికృతిని గ్రహణము చేసి యాగధర్మరతుడయ్యెననుటయుఁ జతుర్థాంకమునఁ "ప్రజాపాలకమాతునిః" అనుజనకోపాలంభమున రాముని ప్రజానురంజనరూపరాజధర్మశ్రద్ధసూచితమగుటయు "ఆత్మా వై పుత్రనామాసి" యన్నగు శ్రుతులచే రామరూపులనఁదగిన కుశలవులయందు క్షాత్రధర్మదీక్షయే చూపఁబడుటయుఁ బంచమాంకమునఁ జంద్రకేతు సమాగమమున నశ్వమేధమను శ్రీరామురాజధర్మము సూచింపఁబడుటయు షష్ఠాంకమున లవపరాక్రమము రామక్షాత్రధర్మసూచకమగుటయు సప్తమాంకమున "పౌరజానపదాః ఆర్యాం నమస్కుర్వంతి,, యని ప్రజారంజనము పూర్తిసేయఁ బడుటయు ధర్మవీరమునకు సర్వాంకవ్యాప్తిని

సూచనలచేత నెక్కువగను ప్రదర్శనముచేతఁ గొంచెముగను సమర్థించుచున్నవి.

ధర్మవీరరసము.

బాధకములు.

ధర్మవీరరసమునకు సర్వాంక సంస్పర్శనము ప్రదర్శనస మూలమున లేదు. అంగమైన శోకమునకును సీతానురాగ ప్రదర్శనమునకును స్థానమెక్కువయియేఁబడినది. రాముని ధర్మోత్సాహము సూచనలచ్చటచ్చటఁగన్పట్టు. రాముఁడుదండకఁజూచినప్పుడును లవునిపద్యాలు.వినినప్పుడును లాతినసమయములందును రామునిశోకమో అనురాగమోగాని యుత్సాహముకన్పట్టుట లేదు.

కరుణము

సాధకములు.

1. "సర్వథా వ్యవహర్తవ్యం కుతోహ్యా వచనీయతా,, అన్నాఁడు కాన

2. "ఏషకవివశాదారోధ్యక స్తదానీంతనశ్చసంవృత్తః,, అనుచో లక్షణాతిక్రమణము కన్పట్టును. దానంజేసి శృంగార వీరములనువదలి కరుణమునంగిగఁ జేసియుండుననుకోవచ్చు.

3. "ఏకోరసః కరుణఏవ,, అని నాటకపాత్రముఖమునఁ జెప్పించెఁగానను,

4. శ్రీరాముని సీతాస్మృతి నిశ్చయము కరుణరసవాక్యములచేఁ గన్పట్టును గానను,

5. సర్వాంకసంస్పర్శము శోకముననే కన్పట్టుఁ గానను,

6. "ఏష తే కావ్యార్థః,, అని సీతాప్రాప్తికి ముందే శ్రీరామ దుఃఖపరిపాకమైన మూర్ఛయందన్నాఁడు కానను,

7. "రామస్య కరుణోరసః" ఇత్యాదులఁ గరుణపదము చాలసారులు వాడఁబడును గానను,

8. రాముని శోకము చాలక జనక కౌసల్యాదుల శోకము బోషించుటకు జతుర్థాంకమున జనకాదులను వాల్మీకియాశ్రమమునకు రప్పించెఁగానను, గరుణరస మంగిగా సిద్ధించెడిని.

కరుణరసబాధకములు.

1. నాటకమున వీరశృంగారము లుండవలెను గానను,

2. ముఖసంధిలోని యారంభమును ప్రతిముఖ సంధిలోని యత్నమును విమర్శసంధిలోని బీజార్థావమర్శమును గుదురవు కానను,

3. నిర్వహణములోఁ గార్యము గన్పట్టదు గానను,

4. విప్రలంభపదము రెండుసార్లు వాడెను గానను,

5. సీత మరల లభించెడిని గాన "అలభ్యే,, అనిన లాక్షణికుల మాట సరిపోదు కనుకను,

6. సీతాప్రాప్తితోఁ బూర్తియగుటచేఁ గరుణరసపర్యవసానము లేమింజేసి సంభోగ శృంగారమే అంగి కావలసివచ్చును గానను,

7. "పుత్రి పూర్ణోత్సంగాం" ఇత్యాదులైన కొన్ని ఋషులదీవనల

చే రామునకు సీతాలాభసంభావన యున్నదనవచ్చును గానను, కరుణమంగి కాఁజాలదు.

శృంగారసాధకములు.

1. విప్రలంభపదప్రయోగమునను,
2. సీత లభించెఁ గానను,
3. మూర్ఛఁబాపి బ్రతికించుటకు సీతాస్పర్శమునే సాధనముగాఁ జెప్పి రాముని శృంగారనాయకుని జేసెఁ గావునను'
4. నిర్వహణసంధిలోఁ గార్యము సీతాప్రాప్తియుఁ బుత్రలాభ శత్రుఘ్నజయాదికము ఫలమునుగావచ్చుఁ గానను,
5. ఋషులదీవనల చేసీతాలాభ సంభావనయుండవచ్చును గానను,
6. ,,నాశిత ప్రభృతి పద్యాలకును,, లతాయాం పూర్వలూనా యాం" ఇత్యాదులకును సానిరోపమానాదులకును ,,అనిష్టాశంకీనిబంధు హృదయాని,, అనుకొనుటచే సీతాలాభసంభావనానుకూలతఁ 'జెప్పవచ్చునుఁగానను,
7. శాకుంతలప్రస్తాఽక దుష్యంత వచనములిట్టివి కలవు కానను,
8. శృంగార నీనములకుఁ బ్రాధాన్యము గల్గింజేసి నాటకలక్షణముకుదురును గానను,
9. దండకారణ్యావస్థ దర్శనమున రామదుఃఖమును బెంచుట శృంగార పర్యవసాయి కావచ్చును గానను, కరుణావిప్రలంభముత్తర రామచరిత్రమున సిద్ధించెడిని.

శృంగారబాధకములు.

1. సీతాప్రాప్తికొరకు యత్నము లేదు కానను,

2. కరుణరసపదప్రయోగమునను,
3. రతీదేవికి ఆకాశవాణి వలెను మహాశ్వేతకుఁ జంద్రాంతర్గత దేవతవలెను రాముని కెవ్వరును సీతాలాభమును గూర్చి చెప్పలేదు కానను,
4. సీత మృత యయ్యెననుకొనినట్లు సీతయుండెనో యను మాహ మెపుడును లేదుకానను, కరుణవిప్రలంభశృంగారయుత్తర రామ చరితమున నంగియనుట సమంజసము కాదన్నది

,,కరుణోరసః,, మొదలగు మాటలచేత రసనిర్ధారణ కాదు. కరుణరసప్రధానములుగాని పుస్తకములలోఁగూడ గరుణపదమెక్కువగఁ బ్రయోగింపఁ బడినది. రసము స్వవాచకములచేఁజెప్పఁ బడుటదోషము. ఆయారసములు ధ్వనించుసందర్భముల నాయాపదములుండుటయుఁ గలదు. అదియనువాదము. ఆశబ్దములచే రసము వాచ్యముకాదు.

కుమారసంభవములోని రతిశోకసందర్భమునను మన్మథ కాదంబరిలోని మహాశ్వేత శోకమునను పుండరీకులు లోకాంతరమున నుండిరని తెలిసికొని దుఃఖించుట కన్పట్టెడిని. అద్దానిని ప్రవాసశృంగారమనియే దశరూపకాదులు చెప్పెడి. కరుణవిప్రలంభమని సాహిత్యదర్పణాదులు చెప్పెడి. మన్మథపుండరీకులు లోకాంతరమున నుండిరని యెఱుఁగనపుడు రతిమహాశ్వేతలు దుఃఖించుట కరుణరససాధకమనునది నిర్వివాదాంశము. దుష్యంతుడు శాకుంతల షష్ఠాంకమున మేనకాబంధువులచేఁదీసికొనిపోఁబడినశకుంతల లోకాంతరమున

నెక్కడనో ఉండునని నిశ్చయించుకొనుటయే యేర్పడును. దీనివలన నతఁడెన్ని నిరాశమాటలనుకొనినను, అది కరుణవిప్రలంభమో ప్రవాసవిప్రలంభమో అగును. ఉత్తరరామచరిత్రమున రాముని శోకము విలక్షణముగనున్నది. సీతయున్నదని కాని లేదని కాని రామునికొక నిశ్చయమున్నదనుకొనుటకువీలుకల్గకున్నది. నిరాశమాటలచే మృతినిశ్చయమువలెనె మగ్రాహ్యమగుఁ గాని కరుణవిప్రలంభములం గూడ నిట్టిమాటలు కవులువాడుటచూచుచున్నాము. సీతాలాభముతోఁ బర్యవసానమగుచున్నదికాన కరుణరసమైనను శృంగారాంగము కావలసినదే. ,,ఏకోరసఃకరుణఏవ,, సిద్ధింపదు. కాన ,,పునర్లభ్యే,. అను లక్షణము ననుసరించి కరుణవిప్రలంభమనుకోవచ్చుఁ గాని శార్యయత్నారంభములు సరిపోవు. కాన ధర్మవీరరసము గ యనుకొని శృంగారమంగమనుకొనఁదగు.

ఉత్తరరామచరితలో ధర్మవీరమునకు సర్వాంకస్పర్శము.

౧ వ అంకము.

అష్టావక్రుఁడుపదేశించినదియు "యదివాజానకీమపి" అని శ్రీరాముఁడు ప్రతిజ్ఞచేసినదియు, "యత్నావిత్రైర్గీపితం" అనుచో రాముఁడు నిర్ధారణచేసినదియు, ప్రజానురంజనధర్మమే. శత్రుఘ్నప్రేషణము ప్రజానురంజకమగుటకే ,,లవణత్రాసితస్తోమః=ఉపస్థితః అనెను.

౨ వ అంకము.

దండకారణ్యయాత్ర బ్రాహ్మణశిశువును బ్రతికించు

టకే కాన శ్రీరామునిలో క్షాత్రధర్మోత్సాహమే పొడకట్టెడిని.

౩ వ అంకము.

దండకారణ్యమును జూచినప్పుడు సీతప్రేమ మిగుల బాధను కలుగఁజేసినను ప్రజానురంజనపరుఁడై సీతాలాభమునకుయత్నింపలేదనుటచే భర్తృధర్మోత్సాహమును వెనుకవడవేయఁగలిగిన క్షాత్రధర్మోత్సాహము శ్రీరామునందు వ్యక్తమగుచున్నది. భర్తృధర్మోత్సాహము దారేషణాదోషమునకు దాపునఁగలదుగాన దానితిరస్కారము "తస్మాద్యశోయత్పరమంధనం" అను గురూపదేశమూలమున రామునకు వచ్చినది. సీతాశోకము ధర్మోత్సాహమునే బలపఱచుచున్నది. ఏలయన- అంత రక్తుఁడయ్యు రాముఁడు సీతకై యత్నింపలేదు. ఎంతటి ధర్మదీక్షావేశమో! అనిపించెనిగదా. విరక్తుని దారత్యాగమిట్లు భావాంతరమును (ధర్మోత్సాహమును] బలపఱుపదు. అతనికది సహజము.

౪ వ అంకము

జనకాదులఁగాంచి మోమోటమునను సిగ్గునను పశ్చాత్తాపమునను శోకవ్యాకులుఁడగుచుఁగూడ సీతప్రాప్తికి శ్రీరాముఁడుద్యమము నొనర్పకపోయెననుట ధర్మోత్సాహప్రాబల్యము నయ్యనఘునిలో సూచించుటలేదా?

౫ వ అంకము.

చంద్రకేతువు హయరక్షకై వచ్చెననుట శ్రీరాముని యశ్వ

మేధమును క్షాత్రధర్మమును దెల్పెడిని.

౬ వ అంకము.

బ్రాహ్మణశిశురక్షణయాత్ర చేసి రాముఁడు వచ్చుచు యుద్ధసన్నద్ధులయిన లవచంద్రకేతువుల మాన్పుచున్నాఁడు. ఇదియు క్షాత్రధర్మము.

౭ వ అంకము.

పౌరజానపదులు నమస్కరించుచున్నారని వినియే శ్రీరాముఁడు సీతను జేకొనెను. దీనిచేతను లోకారాధనోత్సాహమే రామునిలో నాతిభావములఁ దిరస్కరించుచు స్థాయియగుచున్నది. విరుద్ధమయిన శోకమును మిక్కిలి పోషించి దానిని బాధింపఁగలిగిన మహోత్సాహమును బ్రచ్ఛన్నముగఁ గడుంగడు బలపఱిచి సర్వాంకములలో భవభూతి ధ్వనింపఁజేసెఁగావున నుత్తరరామచరితలో ధర్మవీరరసమంగిగఁదోఁచెడి. „వివక్షితే రసేలబ్ధప్రతిష్ఠేతు విరోధినాం. బాధ్యానామంగ భావంవా ప్రాప్తానాముక్తిరచ్ఛలా.„

అని యానందవర్ధనుఁడు.

అభిజ్ఞానశాకుంతలము.

"కవిష్ఠికాధిష్ఠితకాళిదాసా,,

మహాకవి కాళిదాసుఁ డీనాటకమందుఁ దాను సాధింపఁ దలఁచుకొనిన శృంగారరసమును సముచితమై విచ్ఛేదము నందకుండ సిద్ధింపఁ జేసికొనుచుఁ బాత్రములకునుఁ బరిసంగములకును సమగ్రమైన యౌచిత్యమును సంపాదించుకొనుచు నపేక్షితములుగాని వర్ణనలకుఁ బ్రసక్తినీడకక ఘానంవిధానశిల్పమందగ్రగణ్యుఁడై, రసికసంతతికి స్పృహణీయమహిముఁడయ్యెను.

రసము.

హాస్యభయానకశాంతాది రసములకును, వాత్సల్యము భక్తి మొదలగు భావములకు నచ్చటచ్చటఁ దగురీతిఁ బ్రవేశమొసంగినను మహాకవివర్యుని యవిచ్ఛిన్నప్రతిభాధారకు గోచరమై ధారావాహిగా నాటకమందాద్యంత వ్యాపియైనది శృంగారమే. వీరరసమో శృంగారరసమో నాటకమునందుఁ బ్రధానరసమై యుండితీరవలయునను లాక్షణికసాంప్రదాయనియమము సైతము, మనశాకుంతలమువంటి లలితరచనలయందు శృంగారమునకును, అనర్ఘరాఘవమహావీరచరితముల

వంటి యుద్ధరచనలయందు వీరరసమునకును, వస్తుసౌందర్యజ్ఞు
లయిన మహాకవికాళిదాసాదు లిట్టి ప్రాధాన్యము నొసంగం
బట్టియే యేర్పడెను.

ఆశృంగారము సహిత మొక్కవిధముగాఁ బోషింపఁబ
డిన సహృదయహృదయములకు విసువువెడవుమనోకో యని
ప్రయోగసూత్రజ్ఞుడగు మహాకవి ప్రథమాఙ్కమందుఁ బూ
ర్వరాగవిప్రలంభశృంగారమును (అనగా నాయకానాయకు
లకుఁ బ్రథమమందుఁ గలిగెడి యనురాగముయొక్క నూత
నావస్థ) బోషించి యంతట ద్వితీయాఙ్కమున నయ్యది యేస్మర్య
మాణ మధురమగు లాగునఁ బ్రయోగించె. పిదపఁ దృతీయా
ఙ్కమున సంభోగ శృంగారరసమయమయిన భావసామగ్రిని
వ్యక్తముఁ జేసె. చతుర్థాఙ్కమున రసిక హృదయముల సులభ
ముగఁ దన్మయముఁ జేయఁజాలు వాత్సల్యమును కణ్వమహర్షి
యందును శకుంతలయందును ఒకచో ననవేల? కణ్వాశ్రమ
మం దెల్లెడను సహజ శాంతిప్రసారమునకు సహిత మొఱపిడి
కలుగునట్లు వెల్లివిఱియఁజేయుచు తత్తాదృశమయి సీమాతిగా
మియగు సమ్మోహవాత్సల్య ప్రవాహమునకు సేతువై నిలిచి
శృంగారరసమే నాటకమందుఁ బ్రధాననాయికయగు శకుంతల
యొక్క పతిగృహయాత్రకు నిర్విఘ్నమొనఁగూర్చెనని వ్య
క్తపఱచి తనప్రధానరసపోషణమందలిజాగరూకతను వెల్లడించె.

పంచమాఙ్కమున, దైవానుకూల్యము లేక రసకార్య
ములకుఁ బ్రతిబంధ మొదవినను నాయికానాయకుల యంత

రంగముల స్నిగ్ధతను బలపఱచుచు తిరముగఁ భావప్రతిష్ఠ దొల గింప శక్యముకాదని దుష్యంతునియొక్కయు శకుంతలయొక్కయు సకలభాషణములయందు సూచించుచుఁ బ్రస్తుతమగు ప్రధానరసరాజమున కవిచ్ఛిత్తిని నెలకొల్పుకొనెను.

పఞ్చమాంకమునఁ దనకుఁ బలువిధముల నభీష్టమయినదియు మేఘసందేశ మహాకావ్యమహారాజ్యము నేకచ్ఛత్రముగా నేలుచున్నదియు నగు ప్రవాసవిప్రలంభశృంగారమును (నాయికానాయకులు దూరస్థులై పరస్పరవియోగములఁ దహతహపడుచుండుట) సర్వథాస్మరణకుఁ దెచ్చుచుండ శృంగారసారసర్వమును వివిధములగు పాత్రములముఖమునఁ బరిస్ఫురింప జేసెను.

సప్తమాఙ్కమునఁ బూర్వవర్ణితములగు బహువిధములైన శృంగారరసమందలి యవాంతరావస్థల కెల్లఁ బరమావధియునందగి ఫలభూతమయిన సంభోగశృంగారరససమగ్రితను సువిశుద్ధప్రణయరసభరితులగు నాయికానాయకుల యాకస్మికసమాగమమున నద్భుతరసముతోఁ గూడఁ బ్రదర్శింపఁబోవుచుండెను. అందుఁ జిత్రముగఁ బ్రప్రథమమున, శాస్త్రీయమగు సంతతివిచ్ఛేదదోషముఁ దలఁచుకొని పశ్చాత్తప్తుఁడగుచున్న దుష్యంతుని స్నిగ్ధహృదయమున ఔరసపుత్రుని గాఢాలింగము వలని సౌఖ్యము నొదవించె. ఇచ్చట కవిహృదయము గాధము. నిరపరాధయగు సతీమణి సౌశీల్యమందన్యథాభావముఁ గల్పించి పూర్వమొనరించిన శాస్త్రీయగాంధర్వవివాహముయొక్క

వృత్తాంతమును మఱపించిన మునిశాపప్రభూతమగు తమస్సు
నకును, దదనంతరమతివేలమయి పశ్చాత్తాపమిశ్రమయిన వియో
గవేదనానుభవమువలని కాలుష్యమునకును నిష్కృతిగాఁ
బావనమయి యగాధమగు పుత్రవాత్సల్యమను దివ్య
గంగాప్రవాహమునఁ గథానాయకుని హృదయము నొకపఱి
మనమహాకవి తీర్థమాడింపఁ దలఁచియుండును. పదంపడి నవి
శుద్ధప్రేమవల్లికలు మొలకలెత్తి యేకాకారముగఁ స్వ
యనురూపదంపతుల హృదయదేశమున గంగాయమునాసరస్వ
తులకుంబలె నవనవవాత్సల్యానుగతములైన యనురాగములకు
సంగమము ఘటిల్లఁజేయుచు నిపుణముగ నిర్వహణసంధియందుఁ
గథ నుపసంహరించెను. సత్యముగ నిట్టి సముచితరససంపాదన
ధోరణి యనితరసాధారణమయి యనన్యాదృశమైన యతిశయ
మున రాజిల్లుచున్నది.

ధ్వని

కావ్యకర్తలెల్లరు నొక్కొక్కవిధమున నొక్కొక్కరు
దమకబ్బముల కందము దేఱఁ బ్రయత్నించుచునేయుందురు.
కొందఱు శబ్దాలంకారములచేఁ గావ్యముల ఘనత నిల్పుకొం
దురు. కొందఱర్థాలంకారములఁ గుప్పి మెప్పని సాధింతురు. కొం
దఱు శబ్దశక్తిమూలధ్వనులు నింపి పద్యముల శోభ పోషిం
తురు. మఱికొందఱర్థశక్తిమూలములై యనురణనాత్మకము
లైన వస్త్వలంకారధ్వనులతోఁ గావ్యార్థమందలి యుదారతను
సమగ్రము సేతురు. ఈ విపులశిరోమణులగు మనమహాకవికాళి

దాసునివంటివారు కేవలమునసంలక్ష్యక్రమవ్యంగ్యసరణిని దృష్టి నిల్పి భావాధ్వములవిస్రబ్ధముగవిహరించుచుఁ బిపీలికాదిబ్రహ్మ పర్యంతముగల సకలప్రాణికోటుల హృదయరంగములయందు నుఁబరమేశ్వరకళావిలాసముగ సర్వకాలసర్వావస్థలయందును దేశపరిచ్ఛేదములేక యేకాకారముతోఁ దాండవము సల్పు చుండెడి యఖండ బ్రహ్మానందరససమూర్తియొక్క యవతారము లనందగిన నవరసములమహాసామ్రాజ్యమునం దగ్రాసనము నధివసించి యానందామృతధారాపానమత్తంబులయిన చిత్తంబుల పారవశ్యంబున నొకించుక ప్రణయగీతంబులొనర్చుచులోకంబును దన్మయత్వంబు నందించుచుందురు.

వ్యాసుని శకున్తలకును కాళిదాసునిశకున్తలకును జాల భేదము గన్పట్టెడిని. వ్యాసభట్టారకుఁడు తన పురాణముల యందెల్లయెడలను స్త్రీపురుషులకుఁ బ్రత్యేకము ధర్మానుష్ఠానతత్పరత్వమును బోధసేయఁదలఁచి స్త్రీపుంసపాత్రములయందుఁ జమత్కారముల జోక్యమేమియు లేకుండఁ గేవల ధర్మపరాయణతను మాత్రమే ప్రదర్శించి యౌచిత్యమును దలుచు సమర్థించుచుండును.

పురాణములు మిత్రసమ్మితములు. మిత్రుని సేమము గోరెడు బుద్ధిశాలి తన మాటవిని బాగుపడఁగల వినీతుఁడైన మిత్రునకే యొకటి రెండు పర్యాయములు చెప్పవలసిన మాటలు చెప్పి బాగుసేయనెంచును కాని విననివానికిఁ జెప్పఁ బోడుగదా. ఆరీతిగనే స్వయముగ జిజ్ఞాసువులై విననేర్చి

యున్న బుద్ధిమంతులకు మవిఘనము లుపదేశేయుమూల మున సత్ప్రవర్తన మొనరించుటకుం బ్రబోధించిగఁ జెప్పి హిత ముబోధించుచుఁ బురాణములు పాటువడుచుండును.

కాంతా సమ్మితములగు కావ్యములు మాత్రమే విన దివారికిసైత మభిరుచి గల్పించి యందములతో చందములతో హితబోధ చేయవలసినవై యున్నవి. అట్టిమేడఁ గాంతా సమ్మితములుగాని పురాణములలో వేదవ్యాసులవారు సత్ప్రవర్తనమును లోకమునకు బోధించునపుడు, ఏదను శృంగారములనో కలుపుచు రసవంతములగు సరసబోధలకు దిగవలసిన యావశ్యకత యుండదు. కావున మన శకుంతలను సైత మొక సాధ్విగను శ్రద్ధ భక్తి జ్ఞానము వైరాగ్యము మున్నగు సద్గుణములకాటపట్టైన కులాంగనా రత్నముగను గొంచెమించుమించుగ మునిపత్నులతో బోల్పఁదగియున్న శీలవతిగను బ్రదర్శించియుండెను. కాబట్టియే, గాంధర్వవివాహమైనపిదప దుష్యంతుఁడొకని తెంతకాలమాశ్రమమున నివసించి తనపురికేగినతర్వాతఁ దంజితగఁ జూచుకొనబడుచున్న కులపతియగు కణ్వునిచేత సుహృవసీయుచుండి సర్వకాలసర్వావస్థలయందును కణ్వునితో రాంగకణ్వునియంతగా మెలఁగి పనులుదీర్చుచు, అతిథి పూజాది సకలాశ్రమ ధర్మములందు నెఱతేఱినదై కణ్వునిచేఁ బుత్రికాసర్వ శేషముగ నిరూపింపఁబడుచు రాజసతామనవికారముల కగ్గముగాక నన్యాశిక్షణములయం దాఱితేఱి మహామునిసేవా రసాస్వాదమును జేసి వ్యాసశకున్తల

గురుకులమున శిక్షనందుచు గురుశుశ్రూషా రసాయనపాన పరవశుఁడై లోకము మఱచు నైష్ఠికబ్రహ్మచారివడుపున నుండెను.

ఆ పతిదేవత హృదయమునఁ దన మనోహరుని చెంతకే గవలెననెడి యౌత్సుక్యము కామోపబృంహితమై మహర్షివరేణ్యుని పాదసేవయందలి యభిరుచినిఁ గ్రిందు సేయుఁ గలిగినంతగ నుదయించియుండలేదు ఒకప్పుడైన స్వయముగఁగాని పరుల ముఖమునఁగాని అట్టి యుత్కంఠతను సూచించినట్లు లేదు. ఈరీతిగఁ దనకొడుకు పదిరెండేండ్ల ప్రాయమువాఁడగుదాక కణ్వాశ్రమముననే శకుంతల కాలముఁ గడుపుచుండెనట.

ఇచ్చట వ్యాసభట్టారకుని యాశయమేమి? ధర్మశ్రద్ధయందును లౌకిసద్గుణసంపత్తియందును గొదువ గలుగకుండఁ జారిత్రమునుఁ బోషించుకొనుటయే ఆయనకుఁ గావలసినపని. కాని భర్తమాటఁ దలంపక యింతకాలము పామరత్వముతోఁ దండ్రికడ దర్భకూర్చలుగట్టుచుఁ బ్రత్తి విడులు దీయుచుఁ గాలక్షేపము సేయుచున్న కతమున శకున్తల కనాగరకత్వము చేర్పఁబడినదగునని కాని, విదగ్ధత, రతిపారవశ్యము, కొమరిప్రాయఁపు గోనములుమున్నగునవి లేక శకున్తల సోమిదేవమ్మవంటిదగునని కాని వ్యాసమునీశునకు దిగులిసుమంతయుఁ గల్గలేదు.

కాళిదాసమహాకవికన్ననో అట్లుకాదు. ఈయన కాంతాసమ్మితములగు కావ్యముల నిర్మాణములో దిగి నాటకమును రచించుచుండెను ఇది వెనుకఁజెప్పఁబడిన పురాణశ్రవణార్హులగు సంస్కృతబుద్ధుల కేర్పడిన బోధపద్ధతికాదు. సుకుమారమతులకు అనగా రజోగుణమునకును వశులై చంచలములగు చిత్తవృత్తులతోఁ జమత్కారప్రియులై యుండువారికి యుక్తాయుక్తబోధమున కవకాశము గలుగుఁ గాత మని సర్వేశ్వరుఁడు చూపించినమార్గము. ఇట్టిరీతి పాత్రముల లోఁజిన్నెలును వన్నెలును గావలయును. లేనిచో జిజ్ఞాసువులకాని వారిచూపులనుఁ దమపైకి లాగికొనలేవు. సుళువుగా మందుదినక మారాముఁజేయు పిల్లవానికి బెల్లము మాటుపెట్టి యౌషధమునుఁ జొప్పించినట్లు, రుచిగల్పించి ధర్మసూత్రములు వీరి తలల కెక్కించవలసిన బాధ్యత కాంతాసమ్మితములగు కావ్యముల కున్నది. ఇందు ధర్మము ప్రధానముగఁ జెప్పఁబడి నట్లుండరాదు. ఏవో చమత్కారములు పలురకములుగ రసభావాది ప్రయుక్తములై గుణాలంకారాదివరిష్కృతములై కనపట్టు చుండవలెను. ఎటులైన సహజముగ ధర్మాభిరుచి లేక శ్రేయోమార్గపరాఙ్ముఖులగుచుండువారి కందములును చందములును చూపించి చెప్పీచెప్పనట్లు ప్రియముగా ధర్మము బోధించుచుండవలయును. కాంత తనయభీష్టము నిదమిత్థమని చెప్పకయే సూచనలతో ప్రియుని మనసు గఱిగించి సుళువుగ బనులెల్లఁ జేయించును. ఇట్టిపనికి

గ్రంథములయందుఁ బ్రధానముగ నేమి కావలెను? పండిత పామర సాధారణముగా సకలప్రజలకే కాక పిపీలికాది బ్రహ్మపర్యంతముగల సకల జీవకోటికిని దత్తదవసరములయం దంతరంగముల నార్ద్రములుగఁ జేసి యమందానందంబునం దోలలాడింపఁ జాలినదియు వాగ్రూపములయిన యంచెల మీఁదుగ విభావానుభావసంచారిభావనుయమై యొకరిహృదయమునుండి యొకరిహృదయములోనికిఁ బ్రాంగుచు సహృదయ హృదయసీమలలో వెల్లువలు పారుచుండునదియు నగు రసమునే చిప్పిలఁ జేయవలె.

అట్లు రసము చిప్పిలిననాఁడే గ్రంథరాజములు శ్రోతలనుఁ బాఠకులను విరివిగసంపాదించుకొనఁగలవు అప్పుడే సరస్వతి వినువారి కర్ణశష్కులికలలోఁ గుండఁ దిగి భావవీథులలోఁ బ్రవహింపఁ గలదు. అప్పుడే వాణీవిముఖులనైన దాసి యవిద్యానిద్రనుండి మేలుకొల్పఁ గలదు. అప్పుడే భాష శంఖధ్వనియై యజ్ఞానజాడ్యము తుప్పుదూలి పోవ ఘోషింప గలదు.

కావున కావ్యనాటకరచనాభిముఖులగు కవులెల్లరును యథాతథముగ రససిద్ధికై పాటుపడక తప్పదు. దానం జేసి పాత్రౌచిత్యములు చిన్నెలు వన్నెలు గలిగి యుండ వలయును.

అదికారణముగ మహాకవి శకుంతల రూపరేఖలను భావరేఖలతోఁగూర్చి వ్యాసుని ప్రదర్శనమునకు భిన్నముగ నుండునటుల మార్పఁజొచ్చెను.

ఈమహాకవి రసమయుఁడైనట్టియుఁ అందును శృంగార రసప్రధానమయినట్టి శ్రోత్రనాటకములచే ధర్మబోధసేయఁ బ్రయత్నించుచున్నవాఁడు. కాబట్టి పురాణమున దొరకిన శకున్తలయొక్క గుణసంపత్తిచే సంతోషించి యాలలనామణిని ఆపరమపావనురాలిని దననాటకమునఁ గథానాయికాస్థానమందుంచి యాసాధ్వీమణియొక్క వినీతత్వమును కలంకాముగ వనితలతనులతికల కసంభృతమజ్ఞానమయినట్టియుఁ బుష్పస్యాతిరిక్తమగు కామాస్త్రమునఁగాఁ దాను ముచ్చటపడుచుండునట్టియు సాధారణముగ నాగరికతగల యువతీరత్నములయందు మాత్రమే పొడకట్టుచుండునట్టియు మనోజ్ఞమగు రసభావబంధురత్వమును సహితము పొందుపఱిచి రసికజనస్పృహణీయమగు వైదగ్ధ్యకలాకలాపసంపత్తితోడను స్నిగ్ధతావిశేషముచేతను భూషితమైన యానాయిక నీయభిజ్ఞానశాకున్తల నాటకమందు దుష్యంతనిష్ఠమగు రసభావసంపత్తికాలంబన విభావముగ నొనరించి రసమునకుఁ గొదువ లేకుండ నాటక శోభకుఁ గళగల్గించెను.

ఇట్టి తనయుద్దేశము నెఱవేఱుటకే, కొమరునకుఁ బది రెండేండ్లప్రాయము వచ్చుదాక భర్త్రుసాన్నిధ్యమునుఁ గోరక ఋష్యాశ్రమమునందే శకుంతల గాలక్షేపము సేయుచుండెనను పురాణకథను మార్చి గర్భిణిగనుండి నప్పుడే శకుంతల నత్తవారింటి కంపుచుఁ బ్రణయిజన విరహదోధూయమానమానసమై కామాయత్తహృదయయగు శకుంతలను

దుర్వాసుని ప్రసంగముచే మనకుఁ జూపెను. చతుర్థాంకమునఁ బ్రదర్శింపఁబడిన నిర్వేలవాత్సల్యమును నిరుపమానస్నేహ హామును నిర్నిద్రభక్తిభావమును మించి ముందంజవేయుచున్న శృంగారరసస్థాయియగు రతిని భర్తృగృహప్రయాణోన్ముఖతచే వెల్లడియగుచున్న ప్రాణప్రియదర్శనోత్కంఠాపారవశ్యముచేఁ గడుఁగడుఁ బరిపుష్టిగ సూచించెను.

ఇవ్విధమున రసభావపరంపరలచేఁ గ్రిక్కిరిసి శోభిల్లుచున్న నాటకకథానాయికను ప్రియదర్శనలాలసను శృంగారమూర్తిగాఁ బతిపజ్జకుఁ బయనముచేసి "కంఠాశ్లేష ప్రణయిని జనే కింపున ర్దూరసంస్థే" అనెడి రసిక సంప్రదాయమునకు భంగము గల్గకుండ రసపతిపాత్రప్రకారమునుఁ గావ్యస్రష్టల కెల్లరకు నేర్పినవాడయ్యెను.

ఇట్టిభిన్నములగు గమనికలే వ్యాసకాళిదాసుల రచనలయందు శకుంతలాదుష్యంతుల వివాహసందర్భమునసైతముఁ గన్పట్టెడిని. వ్యాసుఁడు గాళిదాసునివలె వనజ్యోత్స్నమున్నగు లతామాలికలను బాలసహకారము మొదలగు తరుణతరువరనికరములను లతాశ్లేషభూషితములగు పాదపప్రకాండములను సృజించి యట్టిరమణీయారామమధ్యప్రదేశంబున భావపోషణసేయ నేర్చియున్న యనసూయాప్రియంవదలతోఁగూడ శకుంతలను దుష్యంతునకుఁ బ్రథమమునం జూపించియుండలేదు. మఱియును హావభావములును నర్మోక్తులును వ్యంగ్యధోరణులును శకుంతలయొక్క హృద

యరంగమునఁ గాని వేషభాషలయందుఁ గాని కాళిదాస కవివలె వ్యాసముని యుద్భవింపఁజేసి యుండలేదు. వ్యాసరచనయందు ప్రథమ దర్శనమందే శకుంతలాదుష్యంతు లిరువురును ఎదుటఁబడి మాటలాడుకొనిరి. దుష్యంతుడు మొదటఁ దనయభిప్రాయముఁ దెలిపెను. శకుంతల కులశీలాభిజాత్యాదులాలోచించి సమ్మతించి కణ్వుని రాక నిరీక్షించెదమనెను. వారియాజ్ఞ లేకుండ నేనేమి సేయుటకును స్వతంత్రురాలను గానని శాస్త్రయుక్తులతో ధర్మము నిర్ణయించి పలికెను. దుష్యంతుడు మఱికొన్ని ధర్మసూత్రములు బోధించి కణ్వునిపరోక్షమందయినను దమ గాంధర్వవివాహము శాస్త్రీయము కాకపోదని సిద్ధాంతముఁ జేసెను. అంతట ధర్మబద్ధురాలగు శకుంతల క్షత్రియుల కనింద్యమగు నవ్వివాహమున కియ్యకొనెను. పదంపడి తనతో వచ్చిన పురోహితుఁడు యాజ్ఞికుఁడుగా నగ్నిప్రతిష్ఠచేసి విధ్యుక్తముగా గాంధర్వవివాహవిధానముచే సంస్కృతులై వారిరువురు నయాశ్రమమునఁ గొంతకాలము దాంపత్యసౌఖ్యము లనుభవించుచుఁ గాలక్షేపముఁ జేసిరి. అంతఁబని గలిగి దుష్యంతుఁ డింటికేగవలసిన వాఁడయ్యెను. అంతఁబుత్రోత్పత్తియయ్యె. ఆతఁడింటికిఁ జేరి రాచఱికపు రాచరికపు రాజసము చేత మునికన్యను బత్నిగా నేలవలసి వచ్చునని యామెను రక్షించుకొనుటనే మానుకొనెను.

ఇట్టి యథార్థస్థితిలోఁ గాళిదాసుఁ డెన్ని చిత్రములు పన్నెనో చూడుఁడు. ఒక తేఁదోటయు దానియందుఁ జెలులతోఁగూడి శకుంతల ముద్దులొలుకు గున్నపాదపములకు నీరొనగుచుంటయుఁ దత్కాలమున దుష్యంతుఁడు సన్నిహితుఁడగుటయుఁ దద్రసోచితములుగ సాకూతశృంగారచేష్టలును నర్మభాషణములును వ్యంగ్యసల్లాపములును జరుగుటయు ననునిట్టివెన్నో వింతలు గల్పించెను. ఇట్టి సొగసులు భారతమందీసందర్భమునఁ గలవా?

మీఁగడ తరకలు.

(కాళిదాసః కవిశ్రేష్ఠః.)

ఇతః ప్రత్యాదేశా త్స్వజన మనుగంతుం వ్యవసితా
ముహు స్తిష్ఠే త్యుచ్చై ర్వదతి గురుశిష్యే గురుసమే;
పునర్దృష్టిం బాష్పప్రసరకలుషా మర్పితవతీ
మయి క్రూరే యత్త త్సవిషమివ శల్యం దహతి మామ్.

ఈశ్లోకమున మహాకవిగారి భావపోషణానైపుణి కన్పట్టెడిని. దుష్యంతునియందు శకుంతలావియోగజన్యమైన శోకమును సాధించుచున్నాఁడు. ఏది స్మృతికి వచ్చుటచేత ఈశ్లోకము అపారమగునో అట్టిదానిని దుష్యంతుని స్మృతిపథమునఁ బెట్టవలెను. తాను త్యజించి వెళ్ళఁగొట్టినప్పుడు శకుంతల

కణ్వశిష్యులతోడను, గౌతమితోడను పోఁబోయినది. కణ్వుని తర్వాత కణ్వునంతవాఁ డాశిష్యుఁడు, “నిలు” అని యదల్చి నాఁడు. అప్పు డామె మరలఁ గన్నీరు గార్చుచుఁ దన్నుఁ జూచినదఁట. ఈపరిస్థితిలో శకుంతల యీచేష్ట విషముతోఁ గూడిన బాణాగ్రమువలె బాధించుటయు దబ్బురము కన్పట్టక పోఁగా, దుష్యంతుని దుఃఖము పరిమితి లేనిదని మనమనస్సులకుఁ దోఁచుచున్నది. ఇట్లు శోకపోషకమైన చేష్ట కవికిఁ దోఁచుటయే మహాకవి లక్షణము.

పాతుం న ప్రథమం వ్యవస్యతి జలం
యుష్మా స్వపీతేషు యా
నాదత్తే ప్రియమండనాపి భవతాం
స్నేహేన యా పల్లవమ్;
ఆద్యే వః కుసుమప్రసూతిసమయే
యస్యా భవ త్యుత్సవః
సేయం యాతి శకున్తలా పతిగృహం
సర్వై రనుజ్ఞాయతామ్.

ఈశ్లోకములోఁ గణ్వునియందు శోకమును శకుంతలా వియోగముచే సాధించుచున్నాఁడు. శకుంతలమీఁది వాత్సల్యమీశోకమునకు హేతువు. ఆవాత్సల్య మెక్కువగుటకు శకుంతల ప్రేమించెడి వస్తువులును, ఆమె ప్రేమాతిశయమును సూచించు చెయ్వులును కణ్వుని స్మృతికి దాకవలెను. అం దెట్టిచేఁతలు ఆఁడుపిల్లలకు సహజములై, సౌశీల్యసూచకములై, తల్లి

దంద్రులకుఁ గూఁతుల నత్తవారింటికిఁ బంపునప్పుడు స్మృతికి వచ్చి శోకమును బెంచునో, ఎవ్వి యాశ్రమవాసుల కుచితములో, అవి కాళిదాసమహాకవిగారికిఁ దోఁచుటయే రసభావపోషణచాతుర్యమును దెల్పుచున్నది.

ఔత్సుక్యమాత్ర మవసాయయతి ప్రతిష్ఠా
క్లిశ్నాతి లబ్ధపరిపాలనవృత్తి రేవమ్;
నాతిశ్రమాపనయనాయ నచ శ్రమాయ
రాజ్యం స్వహస్త ధృతదణ్డమి వాతపత్రమ్.

ఇట్టి శ్లోములలో మానవప్రకృతి పరిశోధన నైపుణ్యము కవియందుఁ గన్పట్టుచున్నది గొప్పగొప్ప పదవులను నరులు గోరుదురు. అవి లభించిన పిమ్మట వారికి పనిలేనివారికుండెడి నిశ్చింత యుండదు అయినను మానవుఁ డాపదవిని వదలవేఁడు. అప్పు డానరుఁ డెద్దానిఁ జూచికొని యానందపడుచున్నాఁడు ? గొప్పను ఆపదవియందున్నఁ దన్ను గౌరవించు జను లుందురు. వారిమెప్పే యీతని పురుషార్థము. అట్టి లోకులలోఁ బేరుప్రతిష్ఠలు గలిగియుంటయుందే ఆతని హృదయము రమించుచుండును. ఇట్టి స్వభావమును ,,ఔత్సుక్యమాత్ర మవసాయయతి ప్రతిష్ఠా,, అనుమాటచే మన కర్థమునఁ జూపినట్లు మహాకవి చూపుచున్నాఁడు.

శుశ్రూషస్వ గురూన్ కురు ప్రియసఖీ
వృత్తిం సపత్నీజనే
భర్తు ర్విప్రకృతాఽపి రోషణతయా

మాస్మ ప్రతీపం గమః;
భూయిష్ఠం భవ దక్షిణా పరిజనే
భాగ్యే ష్వనుత్సేకినీ
యాన్త్యేవం గృహిణీపదం యువతయో
వామాః కుల స్యాధయః.

ఇచ్చట భరతఖండములోని చిరకాలసంప్రదాయాగతమైన సాధ్వీమణుల శీలము నచ్చొత్తినాఁడు. లోకాతీతమైన సౌశీల్యమే వనితల కిక్కడ నుపదేశింపఁబడినది, "భర్తుర్విప్రకృతా౽పి రోషణతయా మాస్మప్రతీపంగమః" అను కణ్వోపదేశమును కోపము వచ్చినప్పుడు శకుంతలయే పాటింపలేకపోయినది. "అనార్య! ఆత్మనో హృదయానుమానేన పశ్యసి. క ఇదానీ మన్యోధర్మకంచుక ప్రవేశిన స్తృణచ్ఛన్నకూపోపమ స్యానుకృతిం ప్రతిపత్స్యతే" అని భర్తను నిరాకరించి మాటాడుచున్నది. ఎల్లప్పుడు నెల్ల వనితలు నాచరింపలేకపోయినను లక్ష్యభూతమై యస్ఖలితధర్మస్వరూపము నిరూపింపఁబడియుండుట ముఖ్యమని కవి యాశయము. చివరకు హేమకూటగిరిమీఁదఁ దన్నుఁ గాంచి పశ్చాత్తాపమందు భర్తతో శకుంతల "నూనం మమ సుచరిత ప్రతిబంధకం పురాకృతం తేషు దివసేషు పరిణామాభిముఖ మాసీత్. యేన సానుక్రోశో౽ప్యార్యపుత్రో మయి తథావిధసంవృత్తః." అనినది. పతి తప్పుగూడఁ దప్పుగాఁదోఁపని పతివ్రతాసౌశీల్యపరమావధి యిపుడు శకుంతల తపఃపరిపక్వమానసమునఁ గన్పట్టుచున్నవి. ఇది సీతలో సర్వదా కన్పట్టు.

అస్మాన్ సాధువిచింత్య సంయమధనా
నుచ్చైః కులం చాత్మనః
త్వయ్యస్యాః కథ మప్యబాంధవకృతాం
స్నేహప్రవృత్తిం చ తామ్;
సామాన్యప్రతిపత్తిపూర్వక మియం
దారేషు దృశ్యా త్వయా
భాగ్యాయత్త మతఃపరం నఖలు ర
ద్వాచ్యం వధూబంధుభిః.

ఈశ్లోకమువ వస్తుధ్వనుల వెదఁజల్లుచు మహాకవిత్వ
మును గాళిదాసుఁడు చూపించుచున్నాఁడు. ‘సంయమధనుల
మైన మమ్ముల నాలోచించి- అనినప్పు డెన్నియైనధ్వనులుఁ రా
వచ్చును.

౧. శాపాయుధులమైన మాయాశ్రమమునందలి కన్య
ను మాయాజ్ఞలేక వరించితివి. ఇప్పుడు పిల్లను పంపుచున్నా
ము. మమా సౌశీల్యమును నీ వెట్లు గ్రహింపఁగలవో !

ఇట్లే ‘‘అబాంధవకృతాం,, అనునప్పుడును అర్థశక్తిమూ
లధ్వనులై యనేకార్థములును, పెక్కుభావములును దోఁచె
డిని. ‘‘సామాన్యప్రతిపత్తి,, అనునప్పుడు శబ్దశక్తిమూలధ్వని
మర్యాదతో సభంగశ్లేషరూపమైరచన యర్థతతిని వ్యక్తపటి
చెడిని.

సరసిజ మనువిద్ధం శైవ నాపి రమ్యం
మలినమపి హిమాంశో ర్లక్ష్మలక్ష్మీం తనోతి,

ఇయ మధికమనోజ్ఞా వల్కలేనాపి తన్వీ
కిమివహి మధురాణాం మండనం నాకృతీనామ్.
అనాఘ్రాతం పుష్పం కిసలయ మలూనం కలరుహై
రనావిద్ధం రత్నం మధు నవ మనాస్వాదిత రసమ్,
అఖణ్డం పుణ్యానాం ఫలమివ హి తద్రూప మనఘం
నజానే భోక్తారం కమిహ సముపస్థాస్యతి విధిః.
ఇదం కిలావ్యాజమనోహరం వపు
స్తపఃక్షమం సాధయితుం య ఇచ్ఛతి,
ధ్రువం సనీలోత్పలపత్రధారయా
సమిల్లతాం ఛ్చేత్తు మృషి ర్వ్యవస్యతి.

ఇట్టిచోటులఁ గాళిదాసుని యుపమాకల్పనాచాతుర్య మొప్పు.

మృచ్ఛకటికము నామౌచిత్యము.

ప్రకరణ మను పేరుగల యీరూపకమున(గవిపుష్కల ముగ శృంగారరసమును సాధింప(దల(చి నా(డు. నాయి కానాయకుల యందలి రతియొక్క యుత్కృష్టతచేతనే శృం గారరసము సిద్ధించును.

ఆరతి కులాఙ్గనలునున్నగువారియందు తల్లిదండ్రులు మొదలగువారి నిర్బంధముల నపేక్షింపనిదై సామాన్యలయందు ధనలిప్సతో సంబంధింపనిదై యుండవలెను. దానికి సౌభాగ్య మే కారణమై యొప్పవలెను. సౌభాగ్యమన నాయికయందు నాయకహృదయంగమత్వమును నాయకుని యందు నాయికా హృదయంగమత్వమునై యున్నది. మఱియు స్వయముగ జనించిన పరిణయమహిమచే నెలకొల్ప(బడి పారవశ్యము గలిగించెడి యాస్థాయికి గుణసంపదయే యుద్దీపన విభావము కావలెను అట్టిస్థాయిభావమే సత్కావ్యదర్పణమునం బ్రతిఫలి తమగుచు సహృదయహృదయముల నావర్జన సేయ(గలిగి రస సిద్ధి యందు సమృద్ధిగ నుపకరణమగుచున్నది. ఇదిరసవిదు లగు సత్కవులకు స్వారసికమైన మతము.

కాళిదాసుమహాకవి.

,,అస్మాన్ సాధువిచింత్య సంయమధనా, నుచ్చైః

కులంచాత్మనః

త్వయ్యస్యాః కథమప్యబాంధవకృతాం, స్నేహప్రవృ
త్తించతాం
సామాన్యప్రతిపత్తి పూర్వకమియందా రేషుదృశ్యాత్వయా
భాగ్యా యత్త్వమతః పరంన ఖలుతద్వాచ్యం వధూబంధుభిః"
అను శ్లోకమున ‹అబాంధ వకృతాం, అనెడి పదము
చేత నీభావము నే సహృదయుల యెదుట నర్పించెను.

ఇక్కడ వసంత సేన యెట్టిది? కులమువలన సామాన్య
నాయిక. వేశ్యల వాడలలోఁ బుట్టిన వనితల కెల్ల సాజమైన
ధనలిప్స యీ వెలవెలఁదికి లేదని యూహించుట కవకాశ
ముండదు కదా. ఇది గాక ‹‹విటుల పాలిటి యమదూత
వేశ్యమాత,, అని యొక కవిచే వర్ణింపఁ బడినట్లు ధనాంగన
లకుఁ బెద్దపులి వలె తల్లియొకతె వెన్నుగాచుకొనియుండి తన
ధనార్జనముసకే కూతునుపయోగించు కొనుచుండును,

అట్టి వసంత సేన చారుదత్తుని గుణములచేత నావర్జింప
బడి చారుదత్తునందను రాగిల్లె. అప్పుడు చారుదత్తుఁడెట్టిదశలో
నున్నాడు? దురదృష్ట పరిపాకము చేతను సహజౌదార్యము
చేతను ధనహీనుఁడై యున్నాడు. అట్టి వాని యందు వసం
త సేనకు దృఢముగఁ బ్రణయము నిలుచుట చారుదత్తుని
సుభగత్వముతోఁ బాటు వసంత సేనయొక్క యుదార ప్రకృతిని
రసికతను వెల్లడించెడిని, ఆ ప్రణయ ప్రతిష్ఠయే శృంగారరస
సిద్ధికిఁ జాలినంత రతిపరిపుష్టిని సమగ్రము గ సమకూర్చు
చున్నది.

వసంతసేన యొక్క యీ గుణానురక్తత్వమును దొడ్డ ప్రకృతిని సూచించుటకే రోహసేనుని మట్టి బండి ప్రసంగము తేఁబడినది. చూడుఁడు. చారుదత్తుని కొడుకు రోహసేనుఁడు తండ్రిదారిద్ర్యమునం జేసి మట్టి బండితో నాడు కొనుచుండెను. అది చూచి వసంతసేన సహింపలేక తనమహౌదార్యమునకు లక్షణముగ నిజహేమాభరణముల నెల్ల నాబాలుని మట్టి బండినిండనుంచి యింటికంపెను చారుదత్తునితో స్నేహము గోరుచున్నది గాన నామె స్నిగ్ధహృదయము చారుదత్తతనూజుని దరిద్రతకోర్వ లేక పోయెను.

పొరుగు పిల్లలాడు కొనుచుండినట్లే చారుదత్తపుత్రుడును గ్రీడించు గాక హీనముగ నేల యుండవలెననెడి పక్షపాతము వసన్తసేనకాభరణలోభము కన్న వేయి మడుంగులుంగ నుత్పన్నమైనది. దీనికి మూలమేమి! చారుదత్తుని యందలి స్నేహమే అట్టిస్నేహము సర్వసామాన్య నాయికలకువలె ధనలోభమునకు సంబంధించినది కాదు దీనం జేసియే వసంతసేనను గుణానురక్తనుగాఁ బ్రదర్శించి విశుద్ధప్రణయమయమగు శృంగారమును సాధింపఁ దలఁచుకొనిన కవియాశయము నెఱవేఱుచున్నది.

సర్వస్నేహములను మించినది వాత్సల్యమని బాణమహాకవిచెప్పెను. అట్టివాత్సల్యము నీకవిచారుదత్తసుతునిజూచినప్పుడు వసన్తసేనయందుఁ జూపించెను. ఇది ప్రకరణనాయికయగు వసన్తసేనయార్ద్రహృదయతనుచాటుచున్నది. అదియే

సువిశుద్ధ ప్రణయ రసభరితమగు రూపకశృంగారమున కవలం
బమైన వసన్తసేనానురాగమును నిష్కల్మషముగఁ దెల్పుచు
సామాన్య ప్రధాన నాయిక గావచ్చునా? యను సంశయ
మును నివారించుచున్నది.

కాన రూపకముల కెల్లఁ బ్రాణమనఁదగిన రసమున
కీ ప్రకరణమునం దీ రోహసేన ప్రసంగము వసంతసేనయొక్క
సముచితానురాగ పరిపక్వ భావమును నివేదించుచు- బ్రధా
నమగుచున్నది. అట్టి ప్రసంగమున ముఖ్యమైనది మృచ్ఛ
కటిక [మట్టిబండి] దానినే ప్రకరణము యొక్క పేరులోనతు
కుట శూద్రక కవియొక్క రసపక్షపాతమును స్థిరపఱుచు
చున్నది. ఇది కవికుండవలసిన యౌచిత్యానుసంధానసామగ్రి.

ఇదిగాక పేరుచేతనే ప్రబంధమందలి కథాసారము
నెల్ల సమగ్రముగఁ దెల్పవలె ననునదియు నొక యాచారము
కవిసత్తములలోఁ గన్పట్టెడిని అభిజ్ఞానశాకుంతలము ముద్రా
రాక్షసము మున్నగుపేరు లిట్టివే రోహసేనుఁ డాటకుపయో
గించుకొనెడి యీ మట్టిబండికూడ చారుదత్తుని గొప్పదారిద్ర్య
యమును దానికారణములతోఁగూడ ప్రకటించు చున్నది.
ఇందలి భూతకథ యంతయు నాతని దారిద్ర్యమునకుఁ గారణ
ములైన మహౌదార్యము యొక్కయు నితర దైవిక కారణ
ములయొక్కయు బహువిధప్రస్తావనలను బహుపాత్రముల
ముఖమునఁ బ్రదర్శించుట చేతనే నిండియున్నది. దీనంజేసి
"మృచ్ఛకటికము" అను నీనామ మీ ప్రకరణమునం దశేష

కథావిశేషబోధక మనుచున్నాను. మఱియు నీ మట్టిబండి
ప్రసంగమే చారుదత్త వసంతసేనల ప్రణయబంధమును దెల్పు
నుగాన, సొమ్ములమీది లోభమునఁ జారుదత్తుఁడే వసన్త
సేనను జంపివేసెనని చారుదత్తునిమీద మోపఁబడిన నేరమునకు
గారణమగుచున్నది. మైత్రేయుని చంకలోనుండి పడిన
సొమ్ముల ప్రస్తావన చారుదత్తుఁడు దండ్యుఁడుగా నిరూపింపఁ
బడుటకు ముఖ్యహేతువు. దాని కిది యొక కారణము. మట్టి
బండి ప్రసంగముచే సూచితమగు వసంతసేన యౌదార్య
మునకొక ఫలమైన శ్రమణక సాహాయ్యముచే నాయికా నా
యకులు రక్షితు లగుచున్నారు.

ఇట్టి మహాత్ములు కొందఱుజ్జయనీపురమున నుండుటం
జేసియే వీరియండ నుండు సాధువుల సాయమున సుమతి
యార్యకుఁడు రాజయ్యెను దానివలననే సంపూర్ణాధికారము
చారుదత్తునకు సంక్రమించెనని ప్రసక్తానుప్రసక్త పరంపరచే
నాటకమే సర్వప్రబంధార్థ బోధకమయ్యెడి.

హర్ష నైషధము - శృంగార నైషధము.

సంస్కృతమున నైషధశృంగారకావ్యప్రబంధము కవికులాదృష్టాధ్వపాంథుం డొనరించినది. దాని నశేషమనీషి హృదయంగమంబుగా శబ్దం బనుసరించియు, నభిప్రాయంబు గుఱించియు, భావం బుపలక్షించియు' రసంబు పోషించియు, నలంకారంబు భూషించియు, నౌచిత్యం బాదరించియు, ననౌచిత్యంబు పరిహరించియు, మాతృకానుసారంబున భాషానైషధకావ్యంబుగ మార్చినవాఁడు కవిసార్వభౌముఁడు. ఇట్లుద్ధతులైన మహాకవు లిరువురొక్క యితివృత్తమునం దమ వాణీవిలాసములం బ్రసరింపఁజేయు నెడ నొక్కొక్కఁ డొక్కొక్కచో నొక్కొక్కని మించిపోవుచుండుట తటస్థింపక మానదు.

కావుననే యౌచిత్యం బాదరించెదనని ప్రతినవట్టిన వాఁడయ్యు శ్రీనాథుం డొక్కొక్కచో మాతృకలోని యౌచితిని దన తెనుఁగులోనికిఁ దీసికొనిరాలేక పోవుచున్నాఁడు. ఒక్కొక్కచో మాతృకలోని రసమును బోషింపలేకపోవుట యే కాదు, తద్రససిద్ధిని దా నందఁజాలక నుడివడుచున్నాఁడు.

కొన్నియెడలఁ దన చిన్నారి పొన్నారి నుడికారములలోఁ జేర్చి క్రొత్త భావములతోఁ గూర్చి నూతనౌచిత్యముల నమర్చి యసదృశ రసప్రవాహములం దేల్చి మాతృకలోని

వస్తువును నిస్తులముగ వర్ణించుచున్నాఁడు. ఇది, ప్రతిపద్యము విమర్శించి శ్రీనాథప్రతిజ్ఞ యను పేరున గ్రంథము వ్రాయఁదగి యున్నది. ప్రస్తుతము నాకన్గొనిన కొన్ని యంశములను సహృదయులకు నివేదించి గుణమున్న గ్రహింప వేఁడెద.

శ్రీహర్షుని యధృష్యత.

శ్లో. వాసఃపరం నేత్రమహం న నేత్రం కిమునిత్యమాలింగయ
తన్మయాఽపి, ఉరోనితంబోరు కురు ప్రసాద మితీవ
సా తత్పదయోః పపాత. ౭-౮

ఉ. నేత్రము నేను, జీరయును నేత్రము; చీరకు నాశ్రయింపఁగా
పాత్రతగల్గె నాకు నిటఁ బాత్రత లేదని నామసామ్యమై
చిత్రకతంబునన్ బలిమిఁ జేకొనినట్టులు రాజుదృష్టి యా
క్షత్రియకన్య చారుకటి చక్రము నూరుయుగంబు
దూకొనెన్.—౩-౧౫౭

ఇట మాతృకానుసరణము లేదు. రసౌచిత్యాదులేవైన సంపాదింపఁ బడినవాని లేదు. చూపుపాదములమీదఁ బడుటకు హేతువు ఉత్ప్రేక్షింపఁబడుచున్నది కావున యాచకత్వసంభావనయే నలదృష్టికుచితము 'ప్రసాదంకురు' అనుట యాచ్ఞకు సంబంధించినది ఆంధ్రీకర్త ప్రాభవమునే నలదృష్టికీఁకుదలఁచి పాదపతనమును దొఱఁగినాడనిన ''పాత్రతగల్గె, పాత్రతలేదు'' అనుమాటలు ప్రతిగ్రహార్హతను దెల్పునవి. ప్రాభవమునకు సముచితములు కావు. క్షత్రియకన్య యగు

టయు ముట్టడింపఁ బనుట కే కాక యాచ్యతకును మిగుల నను
గుణమే.

"యాచ్ఞామోఘా వరమధిగుణే"

కాన యిప్పట్టున శ్రీహర్షుని పోకడయే మించియున్నది.

శ్లో. అస్యాం వపుర్వ్యూహవిధానవిద్యాం
కిం ద్యోతయామాన నవాంస కామః,
ప్రత్యంగసంగస్ఫుటలబ్ధభూమా
లావణ్యసీమా యది వా ముపాస్తే.

—౭-౧౨

క. వితత ప్రతిప్రతీకా
ద్భుత రూపవిలాస విభవభూషితయగు నీ
రతిబోటి తేటపఱుచుఁ
జతురానన హస్తశిల్ప చాతుర్యంబున్.

—౩-౧౫౮

ఈ తెలుఁగున మాతృక చాలమారినది. మాతృకలోని చమత్కారము రాలేదు. ఈనిర్మాణమునకుఁ గర్త మన్మథుఁడగుటయే సమంజసము. రతి బోటియైననేమి? యెవరైననేమి? లావణ్యసీమ యుపాసన చేయుచున్న దన సంశమును దొలఁగించుటచే శ్లోకములోని జీవకళ యెగిరిపోయినది. మూలమున సీమపదము సర్వోత్కృష్టలావణ్యమును గనఁబఱచుచున్నది. ఉపాసకునియాత్మ యుపాస్యాధీనమైనట్లు లావణ్యసారమెల్ల దమయంతి కధీనమైయుండె ననుటాదిగ బహుముఖ

ములఁ బరిసరించు లక్షణామూలధ్వని ప్రపంచపరిష్కారము లేకున్నఁ గావ్యమెట్లగును?

శ్లో. తరఙ్గిణీ భూమిభృతః ప్రభూతా
  జనామి శృఙ్గారరసస్య సేయమ్;
  రావణ్యపూరోఽజని యౌవనేన
  యస్యాం తథోచ్చైస్తనతాఘనేన.

—౭-౧౧.

తే. యౌవనాంభోధరోద్భూతహావభావ
  వారిధారాఽభిపూర్ణశృంగారతటిని
  యబ్జభవసృష్టివిద్యారహస్యభూమి
  సకలలావణ్యసీమ యీసీరజాక్షి. ౩-౧౫౫.

శబ్దార్థశ్లేషమయమైన యీ మాతృకకు దెనుఁగుసేఁత దుష్కరము. కవిసార్వభౌముఁడు యత్నించిన సాధ్యమయ్యెడిదేమో! భూమిభృత్పదము దొఱఁగి యబ్జభవసృష్టిని బెట్టుట మాతృకానుసరణలక్షణము గాదు. "ఉచ్చైస్తనతాఘనేన" అను నాయపుఁబట్టుల నుజ్జగింపవలసినప్పుడు భాషాంతరీకరణము మానుటే యుక్తమనుకొనువారు నుందురు.

శ్లో. ఆఘూర్ణితం పక్ష్మల మక్షిపద్మం
  ప్రాంతద్యుతి శ్వైత్యజితామృతాంశు;
  అస్యా ఇవాస్యా శ్చలదింద్రనీల
  గోలామలశ్యామలతాం తారమ్. —౭-౨౯

హర్షనైషధము-శృంగారనైషధము.

౪. చలచంద్రనీలగోళా
మలకోమలతారతారమండలములు వ
త్సలములు ప్రాంశు శ్వేతం
బులు చపలములౌర! మెఱుఁగుఁబోఁడినయ
[నముల్. —౩-౧౬౪.

నేత్రములకుఁ బద్మసామ్యమును భావించి పద్మములకు శత్రుజయమువలన గొప్ప చెప్పఁదగినట్లు కన్నులకును జంద్రజయమువలన గొప్ప చెప్పఁదగునని చమత్కరించి, కనుఁగొనల తెలుపును శ్రీహర్షకవి వర్ణించె. ప్రాంతద్యుతిచేతనే జయించెనని యుపమేయము గొప్పను బలపఱిచెను. ఇది యెల్లవిడచి 'ప్రాంశుశ్వేతద్యుతి' యనుపాఠ మాదరించి శ్రీనాథకవి తెచ్చినబాగు కన్పట్టదు.

శ్రీనాథుని స్వతంత్రత.

శ్లో. అంతఃపురాంత స్సవిలోక్య బాలాం
కాంచి త్సమాలబ్ధు మసంవృతోరుమ్;
నిమీలితాక్షః పరయా భ్రమన్త్యా
సంఘట్ట మాసాద్య చమచ్చకార. —౬-౧౩.

చ. ప్రిదిలిననీవిఁ గేల సవరించు తలోదరి నొర్తుఁ గాంచి, లోఁ
గదిరినపాపభీతి బడిఁ గన్నులుమోడ్చ నొకళ్ళొకళ్లకై
యెదురుగవచ్చివచ్చి యొకయిద్దఱుముద్దియలొత్తి రవ్విభున్
మదగజరాజకుంభముల మచ్చరికించు కుచద్వయంబులన్.
—౩-౮౬.

నలుగు పెట్టుకొనుటకుఁ జీరవిడిచిన స్త్రీ శ్రీహర్షునికి గోచరించినది. శృఙ్గారనైషధకర్తకో వదలినపోకముడిని గేల సవరించుకొను విలాసిని గన్పట్టినది. నలుఁడు కనులుమూసికొనినప్పుడొకతె యచ్చటఁదిరుగుచు నతని నొరసికొనెనని శ్రీహర్షకవి భావించెను. శృఙ్గారనైషధకవి కాశృఙ్గారము చాలలేదు. ఇరువురు జవ్వను లెదురుగవచ్చుటంజేసి వారిద్దఱి కుచకుంభముల సంఘట్టనయను మహాసౌభాగ్యము నలునకు లభించినదని మురిసికొనుచున్నాఁడు. ఇం దాంధ్రీకర్త రసికత యభినందపాత్రము కాదా?

అంతఃపురే విస్మృతవాగురోఽపి
బాలావలీనాం వలితైర్గుణౌఘైః;
న కాలసారం హరిణాం తదక్ష్ణో-
ర్ద్వయం ప్రభుర్బద్ధు మభూన్మనోభూః. — ౬-౧౯

ఇరులు గెలిచిన యంతఃపురేందుముఖుల
కురులు మరుఁడను వేఁటకాఁడురులు సేసి
మరులుగొలువంగ లేఁడయ్యె మనుజవిభుని
సరులు లేని దృక్ఖంజనశాబకముల. ౩-౯౦.

ఇందు నలుని కన్దోయిని హరిణముగా శ్రీహర్షమహాకవి భావించెను. శ్రీనాథమహాకవి నలునిదృక్కులను కాటుకపిట్టలతోఁ బోల్చినాఁడు. దృక్కులకు హరిణసామ్యము కన్నఁ గాటుకపిట్టలపోలికయే మిగులఁదగునని తోఁచెడిని. ఇదిగాక సంస్కృతమున నారికేళపాకముననున్న శ్లోకమును ద్రాక్షాపాకరమ్యముగఁ దెలుఁగుసేసినాఁడు కవిసార్వభౌముఁడు.

ఏతం నలం తం దమయన్తి! పశ్య
త్యజార్త్తిమిత్యాలికులప్రబోధాన్;
శ్రుత్వా స నారీకరవర్తిసారీ
ముఖాత్స్వమాశఙ్కత యత్ర దృష్టమ్, — ౯-౧౫౦

ఉ. వీఁడె నలుండు విశ్వపృథివీవలయైకవిభుండు వచ్చుచు
న్నాఁడని భీమభూమిపతి నందన నూఱడిలంగఁబల్కఁ బూఁ
బోఁడులమాట నేర్చికొని ప్రోది శుకాంగన యట్లు పల్కినన్
జేఁడిది నన్ను నేక్రియ నెఱింగెనొకో యని యెంచె నాత్మ
లో౯ — ౩-౧౧౪

మూలములోని శారికను శుకాఙ్గనగా మార్చుటయే కాక శంకనుగూడ శృంగారకవి మార్చివేసినాఁడు. నన్ని దికనుగొనెనా? యేమియని దేవరహస్యము చెప్పుటను గూర్చి నయుగాహ గలిగిన దన్నచో; దేవతల మహిమయెడ నలునకు సంశయము న్నట్లగును. అది యమ్మహాపురుషున కుచితము కాదని యెంచి కాఁబోలు శ్రీనాథమహాకవి "నన్నిది యెట్లు తెలిసికొనెనో!" అని విస్మయమందినట్లు నలునిఁ జూపుచు న్నాఁడు. అమోఘమైన దేవతల వరమట్లుండ దీనికి నేనెట్లు కనఁబడితినో యను విస్మయము నలుని పరిజ్ఞాతృత్వముతోడి యుల్లాసవిలాసములను దెలుపుచున్నది.

అంబాం ప్రణత్యోపనతా నతాఙ్గీ
నలేన భైమీ పథి యాగమాన,

నభ్రాంతిభైమీషు న కాంవ్యవిక్త
సా తంచ నాదృశ్యతయా దదర్శ. —౬-౭౪

ఉ. ఎంతయు దాయనేగియు మహీశుఁ డెఱుంగఁగ నేరఁ
డమె వి
భ్రాంతి విదర్భరాడ్మహిత పఙ్క్తులలోన మృగాక్షినప్పు;
డ య్యంతి యెఱుంగ దయ్యె దిగధీశచతుష్టయదత్తశాంబరీ
ధ్వాంతనిగూఢుఁడై న వను ధాధవునిం నికటస్థలంబునన్.
—౩-౧౧౧

ఇం దదృశ్యుఁ డనుమాటకు "దిగధీశ చతుష్టయ దత్త శాంబరీ ధ్వాంతనిగూఢుఁడు" అని పెంపుఁజేయుట "నలప్ర ణాళీమిళదంబుజాక్షీ సంవాద పీయూష పిపాసవః" అను సంస్కృతము నాంధ్రీకరించు పట్టునఁగల "నలనాలీకమృణాళనాళలతి కానవ్యప్రణాళీమిళ, ల్లలనాలాపక థానుధానుభవ లీలాలోలచేతస్కులై" అను రమణీయవిస్తరీకరణమును స్మరణము నకు దెచ్చెడిని.

శ్లో. లిపి ర్న దైవీ సుపఠా భువీతి
తుభ్యం మయి ప్రేరితవాచకస్య,
ఇన్ద్రస్య దూత్యాం రచయ ప్రసాదం
విజ్ఞాపయన్త్యా మవధానదానైః.

ఇది దేవేంద్రుని దూతి యింద్రసందేశమును దమయంతికి విన్నవించు సందర్భము. దీనిప్రారంభ మిట్లుండుట శ్రీనాథున కిష్టముగా లేదు.

,,సీ. అవధారు దేవి! దివ్యకిరీటకోటిసం
ఘానితవికచమందారదామ
సందోహమకరంద బిందుధారాధౌత
సందీప్తచరణారవిందుఁడైన
సంక్రందనుండు నాస్వామి నన్నాయిందుని
గారాబుసంచారిగా నెఱుంగు.''

అని సందేశమునకు ముం దుపోద్ఘాతమును జతిగించి పెద్దన్నచే గురూపదేశముగఁ గైకొనఁబడిన ''ఓమిహికాంశువంశకలశోదధి కౌస్తుభరత్న! భూపతిగ్రామణి!'' యనుప్రేమగుణాస్పదమైన సంబోధనను దలఁపించుచున్నాఁడు. ఇదిగాక దేవతాలిపి యిక్కడివారికిఁ దెలియదు కాన నీ కింద్రుడు ప్రణయలేఖ్యమును బంపక నాచే సందేశ మంపెనని, కబురంపుటకుఁ గారణముఁ జూపించుటచేఁ దృప్తిఁ జెందక, దేవతాలిపి నీకుఁ దెలిసియుండిన నెన్ని ప్రణయలేఖ్యములు ముగ్ధమధురవైదగ్ధ్యసూచకములై నీకు వచ్చియుండునో! అని తనస్వామియొక్క యౌత్సుక్యవైదగ్ధ్యములను జాటుచున్నది దూతి యని యాంధ్రనైషధకవి యెంత వింతగ సంచరించెనో చూడుడు.

ఉ. చంచలనేత్ర! దివ్యలిపి సంతతిభూజనముల్ పఠింపలే
రంచును నూనేఁగాని నఖరాగ్రమునన్ లిఖియించి నీకుఁ
బుత్తెంచుఁజుమీ మహేంద్రుఁడు మదీయకరంబున
దేవతావనీ

కావ్యనాటకాదిపరిశీలనము.

కాంచనకేతకీకుసుమ గర్భదళంబునఁ గార్యపద్ధతుల్.

—3-౧౨౨.

ఇందు వాసవుని వరించినచో లభించెడి నందనవన రామణీయక సమృద్ధిని గూడఁ దటస్థోద్దీపన విభావసామగ్రిగా సూచించుచు దమయంతికిఁ దనస్వామిమీఁద ననురాగబు గలిగింప నెంచుట దూతి కెంతయు సముచితము.

శ్లో. సతీవ్రతైస్తీవ్ర మిమంతు మంతు
మస్తర్వరం వజ్రిణి మార్జితాస్మి; —౬౧౧.

ఉ. స్వర్పతి చిత్తవృత్తి గలుషత్వమునందునొ యన్
భయంబు నా
కేర్పడ లేదు విస్మిదివిజేశ్వర దూతిక! సప్తతంతుభా
గార్పణ మాచరించి కర మాదరణంబున నేను రాజకం
దర్పుఁడు నైషధాధిపుఁడు దన్ను నుపాస్తి యొసర్పఁ
గల్గుటన్. —3-౧౮3.

సతీవ్రతములచేత, వాసవునియెడ నేనిప్పుడొనరించు నపచారమును మాపుకొందునని దమయంతి పలికెనని శ్రీహర్ష కల్పన. సతీవ్రతములు భర్తసాహచర్య ముండినను లేకుండి నను ఆచరింపఁదగినవి. అట్టివ్రతములకన్నఁ దనరాజకందర్పునితోఁ గలసి మెలసి యుండి చేయు గృహస్థధర్మములే ప్రస్తుతసందర్భమున దమయంతి కెంతయు రుచించుచున్నవి. ఇది కనిపెట్టి శ్రీనాథమహాకవి దమయంతిచేత "నైషధాధిపుడును నేనును గూడి దేవేంద్రుని సేవించెదము లే" అనిపించినాఁడు.

హర్షనైషధము-శృంగారనైషధము.

శ్లో. బ్రహ్మాద్వయస్యాప్యవభవత్ప్రమోదం
రోమాగ్రిపర్వాగ్రినిరీక్షతేఽస్యాః;
యథోచితీత్థం తదశేషదృష్టౌ
పథ స్మరాద్వైతసుఖం తథాఽసౌ. —౭. ౩.

గీ. మానవతిమూర్తి యాపాదమస్తకముగఁ
దివుట వీక్షించి నిషధపృథ్వీకళత్రుఁ
డపుడు బ్రహ్మాద్వయప్రమోదాతిశాయి
మన్మథాద్వైతసుఖవార్ధి మగ్నుఁడయ్యె. —౩-౧౪౪.

రోమాగ్రము గన్పట్టినంతనే బ్రహ్మానందము గలిగె. దమయంతి సకలావయవసదర్శనమైనపుడు స్మరాద్వైతసుఖము కల్గుటుచితమేకదా యను శ్రీహర్షిల్పలో రోమాగ్రదర్శనమనునది యెక్కువసరసముగఁ దోఁచనిచేఁగాఁబోలు నాంధ్రనైషధకర్త మార్చివేసినాఁడు. “అశేషదృష్టౌ” అనుమాట కాపాదమస్తకముగ వీక్షించి యను సర్వలోకక్షుణ్ణమైన తెలుఁగుసూక్తినుపయోగించి ద్రాక్షాపాకరమణీయతఘటించిన కవిసార్వభౌముఁడు బ్రహ్మాద్వయప్రమోదాతిశాయిమన్మథాద్వైతసుఖవార్ధిమగ్నుఁడయ్యె ననుట విచిత్రమా?

శ్లో. సేయం మృదుః కౌసుమచాపయష్టిః
స్మరస్య ముష్టిగ్రహణార్హమధ్యా;
తనోతి న శ్శ్రీమదపాంగముక్తాం
మోహాయ యాదృష్టిశరౌఘవృష్టిః. —౭-౨౮.

తే. అతిపముష్టి ప్రతిగ్రహార్హావలగ్న
సందియము లేదు పలరాజుచాపయష్టి
అట్లుగాకున్నఁ గురియంగ నెట్లునేర్చె
ప్రకృతిశాతకటాక్ష నారాచవృష్టి. —౩-౧౬౩.

చూపులను శరవృష్టిని జేయఁగాన దమయంతి మన్మథచాపయష్టి యనిన శ్రీహర్షోక్తికన్న చాపయష్టి గానిచో నీదృష్టి శరౌఘవృష్టి యెట్లు? అను శ్రీనాథోక్తిలో నర్థపుష్టి గన్పట్టు.

శ్లో. జంబాలజాలాత్క మకర్షి జంబూ
నద్యా న హారిద్రనిభప్రభేయః;
అ వ్యంగయుగ్మస్య నసంగచిహ్నా;
మున్నీయతే దంతురతా యదత్ర. —౭-౧.

తే. సాటిజంబేటిజంబాలజాలమునకుఁ
బాటినూత్నహరిద్రావిభంగమునకుఁ
దరము సౌదామనీదామధామమునకుఁ
గరముఁ బోలుపొందు దీనియంగములకాంతి.

—౩-౧౫౬.

దమయంతి నెమ్మేనిపసిమి వ్యక్తపఱుపఁ దలఁచియు, అంగసంధులలోఁ గూడ నెమ్ములుగన్పట్టనట్టు లవయవములు మాంసలములై యుండెనని చెప్ప నెంచియు, మాతృకాకర్త క్లిష్టకల్పనఁ దెచ్చిపెట్టినాడు. ఆ చిక్కులోఁ బడక యాంధ్రనైషధకర్త విశృంఖలముగ స్వతంత్రభావనను మూఁడగు

పాదంబునఁ బొందుపఱుచుచు మొదటి రెండు చరణముల మాత్రకాపర్యవసానముచు దేల్చివేయుచున్నాఁడు. ఎవరి యలంకారములు వారికే యుండుఁగాక. నారికేళపాకమును ద్రాక్షాపాకముంగ మార్చుట సోమరిపోతుఁబు కొందఱు న్యూలకుఁ గూడ నుపకారము సేఁతకదా.

శ్లో. పాణౌయో బలరిపో రథ భైమీశీతకోమల కరగ్రహా
హర్షమ్; భేషజం చిరచితాశనివాసవ్యాపదా ముపది
దేశరతీశః

ఇంద్రుని చేతికి మన్మథుఁడు చిరకాలాశనివాసమునఁ గలిగిన విహాములు స్ఫోటకై దమయంతీకోమల పాణిగ్రహణము నుపదేశించె ననునది యీశ్రీహర్షశ్లోకములోని సముచితకల్పన. దీనిని శృంగారనైషధకర్త యిట్లు మార్చెను.

మ. పవిసంగంబునఁ దాపమొందిన శచీప్రాణేశు కెంగేలికిన్
జివురుం గైదువుఁజోదు వైద్య ముపదేశించెన్
రహస్యంబుగా
నవనీహార పయోమిళన్మలయజ స్నానార్ద్రపర్యంతమై
యువతాళించు విదర్భరాజతన యోహ్రుద్యస్తనద్వంద్వ
మున్.—౫ ఆ. ౮౨ పద్యం.

పాణిగ్రహణము మందుకాదని యెంచి యువతాళించు స్తనద్వంద్వము మందలి మారిసికొను కవి నైషధమును శృంగారనైషధ మనుకొనినాఁడనుట యెంతయుఁ బొసఁగియున్నది.

భీమజా చ హృది మే పరమాస్తే
జీవితాదపి ధనాదపి గుర్వీ;
న న్వమేవ మమసాఽ స్తి యస్యా
షోడశీమపి కలాం కిల నోర్వీ.

ఇంద్రాగ్నియమవరుణులు త న్నర్థించునపుడు నలుఁడనుకొనుమాట యిది;

“జీవితముకన్నను ధనముకన్నను మిన్నయైన దమయంతి నా హృదయమునఁ గలదు. భూమి యామె పదియాఱవభాగమున కైనఁ దగదు. కాని యామె యింతవఱకు నా సొత్తు కాలేదు”

ఈ యంశము శృంగారనైషధమున నిట్లు మార్పఁబడె.

క. ప్రాణంబుకంటె భీమ
క్షోణీపతితనూజమీఁదఁ గూర్మిగలదు గీ
ర్వాణాధీశ్వరుఁ డయ్యాలి
వేణిన్ మదిఁగోరెనేని వేగము యిత్తున్.

తనసొత్తింకను గాలేదనుమాటను నలుఁడే మఱచెనో కవి నలునిలోఁజేరి తానే మఱచెనో కాని యున్మాదవ్యభిచారిచే శృంగారస్థాయి మిగులఁ బోషితము. దీనను శృంగారనైషధము కాఁదగు. — సర్గ. 3 శ్లో.

భైమ్యా సమం నాఽజగణ ద్విమోగం
న దూతధర్మే స్థిరధీ రధీశః,
పయోధిపానే మునిరంతరాయం

దుర్వారమ పౌర్వా మివౌర్వ శేయగి.

"దూతధర్మనిర్వాహణదీక్ష నలునిలో స్థిరపడినది. వియోగమును లెక్కసేయుట లేదు." అని యిందలి వాక్యార్థము. "అగస్త్యుఁడు సముద్రపానసమయమున బడబాగ్నిని విఘ్నముగఁ బరిగణింపలేదు" అని యుపమ. ఉపమానమును బట్టిచూచినను ప్రస్తుతవర్ణనను బట్టి యాలోచించినను నలుని యందు శృంగారస్థాయికిఁ బ్రాముఖ్యము నొసంగక ధర్మవీరరసస్థాయికే పట్టాభిషేకము సేయవలెనని శ్రీహర్షుఁడు వ్రాసినట్లు తోచెడి.

దీనిని శృంగారనైషధ మెట్లు మార్చిచూపుచున్నదో చూడుడు.

విరహభారంబుతోన యుర్వీధవుండు
ప్రబలమగు దేవకార్యభారము భరించె
నౌర్వశిఖతోన జలరాశి యంబుపూర
మౌర్వశేయుండు ధరియింపఁడయ్యె నెట్లు.

ఇందు శృంగారస్థాయికిని ధర్మవీరస్థాయికిని సరియైన తావు నలునం దొసంగఁబడినట్లు ప్రకృతవర్ణనలోఁ బూర్వార్థమునఁ దోచెడి. ఉపమాధ్వని నాలోచించిన రతికే ప్రాముఖ్యము గనఁబట్టు. బడబానలముతోఁ బోల్పఁబడినది రతి. అంబుపూరముతో పోల్పఁబడినది దూతధర్మదీక్ష. బడబానలము నీటిని బీల్చివేయుచు బొంగకుండఁ జేయుచున్నట్లు రతి ధర్మదీక్షను బీల్చివేయుచున్నది. ఇట్టిధ్వనికిముందు వర్ణనములు

కరాలంబము నిచ్చుచున్నవి. చూడుఁడు:

దమయంతీసుకుమారపాదకమలా
ద్వంద్వార్పణాధన్యకు
ట్టిమహర్మ్యంబగు పట్టణంబపుడు
గంటిఁ గంటి నం చెంతయుఁ
బ్రిమదం బందె దిగీశ కార్యఘటనా
భారంబు చింతించి దీ
ర్ఘము సుప్తంబును గానొనర్చె
ధరణీకాంతుండు నిశ్వాసముల్.

ఇందు రసికావతంసమగు నలునియందు శృంగారస్థాయి రాజ్యము సేయుచున్నట్లును, దూతకృత్య నిర్వహణోత్సాహము బాధింపఁబోవుచున్నట్లును గన్పట్టుచున్నది కదా.

ఇంతమాత్రమున నలుని ధర్మవీరత లోపించి యనౌచిత్యమును గల్గించు ననుకోఁగూడదు. ప్రబలమైన దమయంత్యనురాగముచే దూతకృత్యము లోపముఁ జేసి స్వార్థపరుఁడైనచో నలున కనౌచిత వాటిల్లును. అట్లు సేయలేదు. నైసర్గికమై చిరస్థాయియగు ప్రియానురాగమెంతయుం బ్రబలమైయుండినను ఆగంతుకమైన దూతకృత్యాదీక్షను స్వకార్యవిఘాతుకమైనదాని నెంతయు ధర్మవీరుఁడు కనుక నే నిర్వహింపఁగలిగెనని యౌచిత్యమే సిద్ధించును. నలుని కథలో నైషధకావ్యమున శృంగారమే ప్రధానము. దానిని బలపఱుచుటకే ఆగంతుకమైన ధర్మవీరరసమును ప్రస్తుత శృం

గారమునకుఁ బ్రతిబంధముగాఁ గూర్చి ప్రతిబంధక వీరరసమును బాధింపఁగలిగి శృంగారమే ప్రముఖమయ్యెనని చూపించినాఁడు.

ధ్వన్యాలోకమున నానందవర్ధనుఁ డిట్లు వ్రాసె—

విపక్షి తే రసేలబ్ధప్రతిష్ఠేతు విరోధినామ్
బాధ్యానా మంగభావంవా ప్రాప్తానాముక్తిరచ్ఛలా.

ఒకరసము ముఖ్యముగనుండ నితరరసము లనుకూలములైన నంగములుగ నుండవచ్చు. ప్రతికూలములైన బాధ్యములుగా నుండవచ్చు

శృంగారనైషధకర్త శృంగారప్రియుఁ డనుటకింకొక పద్యముం జూడుఁడు;

చ. ప్రిదిలిన నీవిఁ గేల నవరించు తలోదరినోర్తుఁ గాంచి లోఁ
గదిరిన పాపభీతిఁబడి గన్నులు మోడ్ప నొకళ్లొకళ్లకై
యెదురుగవచ్చివచ్చి యొక యిద్దఱు ముద్దియలొత్తి
రవ్విభుజా
మదగజరాజకుంభముల మచ్చరికించు కుచద్వయంబులన్

దీనికి శ్రీహర్ష శ్లోకముఁ జూడుఁడు;—

అంతపురాంత స్సవిలోక్య బాలాం కాంచిత్స మాలబ్ధ
మసంవృతోరుమ్,
నిమీలితాక్షః పరయా భృశంత్వా సంఘట్ట మాసాద్య
చమత్కారః.

కావ్యనాటకాదిపరిశీలనము.

'నమాలబ్ధు మనంవృతోరుం' అనుమాటం దీసివేని ప్రిదిలిననీవి కేల నవరించుననుట శృంగారపోషక మగుమార్పు కన్నులుమోడ్పన్ అని నలునియందు ధర్మ విరుద్ధమైన యను రాగోదయమును ద్రీసివేసినను నాయికయందు శృంగారాను భావము భాసిల్లుచున్నది. పిమ్మట నొక నాయిక యదృశ్యుఁ డగు నలుఁడు కనుమూసికొని తొలగమిచేఁ గొట్టుకొనెనని స్వభావోక్తిగా శ్రీహర్షుఁడనెను. మనశృంగారకవి శ్రీ హర్షుని యొక నాయిక నిద్దఱఁగాఁ జేసి యూరకకొట్టుకొనుటనుగూర్చి కుచద్వయములతో ముందొకరును వెనుకనొకరును నలుని గొట్టుకొనినట్లు వర్ణించుచు శృంగారోద్దీపనవిభావసామగ్రియగు నా కుచద్వంద్వమును 'మదగజరాజకుంభయుగల మచ్చరికించు' అను విశేషణముతో జోడించినాఁడు.

ఇట్లు పరికించిన శ్రీనాథనైషధమునఁ జాలచోట్ల శృంగారము ప్రముఖమై శృంగారనైషధ మనుపేరను శ్రీనాథకవి కావలెనని పెట్టెనేమో! అనిపించెడి, నిండుజవ్వనంబున సంతరించిన కబ్బముకదా.

లక్షణా నిర్బంధము.

లక్ష్యప్రపంచము పలువిధముల వెలసి శాఖోపశాఖలతో విస్తరించుచుండువట్లుగ దానియం దెక్కువయనుభవము గలపరిశీలకులచే లక్షణగ్రంథములు నిర్మింపఁబడుచుండును. లక్షణవిజ్ఞానము లక్ష్యప్రపంచానుభవము శీఘ్రముగను సులువుగను గలిగించుటకు సుసాధనమై యుండును. చిరకాలము లక్ష్యపరిశీలనము చేసి యలవరించుకొను జ్ఞానమును లక్షణసూత్రముం గ్రహించినంతనే విద్యార్థి పడయఁగలడు.

ఛందోలక్షణములు, కావ్యనాటకలక్షణములు, అలంకారలక్షణములు నాయికానాయకలక్షణములు, రసభావాదుల లక్షణములు, వాస్తులక్షణములు భాషాలక్షణములు (వ్యాకరణములు) మున్నగునవి పెక్కు. వీనియం దెల్ల యివియిట్లు చేయవలెనని కొన్నిఁటిని విధించుటయుఁ గొన్నిఁటిని నిషేధించుటయుఁ గలిగియుండు.

మాటలు లయతోఁ బల్కఁబడుటలోని యందమును గమనించిన విమర్శకులా యందము నివిచ్ఛిన్నముగా భాషలోఁ బాదుకొల్పనెంచి వృత్తములకు లక్షణములు గట్టిరి. వానిలో యతిప్రాసములు సంస్కృతములో లయకుమాత్ర ముపయోగించునవియై యుండిన వర్ణావృత్తిరామణీయకపక్షపాతవశీకృతమతులైన యాంధ్రకవులచే శబ్దాలంకారములలోనికిఁ దీసికొనఁ

బడి యక్షరనియమములనకుఁ దావులైనవి. కాని పద్యములుగనే వ్రాయవలెనని లాక్షణికులు పట్టుపట్టక గద్యకవనమునకు నైత మవకాశము ననుగ్రహించి యుండుటంబట్టి యీఛందోలక్షణములచే శృంఖలాబంధము కవులకుఁ దయారుచేయఁ బడలేదు.

కావ్యములనుగూర్చి వేనవేలు లక్షణములుంగలవు గాని యవి యన్నియుఁ గావ్యములయందమును గూర్చిన విభిన్నాభిప్రాయములను సూచించుచు సత్కవికి వెసలికనిచ్చి వాని ప్రజ్ఞ స్వైరవిహార మొనరించుటకుఁ గొంత యాకాశమును సృజించినవిగనున్నవి గాని కవిమనోయాత్రకు దారిలో నిబ్బుకుఁ గలిగించునవిగ లేవు ఇష్టార్థాలంకృతపదావళి కావ్యమన్నను, రమణీయార్థకశబ్దము కావ్యమనినను, నిర్దోషసగుణశబ్దార్థములు కావ్యమనినను, రసాత్మకవాక్యము కావ్యమనినను వారిరుచిభేదములను దెల్పెడినిగాని కవియాలోచనకుఁ గాని సరసదృష్టిప్రచారమునకుఁ గాని సంకోచము గల్గవలసిన యావశ్యకత గన్పట్టదు గదా.

నాటకలక్షణమును దశరూపకమున ధనంజయుఁడు విపులముగ వ్రాసెను. ధనికుఁడు దానికి నంతఁబాడి గ్రంథమును బెంచెను. అందు నాంది, ఆముఖవిశేషములతోఁగూడి భారతీవృత్తి, కాశ్రియ మైనస్థాపన, విష్కంభాదులైన యర్థోపక్షేపకములు, అంకములలోని యసూచ్యకథావస్తువు,

మున్నగువానికెల్ల నొక్కదానినైన వదలకుండ నవయువళః విభజనము చేసి లక్షణశ్లోకము లేర్పఱుపఁబడినవి. కవి నాటకము వ్రాయవలెనమకొని కలమును గాకితమును దీసికొని నాంది వ్రాయఁబోవుచున్నాఁ డనుకొనుఁడు. అప్పు డతఁడు నవనవోన్మేషశాలిని యగుప్రతిభతో నేదేని క్రొత్త రకమును గల్పనలతోనో మఱి దేనితోనో సృష్టించి విద్యార్థి లోకము కృతజ్ఞతకుఁ బాత్రుఁ డగుటకును, అపూర్వచమత్కారనిర్మాత యగుటకునుఁ బ్రాప్తి లేదు భారతీ వృత్తి నాశ్రయించుట యని స్థాపకుని పని యొకటి.

అష్టపదనాందియా? ద్వాదశపదనాందియా? శంఖ చక్రములు అబ్జములు చంద్రుఁడుం బద్యములో వచ్చిరా? యని తాతలనాఁటినుండియు వచ్చుచున్న సొగనులు వను కూర్పఁ బాటుపడవలెను. అట్లు నిర్మితమైన నాంది ప్రాఁతరకములోఁ జేరక యపూర్వరచన యెట్లు కాఁగలదు. వాఙ్మయమునకుఁ గ్రొత్తవింత విలాసపుసొమ్ములను యెట్లు తయారు గాఁగలవు. నూతనప్రియులగు లోకులహృదయముల నాకర్షించి యప్పటప్పటి కావశ్యకము లగుచుండు నూతనోద్బోధములను జేయుట యనువిధియం దెట్లు నాటకములు కృతకృత్యములు కాఁగలవు. నాంది యైనపిమ్మట స్థాపకుఁడు ప్రవేశించి రంగప్రసాదనమునో రంగప్రసాధనమునో చేయవలె నని ధనంజయుఁడు విధించుచున్నాఁడు శ్రుతి బాగుగ నున్నది. సంగీతము బాగుగ నున్నది. మద్దెల బాగుగ నున్నది. యని

చెప్పుటయే యిది యనికొంద ఱుదాహరించుచున్నారు. పద్యపుగణములలోనో వారుచెప్పినవి. వెనుకటివానికన్న కొంచెము విలక్షణముగనో అట్లో వ్రాయుటయే కదా కవి పని. ఇంక నీతనిప్రతిభకుఁ బ్రయోజనమేమి. అడ్డులు లేని నిరామయాకాశమునఁ గొంతసేపు దూరముగ దృష్టి నిగుడించి సృష్టిలో వస్తుప్రకృతులయందు నిగూఢములై యుండురహస్యముల నుద్ధరించి తనసోదరులగులోకులకుఁ బంచిపెట్టెడి భాగ్యమెట్లు కవికి నమకూడును?

అనఁగా—సభ్యుల నిచ్చకఁపుమాటలతో నున్ముఖుల ను జేయుట, వీథ్యంగములను ప్రహసనాంగములను బ్రదర్శించుట, కథోద్ఘాతము ప్రవర్తకము ప్రయోగాతిశయము ననెడి యాముఖాంగములలో నొకదానిచేఁ బ్రదర్శింపఁబోయెడి కథను సూచించి విరమించుట ఈ స్థాపనలోని యాముఖాంగము ననునవి ధ్వనిప్రధానములుగను శ్లేషప్రధానములుగను నుండి యొక్కొకరీతి చమత్కారము నొసఁగునవిగనే యుండెడివి. కాని యిట్టి పద్ధతులను జూపి కవి యిట్టి చమత్కారములను గ్రంథము కోలుపోకుండునట్లు జాగరూకుండు కావలె నని సలహానిచ్చుటలో లాక్షణికులు విరమించి యుండిరేని సత్కవి తనకాజన్మసిద్ధ మగుసంస్కారము ననుసరించి యేదో క్రొత్త పోకడకుఁ బ్రాకులాడుట తటస్థించుచుండెడిది. అప్పుడు క్రొత్త క్రొత్త ఫలములను గవితావృక్షశాఖలపై మనము గాంచఁగలిగెడివారము. అప్పుడే పాడినదే పాటగాఁ గవితాప్రణాళిక వినువు గల్గింపకుండెడిది.

లక్షణ నిర్బంధము.

కథకు మొదట బీజమును, జివర ఫలమును, ఎల్లలుగా దీసికొని యీలోపలికథ నైదుభాగములు చేసికొనవలె నని నారు. ఈ అయిదుభాగములకును ఐదుసంధు లనిపేరులు పెట్టినారు. మొదటిది ముఖము రెండవది ప్రతిముఖము. మూఁడవది గర్భము. నాల్గవది విమర్శము. ఐదవది నిర్వహణము వీనిలోఁ బర్యవసాన మైనఫలమునకుఁ గారణము లయిన యైదంశములను అర్థప్రకృతులని చెప్పి కథారంభమునుండియు ఫలసిద్ధి యెట్టియెట్టి పరిస్థితులతో సూచితమగుచున్నదో ఆపరిస్థితులను, అర్థావస్థలను గాఁ జెప్పిరి. ఒక్కొక్క యర్థప్రకృతి యొక్కొక్క యర్థావస్థతోఁ గలసిన నొక్కొక్క సంధి యగు. అవాంతరప్రయోజనములను జూపించుచు నైదుసంధులను బూర్తి చేయుటచే నుపక్రమోపసంహారములు సూత్రంపట్టిన ట్లుండినశ్రోతలకువిశ్రాంతిగల్గుచు,ఆకాంక్షాపూర్తి యగుచుఁ బై కథపైఁ గుతూహలము గలుగుచుండునని లాక్షణికులబిగింపు. ఈరచనానైపుణి యిట్టినిబంధనములవలనఁగవికేర్పడునది గాదు. బహువిధలక్ష్యగ్రంథరామణీయకపరిశీలనమున కలవాటుపడినవానికి జన్మాంతరసంస్కారము గలిగి కావ్యజ్ఞశిక్షను బొందినసుకవి కుపక్రమోపసంహారముల నేకరేఖమీద నడపింపఁగల శక్తి యలవడును.

ఇంకను విచిత్రము కలదు. నాటకకథ నైదుభాగములుగ విభజింపఁబడినదాని నేఁబది చిఱుతున్కలుగా నఱికివైచినారు. అవిసంధ్యంగములు. ఈ పేలికలను సరిగ నటించుకొ

ముచు సంధియను గంతను బూర్తి జేయుచుండుకవి నాటకము వఁ గావలసినయంశములను గూర్చుటయు గోప్యము లగువా నిని బ్రచ్ఛన్నములు సేయుటయుఁ బ్రకటన సేయఁదగువానిం బ్రకాశింపఁజేయుటయు రక్తియుఁ జమత్కారమును గథయుఁ బెరుఁగుటయు స్వాయముగ నెలకొనఁగలవని చెప్పి మనకు మార్గదర్శులై లక్షణగ్రంథకర్తలు కృతజ్ఞతాపాత్రులగుచు న్నారు. కాని యిది మఱింత యస్వాభావికముగా నున్నది. ఒకసంధిలో వీనివరుసను మన మనుసంధానము చేసితిమేని యిది తెల్లమగు.

ముఖసంధిలో—బీజన్యాసము, బీజబాహుళ్యము, బీజ నివృత్తి, గుణాఖ్యానము, ప్రయోజననిర్ధారణము, సుఖప్రాప్తి బీజముమరలవచ్చుట, సుఖదుఃఖములు గల్గువని, అద్భుతావే శము, గూఢమగువిషయమును బ్రకటించుట, ప్రకృతము మొదలిడుట యనునివి కవి కూర్పవలసిన సంధ్యంగములు. ఏద్రావిడప్రాణాయామములచేతనో వీని కాయాయిపుస్తకము లలో ధనికుఁ డుదాహరణములం సూపియుండెను ఈ పేర్ల కర్థములు గూడ బలాత్కారముగ లక్ష్యముల నన్వయింపఁ జేసికొనవలసినవే. ఏ కాళిదాసాదులైన నీజాబితాను ముం దుంచుకొని నాటకాదులు వ్రాసినవా రున్నారేమో యని చూతమన్న శాకుంతలాదులలో నెచ్చటను వరుసగా నీచిలు తపేలికల కుట్లు కన్పట్టవు. ధనంజయుఁడుగారును గొన్ని రత్నావళిలో గొన్ని వేణీసంహారములో గొన్ని

మజ్ఞొకచోటను అక్కడక్కడ నుదహరించెను గాని యొక్క చోటఁ బ్రణాళికగాఁ జూపలేదు.

ఈ సంధ్యంగములదాఁకఁ బోనేల? సంధులే సుప్రసిద్ధ నాటకములైన యుత్తరరామచరితాదులసరిగాఁ గనఁబట్టవు. రామాయణకథలో సుగ్రీవకథయు విభీషణకథయు బతాకా ప్రకరులక్రిందఁ గనఁబట్టుచున్నట్లు ఏ శాకుంతలములోఁ గనఁబట్టు చున్నది? ముద్రారాక్షసమున రాక్షసవిరాధగుప్తసంభాషణము పతాకయని వ్యాఖ్యాతలు విఱిచినను ఏమిసరసముగా నున్నది? వేణీసంహారములోఁ గర్ణాశ్వత్థామలకలహముకన్న వృషసేనయుద్ధముకన్నను బతాక యనఁదగిన దేదికలదు?

ఉత్తరరామచరితములో బీజకార్యములనుగా వేనిని నిర్ధారణసేయవలనుపడెడిని? సీతాప్రాప్తి ప్రథమాఙ్కారంభము నుండియు నాయకునకు సిద్ధమైయుండునది కార్యమగునా! దానికొక బీజమును వెదకికొనవలెనా? రత్నావళిలోఁ సాగరికా రాగమును బీజమనియు యౌగంధరాయణ్మమునుఁ బీజమనియు ధనికుఁడనును. బిందుపతాకాసంధినిం బ్రతియంకమున నన్వయించును, ఇవియన్వయింపని తావుల రక్తికిని చమత్కృతికిని సహృదయహృదయాకర్షణమునకును గొఱఁతయేమి వాటిల్లియున్నది. ఉత్తరరామచరితములో స్థాపనయందల్లి స్థాపకుడే యయోధ్యలోనివాఁడై పోయి శ్రీరాములవారినగరున వైతాళిక కృత్యములోనికి దిగినాఁడు. వేణీసంహారములో స్థాపకుఁడున్నట్లయుండి శ్రీకృష్ణులవారి హాస్తినాపురాగమనో

త్సవములో మేళగాండ్రలోఁ జేరుటకు విదురాజ్ఞను దనవారితోఁ జెప్పుచుఁ గథలో వాఁడగుచున్నాఁడు. ఇవియన్నియు లాక్షణికులు గిరిగీచి నట్లు నడచు కవులచెయ్యులా? ఈనిబంధనములు మార్గదర్శనము కొఱకేర్పడిన వని గురుశిష్యసంప్రదాయములలో నుపదేశపరిణాళిక యవిచ్ఛిన్నముగా వచ్చియుండిన నవనవోన్మేషశాలికవిప్రతిభావిలాసములచే నింక నెన్నిప్రయోగాతిశయము లెన్నిచిత్రగతులతో నాటకసృష్టిలోనేర్పడియుండునో ఎన్నిరకములు కథోద్ఘాతము లుద్భవిల్లియుండునో మఱియు నెన్నిక్రొత్తరచనలు వీనితాతలవంటివి కవికోకిలరుతములై యుండెడివో.

అలంకారలక్షణములు—ఏయలంకారముల లక్షణము లెక్కడ నన్వయించునో ఆయలంకారములచ్చటఁగలవని చెప్పుకొనుచుఁ దృప్తిపడుట మనవిద్యార్థుల కలవాటు. లక్షణములు సమన్వయించినంతమాత్రమున నలంకారము లెల్ల సమానములు కావు. అయ్యైకవుల కల్పనలలోని తారతమ్యములం బట్టి యందము లెచ్చుతగ్గులఁ గాంచుచుండును. అట్టి యందములు మనస్సులకెక్కినప్పుడే చదువరిచదువు సార్థకమగు. ఆచమత్కారము ననుసంధానము చేయఁగలుగువాఁడే మరలఁ దనరచనలో నయ్యందము నప్రయత్నముగఁ బడినదానిని గాంచఁగలఁడు. చమత్కారజనకత్వ మలంకారసామాన్యలక్షణమనునిరూపణమునకు ఫలమప్పుడే కలుగును. ఉపమాదులు కాళిదాసాదుల సూక్తులలో నుం

లక్షణ నిర్బంధము.

ఢును. సాధారణకవుల మాటలలోఁ గూడ నుండును. లక్షణములు సమన్వయించును. అంతమాత్రమునవియు నమము లగునా?

కొన్నియలంకారములు లోకోక్తిరూపములై యత్యంతహృద్యములగు. వానివలె నప్రసిద్ధము లైనవియు గ్రంథమాత్రదృష్టములు నైనవియు మంజుళములు కావు.

హరి జూడం బడసి లోచనము లమృతం బానినమాడ్కి......నెట్టన నిట్టియుల్క మదినిల్పితి రక్కసతాల్మిఁ జిచ్చోడి గట్టినయట్లు—ఉత్ప్రేక్ష

కొంతి యింతకుఁ బసుగయి పాలలోఁ బడిన బల్లివిధంబున నుండకుండునే?—ఉపమ

ఈయున్న రాజులందఱు! వాయుసుతుని కొక్కయెత్తు వాఁడలిగిన శూలాయుధుఁడు వడఁకు—అతిశయోక్తి

పాండు కుమారులు నీతోఁ డుపొత్తు మనియెదమసఁగా శ్రీరా మోకాలొడ్డిన వారివిధము కాదె?—ఉపమ

ఇల్లలికినఁ బండుగగునె దొంగ లానల్ పొడిచినఁ గోకల్ విడుతురే?—అప్రస్తుతప్రశంస

వీనియందము వేఱు. "సింగం బాకటితో గుహాంతరమునం జేడ్పాటుపైనుండి మాతంగస్ఫూర్జితయూధదర్శనమహోత్సాహంబుతోవచ్చునో జంగాంతారనిపానఖిన్నమతి సన్నత్సేనపై నీఁడె వచ్చెం గుంతీసుతమధ్యముండు" మంసీవ కృష్ణ తేకీర్తిఁ స్వర్గంగా మవగాహతే.

అను నుపమలవంటి యలంకారములయందములు వేఱు. కావున నలంకారవిశేషలక్షణములను సమన్వయింపఁజే యుటచేతనే విద్యార్థులపరిశ్రమము సమాప్తినందక చమ త్కారజనకత్వమును సామాన్యరూప మెచ్చట నేరీతిగ భాషిం చుచున్నదో పరిశీలించి గ్రహించునంతకుం బ్రసరించినఁగాని కవితాతారతమ్యనిర్ధారణమున స్నాతకావస్థలోఁ బాల్గొనలేక పోవుదురేమో యనిభీతి. దీనికి లక్షణప్రపంచ మనపేక్షితని రాసముచే సంకోచమందవలసియుండు నేమో?

రసభావాదులలక్షణములు— విభావానుభావసంచారి సంయోగము వర్ణించినంతనే క్రౌంచపక్షిచావుచూచి కలంగి పోయిన వాల్మీకివలె నార్ద్రహృదయుఁడు గానివానిపలుకుల రసము పొసగనప్పుడు రసభావలక్షణముల యోజనము లన్నద ప్పేమి? రసనిరూపణము పట్టున శృంగారమునకుఁ బోలె రసాం తరమునకుఁ బట్టాభిషేకముఁ జేసినట్లు గన్పట్టదు. మానస ప దార్థముయొక్క మార్పులు మున్నగువానిని బాగుగఁ బరిశీ లించి మానసవికారములనుఁ బట్టి కల్గెడి కాయికవాచికవికృ తులను వివరించునది యీరసవిమర్శము.

కాని శృంగారములోని విశేషములను జెప్పినట్లు వీరా దులలోనిభేదములను మనలక్షణకర్తలు నిరూపింపరైరి. సం చారిభావముల ననుభావములను జెప్పియుఁ బునరుక్తిం బో లునట్లు హావభావాదులు మున్నగువాని నెన్నిప్రణాళికలతోడ నో శృంగారమువివరింతురు. ముఖ్యముగ నిది గమనింపుఁడు

లక్షణ నిర్బంధము.

కీరమున్నగునాయికలు ఇతరనాయికల, ప్రేమించి సాపరాధులగునాయకులమీఁద నెట్లు కోపపడుదురో రతికేళులనెట్లుందురో అనువిషయముల నాలంకారికులు నాయికా నిరూపణమునఁ జెప్పుదురు ఖండితుల ననునయించుపట్ల నాయికానాయకుల చెయ్వులను బ్రపంచింతురు. వీనికన్న నాయికలకు లాఁతిసేఁతలేమియు నుండవా? అట్టిచేష్టలెల్ల నాయికాస్వభావపరిసీలనముపట్టున నుపయోగింపవా? శృంగారవస్థలలో మాత్రము నాయికానాయకులను తెగవర్ణించియుంట కేవలభోగపరాయణులగురాజుల యాస్థానములకు దాసులై యుండుట యనెడి కవులదుర్బలతను వారివిమర్శస్వాతంత్ర్యము నపహరించినదానిని, సూత్రకారులకాలములోవలె స్వతంత్రపరిశీలనగ్రంథముల నిర్మాణమును భరతఖండములోఁగల్గకుండఁ జేసినదానిని సూచింపవా?

కం. వేఁడికొని కృపణులై కను
పోఁడిమి యదియేల? రాజపుత్రులు దమమై
వాఁడిమిఁ దప్పిన నిప్పులు,
వేఁడిమి సెడినట్లు జనులు విని యులుకుదురే.

గీ. కొడుకుఁగాంచు రాచకూఁతురెద్దానికి,
నట్టిపనికి నుచితమైన సమయమొదవెఁ
దడయు టింక నొప్పదు జనములు,
నట్లుగాని పురుషు లనరుమిమ్ము.

కం. భుజబలమున జీవించుట,
నిజధర్మము మెత్తఁబడుట నింద్యము మాఁద్రి

కావ్యనాటకాదిపరిశీలనము.

ప్రజలకుఁ జెప్పెదము ద్రుపదా,
తన్నజఁగార్యంబడుగుమనుము తగనందఱితోఁగా.

అని కొడుకులకుఁ జెప్పించుచోఁ గొంతి యేనాయికగా నుండెనో వివరింపవలదా! ఈక్రిందిచోట్ల ద్రౌపది మాటలే భావముల నెట్లు సూచించెనో నిర్ధారణసేయవలదా.

“అంతనయూళులేవురకు నైదు సుయోధనుఁ
డిచ్చునొక్కొ యీ
కంతకృపాలవిహీనమతి నాఁతడు నొంచునె! యన్నదమ్ముఁగా

చ. తనమునుపట్టుబన్నములు దమ్ముని పైఁ గలకూర్మిపేర్మి నీ
జనపతి సైఁపకున్న యదినక్కట నా రాజ్యము పాలులేకతీ
అన కొడుకుఁబాటు గల్గిన నెఱుంగమి పెట్టరెని చాలరైరి వీ
రనరొకొ! నానలేమియుని యాడరె? లోకము వారు కేశవా!
“అచ్చోటనసంగరంబులగుచోప్పలుపుట్టిననైనఁ భాండవుల్
పోటున కిచ్చగింతురొకొ! పోదురొ కానలనుండ నచ్యుతా”

చ. అరయుమిఁ జేసి కోడలన కప్పుడు దాసిగఁ జేసె నమ్మహా
పురుషునిపాలికిం బతులు ప్రోవఁగ వీరలతోన యేను జె
చ్చెరఁజని కోటరంబు దగఁ జేయుదునో యటుగాక పాడిమై
వరవుడమోసిచేయుదునొ వారికిమాధవ! నిర్ణయింపుమా!

సత్యభామ నరకాసుర యుద్ధములో నెట్లు మాఱెను. అయ్యవస్థయెట్టిదని నాయికాలక్షణగ్రంథకర్తలు గ్రంథముల వ్రాయవలదా?

లక్షణ నిర్బంధము.

తెలుఁగులో సంస్కృతముం జూచి కావ్యరసభావనాయి కానాయికాదుల లక్షణములు వ్రాయనమకట్టినవారిని విన్నకోటపెద్దనను మూర్తికవిని మనమెఱుంగుదుము. వీరుమఱింత యూస్థానదాసులు, రసములయొక్క సిద్ధించుటనుగూర్చి సంస్కృతమున వేనవేలు విమర్శములు గన్పట్టుచుండఁ గావ్యాలంకారచూడామణిలోఁ గాని కావ్యాలంకార సంగ్రహమునఁ గాని తాదృశవిమర్శములు మందునకైనఁ గన్పట్టవు. వ్యంజనావృత్తి యావశ్యకమా? కాదా? యనుగాఢవిచారణ, ధ్వని, ఆలోకము లోచనము కావ్యప్రకాశిక రసగంగాధరము సాహిత్యదర్పణము మున్నగు పొత్తములలో సంపూర్ణముగఁ గన్పట్టుచుండ వాని విచారణ లేశమైన నరసభూపాలీయకావ్యాలంకారచూడామణులలోఁ గన్పట్టకుండుట మిక్కిలిశోచనీయము.

దశరూపక మీమధ్యకాలమున నాంధ్రీకృతమయ్యెను ఏతాదృశదశ కేపాత్రమైనది.

చతుర్థప్రకాశములో 'విరుద్ధై రవిరుద్ధైర్వా' అనుశ్లోకమును స్థాయిభావలక్షణముగా ధనంజయుఁడు వ్రాసెను. ధనికుండు దనయవలోకమున విపులముగ విమర్శించి విరుద్ధభావసమావేశమునం దెట్లు బాధ్యబాధకభావనిర్వాహమునఁ గవి సమర్థింపవలెనో అవిరుద్ధములగు భావములు గలసినపుడంగాంగిభావముతో నెట్లు సంతరించుకోవలెనో సమానాలంబనవిభావవిరోధము ఆనంతర్యవిరోధము మున్నగునవి యేసందర్భమున

నెట్లు ప్రసంగింపవలెనో తెలిపినాఁడు. ఈప్రశంసయే తెల్గుదశరూపకమునఁ గన్పట్టదు మఱియు "వాచ్యాత్ప్రకరణాదిభ్యోబుద్ధిస్థావా.యథాక్రియా వాక్యార్థః కారకైర్యుక్తాస్థాయిభావస్తథేతరైః" అనురసవిచారణపట్టునఁ గావ్యనాటకాదులలో రససిద్ధివ్యంజనాధీనమా తాత్పర్యాధీనమా? ఏలకాదు? అను విషయములు పూర్వపక్షసిద్ధాంతములతోఁ జక్కఁగావిమర్శింపఁబడినవి. చివర భావ్యభావకభావసంబంధము కావ్యరసములకని మీమాంసతోడి నిర్ధారణతో విచారణ పూర్తికావింపఁబడినది. ఇది యించుకయుఁ దెల్గుదశరూపకమునఁ గన్పట్టదు.

ఇట్లు విచారణావిహీనములై బంధకలక్షణవిధానములచేత మాత్రమే పూర్తియగుచున్న లక్షణగ్రంథములు తెలుఁగున నేర్పడుట మఱింతహానికరము. నరసభూపాలీయ కావ్యాలంకారచూడామణులలోఁ బ్రబంధములకంటె నెక్కువగఁ గవితానైపుణి చూపఁబడకపోలేదు మూర్తికవిగాని విన్నకోట పెద్దనగాని కృతినాయకుల వర్ణనలయందుఁ దత్పరులైనట్లు కావ్యాలంకారలక్షణ నిర్మాణమున దత్తదృష్టులు కారు. కృతిభర్తలను వర్ణించుటయను పనిపెట్టుకొని యప్రధానముగా నలంకారాదుల లక్షణములను బ్రతాపరుద్రీయమును జూచి చెప్పుటకుఁ బ్రారంభించినవారీకవులు. వీరియస్పష్టలక్షణముల సమన్వయించుకొనుటయందలి క్లేశ మూపాధ్యాయ లోకమున కవిదితముకాదు. ఇట్టిలోపములు, తెల్గువాఙ్మయమునఁగవులకు గట్టుత్రాళ్లుగనుండక మార్గదర్శిత్వమున వికలములుగాని లక్షణగ్రంథము లేర్పడుటచే దీఱఁ గలవు.

లక్షణ నిర్బంధము.

ప్రాథమకల్పికులగు వారలకు (అభ్యాసావస్థలోనివారికి) లక్షణగ్రంథములు చేయూత. అట్టివారి కాగ్రంథముల యాశ్రయము గోలుపోఁ దగినదికాదు. అభ్యాసావస్థను దాటినశబ్దబ్రహ్మవేత్తలు మహాకవు లనంబడుదురు. శబ్దబ్రహ్మవేత్తృతయనఁగా, ఏశబ్దము లేసందర్భమున నేయర్థములో నుపయోగింపఁబడి యెట్లు రసభావవ్యక్తిస్థానములు కాఁగలవో యెఱింగినవారు. లేకస్వాయముంగఁ బొడకట్టువారు. "యంబ్రహ్మాణమియందేవీవాగ్వశ్యైవానువర్త్తత,, అనిభవభూతియు మహాతాదాకృష్టానాంకతిపయపదానాంరచయితాజనః స్పర్ధాళుశ్చేదహహ కవినావశ్యవచసా,, అనిబాణుఁడును "యేనమాద్యంతిధీమంతో మధునేవ మధువ్రతాః,, అని దండియు, "శబ్దబ్రహ్మవిదః కవేః పరిణతాం,, అని మురారియు "యత్సారస్వతవైభవంగురుకృపాపీయూషపాకోద్భవం తల్లభ్యం కవినైవ,, అని మఱియొకరును బరిశీలించి చూచి చెప్పియుండిన యొకమహాకవిపీఠము కలదు. దానినధిష్ఠించినవారే మహాకవులు. వీరే కవీశ్వరులు ఈశ్వరపదముంజూడుఁడు. కవులనేస్థానమునని ల్పెడినోవీరివాక్కులే యౌచిత్యాదిసంపన్నములై లోకము నాకర్షింపగలవిగ నుండును. ఇట్టివారికి లక్షణము లాశ్రయణీయములుగావు. దేశకాలములనుబట్టి పరిష్కరణీయములు నైనఁ గావచ్చును. ఇట్టిమహాకవు లెప్పుడును బుట్టుచుండుదురు. ప్రాచీనులలోనే మహాకవులుండి యిప్పటి వారిలో లేరనుకొనవలసిన పనిలేదు. "పురాణ మిత్యేవ నసాధు సర్వం నచాపి కావ్యం నవమిత్యవ

ద్యం" అని కాళిదాసుఁ డనెను. కొందఱు మహాకవులకుఁ గూడ లక్షణబంధము లడ్డుకొనుచుండవలె నందురు. అట్టి సిద్ధాంతసంప్రదాయమును నవీనలోకము నిరసించుట దోషము కాదు. సర్వసామాన్యముగా లక్షణనిరసనము కార్య మనుట హానికరము. లక్ష్యవిషయబాహుళ్యరూపమునఁ బ్రవేశము లక్షణములయూఁత లేక యొదవదని మనవిచేసియుంటిని. ఒక మహాకవి యిట్లు చెప్పుచున్నాఁడు. "ప్రవేశ ఫలమ్ములు చిన్ని చిన్ని వ్యాకరణపుఁ బొత్తముల్ గొణిగి కయ్యము పెంచకుఁడయ్య వాగ్విదుల్."

కాలిలో విఱిగినముల్లు దీసివేయుటకు మఱొకముల్లును జేకొనవలెను. ముల్లు పైకివచ్చిన పిమ్మట రెండుముల్లును దూరముగఁ బాఱవేయవలెను. వేదాంతమునఁ జెప్పుచుండెడి యియ్యుదాహరణము ప్రకృతమునఁగూడఁ బనికివచ్చుచున్నట్లున్నది. లక్ష్యప్రపంచపరిచయము దార్ఢ్యము నందునంతకును లక్షణముల నాసించవలెను లక్ష్యప్రవాహమున గాలూని ని నిల్కడఁ గాంచి పిదప లక్షణప్రాధాన్యదృష్టియనుబంధమును వదల్చుకొని స్వతంత్రుఁడై వాఙ్మయ సృష్టి యై కవిబ్రహ్మ యనిపించుకొనవలెను వాఙ్మయమును బట్టి జీవలోకయాత్ర మాఱుచుండును. కాన వాఙ్మయసృష్టి లోకసృష్టి యగుచున్నాఁడు. కనుక కవిబ్రహ్మ యనఁబడెడి. అట్టిబ్రహ్మత్వము దేశకాల పరిజ్ఞాన పురస్సరముగా నేకాలమున కెట్టివాఙ్మయ మెట్టిరీతులతో నావశ్యకమో కనిపెట్టి గ్రంథనిర్మాణకార్యభారమునఁ బూల్గొనినఁగాని సార్థకముకాదు చూడుఁడు—మమ్మటభట్టుగారు వ్రాయుచున్నారు. "నియతికృత నియమర

హితాం హ్లాదైకమయీ మనన్యపరతంత్రాం ... ...నిర్మితి మాదధతీ భారతీకవేర్జయతి.

సారాంశము.—ప్రాచీనలక్ష్యములలోనియందములను సంగ్రహముగను సులువుగను దెల్పుట కేర్పడినవి కాన లక్షణగ్రంథములు భావిలక్ష్యప్రపంచ నిర్మాతలగు కవులస్వాతంత్ర్యము నపహరించునవి గాక మార్గదర్శకములై యుండవలయును. ఔచిత్యవిదులగు బహుసద్గ్రంథకర్తలయు మహాకవులయు గొప్పపండితులయుఁ బోకడలు లక్షణ పరిష్కరణక్షమము లౌనప్పుడు కావచ్చును. తెలుఁగున లక్షణగ్రంథములు తక్కువ. సంస్కృతప్రతాపరుద్రీయాదిసాహిత్యలక్షణగ్రంథము లవికృతులు కావ్యాలంకారసంగ్రహము, కావ్యాలంకారచూడామణి' వేదము వేంకటరాయశాస్త్రిగారి కావ్యాలంకారము మున్నగునవి కొలఁదిగఁ గలవు. కాని సంపూర్ణములు కావు. కాన సంస్కృతమునుండి యాంధ్రులు లక్షణగ్రంథములను దీసికొనవలసినవారై యున్నారు. ఇట్టియెడసంస్కృతలక్షణములను దూచాపోకుండ నాంధ్రీకరించుకొనవలసినదా? సంస్కృతలక్షణగ్రంథముల నవలంబనములుగఁ జేసికొని క్రొత్తపద్ధతులతోఁ దెల్గున లక్షణముల నిర్మించుకొనవలెనా? అనిపరిశీలనము చేయవలయును. కావున దశరూపకము మున్నగు నాటకలక్షణములలోనను గావ్యాలంకారాదుల లక్షణములందెల్పెడి లాంటి గ్రంథములయందును గొన్ని చేకొనవలసినవియుఁ గొన్ని వీడఁదగినవియుఁ గన్పట్టెడిని. వానిని బరిశీలించి విచారణల మీఁద నేదోపద్ధతిని నిర్ధారణచేసికొని యాంధ్రవాఙ్మయమున సముచిత గ్రంథనిర్మాణమునకై కవులుగడంగవలయును.

చింతామణి సూచన

సంస్కారార్థో నియమః,

అను సూత్రముతో గొప్ప భాషా సంప్రదాయ రహస్యమును వెల్లడియ సూచించినాఁడు. ప్రజలు వాడుక భాసలో గ్రామ్యములును, గ్రాంథికములు నగు పదములు వచ్చుచుండును. వారు తిరమైన గ్రాంథిక భాషాసృష్టి సేయునప్పుడు గ్రామ్యములను జేరనీయక గ్రాన్థికపదములనే వాడినచోఁ బ్రాయిక నిత్యప్రయోగరూపమైనట్టియు, సంకేతిత సుప్రసిద్ధపదభూయిష్ఠమైనట్టియు, రసాత్మక వాగ్రూపమైనట్టియు, విశ్వశ్రేయస్సాధనమైన గ్రాంథికభాష నిర్దోషమై పరిశుద్ధి వహించియుండునని శబ్దానుశాసనాదుల యానాఁటి యాశయము. ఇట్టి నియమమును జేయునది వ్యాకరణమే. వ్యాకరణము రాని వాఁడు తనకు సాజముగఁ బుట్టినప్పటినుండియు వచ్చిన భాస లోనిది హేయమనియు, నిది యుపాదేయమనియు వేఱుపఱుచుకోలేఁడు కదా.

కాని వస్తాడు, తెస్తాడు మున్నగునవి చేరినఁ బాత్రములకపరిశుద్ధి యెట్లువచ్చునో మనము ప్రత్యక్షముగఁ జూడఁజాలకున్నాము.

చింతామణి సూచన.

ఇయ్యెడ దండి మొదలగు ప్రాచీనాలంకారికులచేతను, నన్నయగారిచేతను వాడఁబడిన గ్రామ్యశబ్దము మనకుఁ గొంతవఱకుఁ బనికి వచ్చుచున్నది.

"నిష్ఠ్యూతోద్గీర్ణ వాంతాది గౌణవృత్తి వ్యపాశ్రయమ్,
అతిసుందర మన్యత్ర గ్రామ్యకక్ష్యాం విగాహతే.'

అని దండి వ్రాసె.

ఇచ్చట గ్రామ్యపద మసహ్యించుకొనఁబడు దానియందు జుగుప్సితాది శబ్దములవలెఁ బ్రవర్తించెడిని.

'కామం సర్వో ప్యలంకారో రస మర్థే నిషించతి,
తథా ప్యగ్రామ్యతైవైనం భారం వహతి భూయసా.'

ఇచ్చటను జుగుప్సితార్థముగనే గ్రామ్యపదము వాడఁబడినది. పైపెచ్చు దీనిని రసస్ఫూర్తిప్రతిబంధమనియు దండి వక్కాణించెను.

ఇది యెల్ల రూఢ్యర్థమే కాని యోగబలమున నింత యర్థము రానేరదు. యౌగికార్థ మీపదమునకు గ్రామములోని దని. నిరూఢలక్షణచే వచ్చెడియర్థము ప్రసిద్ధమై శక్యార్థమును జంపివేసినది. కుశలదంతురాది శబ్దము లిట్టివే. దీనివలనఁ జరిత్రము మాత్రము కొంత తేలుచున్నది. గ్రామములోనివారు పౌరులకన్నఁ దీసిపోయియుందురు. కాన జానపదులు మాటాడు మోటబాసను నాగరికు లేవగించుకొనుచు వచ్చి యుందురు. గ్రామీణులు కూడ తెలుఁగు బలిసినకొలఁది, తెలివి మించినకొలఁది తాముకూడ నాగరిక వేషభాష

లను గైకొనుచుండ్రు. కాని స్వీయగ్రామ్యతానైచ్యము నిరాకరణముగ్గై పాటుపడరు. 'గతానుగతికో లోకో' యనునట్లు పోవుచుండు లోకయాత్రాప్రవాహమున కెదురీదఁగలవాఁడు లక్షకొక్కఁడును. అట్లు నాగరికవేషభాషానుకరణపరాయణు లగువారికి రాజునుగన్న కన్నులఁ మగనిఁజూచిన మొట్టబుద్ధియైన దన్నట్లు, బీదసాదల మోటబాస రుచించునా? అట్లు క్రమముగఁ దక్కువవారు మాటాడుబాస గ్రామ్యమై జుగుప్సితమగుటచే గౌణమర్యాదచే జుగుప్సితములైనవెల్ల గ్రామ్యములని వ్యవహరింపఁబడుచు వచ్చినవి. దండి గ్రామ్యములని చెప్పినవి కొన్ని ఉమ్మి, కక్కు మొదలైనవి స్వరూపముచేతనే యసహ్యించుకోఁదగినవి. కొన్ని పల్లెటూళ్లలో నాగరికత నెఱుఁగని వారిమాటలు. కనుక హీనులు మాటాడిన వస్తాను, పోతాను ప్రభృతి పదంబులు గ్రామ్యాను లగుచు హేయములైనవి ఇంగ్లీషు ప్రభుభాష కానఁగదా రానివారు కూడ దానిని గొప్పకై మాటాడఁబోదురు. దొరలవంట్లములను హిందువు లేల వేసికొందురు? వారు పింజెగోచుల నేల పెట్టరు? కాన వేషభాషల గొప్పధర్మలను, వ్యవహర్త్లను బట్టియే వచ్చును. తద్భవములెల్ల గ్రామీణులనోటఁ బుట్టి పాత్రములఁ గై సేయుచున్నవే.

'సోర్థస్తద్వ్యక్తిసామర్థ్యయోగీశబ్దశ్చకశ్చన' యని యానందవర్ధనాచార్యులు సెలవిచ్చినవిధమున రసభావాద్యేకవ్యంజకమ్ములైన కతమున పీడరానివిగ మహాకవికటాక్షభాజనములై కొన్ని పదాలు వానిభాగ్యవశమున గ్రంథముల

కలంకారములైనవి. అట్టి యదృష్టము లేనికొన్నిపదాలు పుట్టినవి పుట్టినట్లే నిలిచిపోయినవి. ఇప్పుడామాటలు వస్తాను మన్నగునవి శిష్టాగ్రేసరుల నోళుల మసివేళల సైతము నాట్యమాడుచున్నను, మొదట వచ్చిన గ్రామ్యమును నెంగిలి పేరు* బ్రాహ్మణశ్రమణ కన్యాయమున వానిని వదలక వేధించుకొని తినుచున్నది.

ఇట్లు గ్రామ్యభాష యొక్క హేయత చాలవఱకు వ్యవహర్తలతక్కువదనముచేత నేవచ్చినదనియూహింపవచ్చును

అట్టి గ్రామ్యభాష నుపయోగించిన సారస్యము చెడు ననుటయు యుక్తివిరుద్ధము కాదు.

'శబ్దేపి గ్రామ్యతాఽస్త్యేవ సాసభ్యేతర కీర్తనాత్,
యథా యకారాదిపదం రత్యుత్సవ నిరూపణే.'

అని దండి.

గ్రామ్యపుమాటలు వినుటతోడనే అనుకార్యులు, నీచవేషభాషలు కలవారు మనమనసునకుఁ బొడకట్టుదురు. గుణాలంకారాదిచమత్కార విశిష్టపద ప్రతిపాద్యములయి రమణీయములగు ద్రవ్యగుణక్రియల భావనచే సిద్ధింపవలసిన దని యభినవగుప్తపాదాచార్యప్రభృతులచేఁ జాటఁబడుచుండు రస మసహించుకొనఁ బడుచుండెడి యనుకార్యుల భావనచే.

* బ్రాహ్మణుఁడు బౌద్ధులలోఁగలసినను బ్రాహ్మణ శ్రమణకుఁ డనఁబడువాఁడట, ఇప్పుడు బ్రాహ్మణులు బౌద్ధులైనవారు క్రైస్తవులయినను వెనుకటి కులములతో వాడఁబడుచుండు రందురు.

నెట్లు సహృదయుల సిద్ధించును? నీచజాతులవారికి మాత్రము భావములు, రాగాదులు లేవా? అవి పావనములు కావా? అందురు భావము లెచ్చటఁ గల్గినను బవిత్రములే కాని బూతులు తిట్టుకొనునప్పుడు కూడ నాయికా నాయకులును, శృంగారచేష్టలును దోఁచుచుండును. అంతమాత్రమున నచ్చట రసము సిద్ధించుననుట గలదా?

కేవల విభావాదులే కాక విభావాదులను దెల్పెడు పదములును జుగుప్సావహములు కాక గుణాలంకారరీతులచే రమణీయములును, సముచితములును గావలెను. ప్రసంగములు మోటుగ నుండఁగూడదు. దివ్యకాంక్రియలను మనోజ్ఞములు కావలెను. అట్టికావ్యముల వలననే రసములు నిష్పన్నము లగునని రసవేత్తల సిద్ధాంతము. చూడుఁడు

'కస్యై కామయమానం మాం న త్వం కామయసే కథం'

ఈశ్లోకమున నర్థము గ్రామ్యము కాన రసము గల్గదని చెప్పి,

'కామం కందర్పచండాలో మయి వామాక్షి! నిర్దయః,
త్వయి నిర్మత్సరో దిష్ట్యా ...,

అను శ్లోకమును రసవదలంకారమున కుదాహరణము చేయఁబడెను. మొదటిశ్లోకమున విభావాదులు లేవనియు, రెండవశ్లోకమునఁ గలవనియుఁ జెప్పవలనుపడదు కదా. ఇఁక భేదమేమి? అం దర్థము చేటలోఁ వెలఁగకాయలవలెఁ గన్పట్టి మోటయై రసస్ఫూర్తిని జెడఁగొట్టినది. రెండవపద్యము నాతి

గూఢమై ధ్వనిమూలమునఁ గన్పట్టుచు హృద్యమై రసమును బోషించినది. కావున గ్రామ్యములై యసహ్యించుకొనఁ దగినమాటలు, నర్థములును రసప్రతిబంధకములని యొప్పుకోవలెను. కాని యొకమాట మిగిలియున్నది. ఎప్పుడో అసహ్యించుకోఁదగినవై వ్యవహర్తలనుబట్టియో, వాని యభాగ్యమునుబట్టియో ఉండును గాక. ఇప్పుడు పెద్దల వాడుకలోనికి రానోచుకొనియు వస్తాదు ప్రభృతుల కేల హేయత? అని.

దానికి వేరుసమాధానము తోఁచదు గాని యొకప్పుడు హేయములని వదలఁబడి చిరకాలమునుండి కవులయాదరమునకుఁ బాత్రములుగాని కతమున నవి నీచపాత్ర సాహచర్యనియమము గలిగి జుగుప్సాచిహ్నములుగఁ దోఁచి నీచాతినీచవ్యక్తులనే మన కన్నులఁ గట్టినట్లు చూపును. దాన రసభంగ మందురు వాచ్య వాచకములయం దమావశ్యకము కానిచో అభినవకవితలలోఁగూడ పడు వెన్నెలలను, ఇసుకతిన్నెలను, తీగలను, కోయిలలను, చిల్కలను, చివుళ్లను ఏల వర్ణింతురు? పెద్దనాదులు "తావుల్ క్రేవల"; 'తనశృంగార,,; ఇత్యాది పద్యముల నిట్టిల రమణీయ వస్తుసృష్టి నొనర్చిరి! నాగజెముళ్లు, వెంపలికలతుట్టలు, పేడకుప్పలు, గుడ్డపేలికలు చీపురుకట్టలు, శ్మశానములు, పాకిదొడ్లు మున్నగువానిని పద్యములలో వర్ణించి తమ గ్రంథములకు వన్నె తెచ్చుకోరాదా? అందఱును రమణీయవస్తుసామగ్రియే సారస్యనిదానము.

ఘూడుఁడు. రమణీయార్థప్రతిపాదకశ్శబ్దః కావ్యమ్ అని పండిత రాయ లనెను.

రమణీయవస్తుజాతము స్వతస్సిద్ధముగఁ గథలో లేనపుడు కొందఱు కవులు ప్రౌఢోక్తులతో నతిశయోక్తిమూలమున నౌపచారికమర్యాద ననుసరించి శబ్దమాత్రవేద్య వస్తువుల నందముగ సృష్టించుకొని వర్ణించి తాముతనిసి పాఠకులం దనుపుదురు. ఈమార్గమున భవభూతి మురారి ప్రభృతులు మార్గదర్శకులు. వారినుడికారములఁ ద్రావి యానందాకాశమున విహరించు వాగ్విదులుం బెక్కురుగలరు.

రససిద్ధి రసికునిబట్టియుండును. గ్రామ్యభాష యెవ రసహ్యించుకొనరో యెవరట్టిమాటలవాడుకతో నుందురో వారికా గ్రామ్యభాష కబ్బములచే రసము గల్గుటకుఁ బ్రతిబంధకము లేదు ఫ్యాక్టరీ కూలీలు, పడవలవాండ్రును, బండ్లు నెట్టువారును బూతుమాటలకీర్తనలను ఒడుపుగాఁ బాడుకొనుచు నానందాంబుధిమగ్నులై మేనులు మఱచి తమశ్రమ నెఱుఁగని స్థితిలో నుండి యెంతంతలేసి భారపు పనులనేని జేయుదురు. వారికి రసానుభూతిలేనిచో శ్రమ తత్కాలమున వారికేలకన్పట్టదు?

ఆమాటలు పౌరులకును, గ్రామములలోని పెద్దమనుష్యులకును అసహ్యించుకొఁ బడునవిగ నుండు. అట్లు లేవగించుకొనుచున్న వారి డెందములకు నిర్మల రసానుభవ మెట్లుకలుగు? వీరేమాటల నసహ్యించు కొనరో అట్టిబానతో వీరికి రసము సిద్ధించు.

ఇంతకన్న గొప్పనాగరికులు ప్రభువులు మున్నగువారికి సామాన్యపౌరుల వేషములును జుగుప్సావహములే. కావుననే పనకవులు ప్రౌఢోక్తులనైన నెల్లవారికి నచ్చు గొప్పపాత్రల నేవిభావాదులుగాసృజించి రాజాధిరాజులకును రసానుభవము కల్గునట్లుకబ్బములనల్లిరి. అట్టిశైలి నిప్పటివారు నాయికా నాయకులు గొప్పయిండ్లవారే కావలెనా? పల్లెల పిల్లలు పనికి రారా? అని యీసడించుచున్నారు. అను కార్యులు పెద్దతర గతివారైన చిన్నతరగతివారి రసోదయమునకు భంగముండదు. అనుకార్యులు చిన్నతరగతివారైనఁ బెద్దతరగతివారికి రసానుభవము దుర్లభము కావచ్చు. ఏలయన అనుకార్యుల వేషభాషలు తమకునచ్చక యేవగించుకొనుచుండు కావ్యపాఠకులకుఁ గాని, నాటకద్రష్టలకుఁ గాని లౌకికతాత్కాలికజుగుప్స యలౌకికరసానందానుభవమునకుఁ బ్రతిబంధకము కాదా?

,చతుర్వర్గ ఫలప్రాప్తిః సుఖాదల్పధియామపి,

అనుచో సాహిత్యదర్పణము కావ్యనాటకాదులు సుకుమారమతులగు రాజకుమారాదులకే యని చెప్పెడిని. అట్టియెడ నధికారులగువారికే సరసప్రబంధము లుపయోగింపవ గును. కాని, ప్రభుసమ్మితవాఙ్మయము చేతను, మిత్రసమ్మిత గ్రంథమండలిచేతను వినేయులగు లాతియధికారుల కీకావ్యనాటకాదుల వినియోగాధాన మేల?

చిన్నతరగతి జనుల రసానుభవమునకుఁ జిన్నతరగతి యనుకార్యులకథ లుపయోగించుటయుఁ, గొన్నిచుట్టుప్రోవలు

ముదలైనవి లేనిచోఁ బెద్దతరగతి సహృదయులకుఁ గూడ నవి రంజకము లగుటయుఁ గలదు. కాన లోకసహజ ప్రకృతిలోలమగు రసికహృదయమును దన్నుపట్టి కట్టి కథలతో సైతము పుస్తకములు సృజింపఁబడుట యుక్తమేయైనను ప్రాచీనకవులు సర్వసామాన్యముగా రసోదయమునకు గొప్పప్రాతలనే యనుకార్యులఁ జేసి పొత్తముల మొత్తముల వెలార్చుటయు నవి ఘోరకార్యము కాదు.

వ్యాకరణ బాహుళ్యము.

వ్యాకర్తలు సైతము పూర్వసూత్రకర్తల మార్గములఁ దెలిసికొని లాఘవప్రధానములుగ వ్యాకరణములను సూత్రీకరించి విద్యార్థుల వృథావ్యాసంగభారమును దగ్గింపవలయును. దీనికై పూర్వులగు నాంధ్రభాషావ్యాకర్తల ధోరణులెట్టివో, స్వపాండిత్యప్రకటనకుఁ గాక విద్యార్థిజనోపకృతికై భాషాప్రవేశసౌలభ్యమును బ్రాచీనవైయాకరణుల వ్యాకరణప్రణాళిక లెట్లు సాధించెడినో, తెలుపుచు వ్యాకరణబాహుళ్యమును గూర్చి కొంచెము పరిశీలింతము.

విద్యార్థి యనేకజ్ఞానములను సంపాదింపవలసియున్నాఁడు. అన్నిజ్ఞానములు నొకభాషలో నమకూరుట దుర్లభము. కావునఁగొన్నిభాషలను విద్యార్థి నేర్చికొనవలయును. ప్రస్తుత

వ్యాకరణ ప్రాముఖ్యము.

ము మనవిద్యార్థికిఁ గావలసిన జ్ఞానములు సమకూరుటకు సంస్కృతము, తెలుఁగు, ఇంగ్లీషు, హిందీ అను భాషలు నాలుగును తప్పక రావలసినట్లు చెప్పుచున్నారు. అట్టియెడ నొక్కొక్క భాషలోఁ బూర్ణప్రవేశము కలుఁగుటకుఁ జాలకాలము పట్టును. అట్టి భాష వచ్చుటకు సాధనము వ్యాకరణము. ఆవ్యాకరణము కొద్దిగా నుండి భాషకు మార్గదర్శిగా నుండవలెను. వ్యాకరణము లేని భాష నేర్చుకొనుట యఱిది. వ్యాకరణము నేర్చుకొనక నాలుగు సంవత్సరములకు సాధించెడి భాషను వ్యాకరణముతో విద్యార్థి రెండేడ్లలో సేకరింపఁగలఁడు. భాషానియమరహస్యమును బహుభాషాశోధన లభ్యమును జిన్నసూత్ర మొకటి కరతలామలకము జేయగలదు. భాషలో నర్థనిర్ణయము సేయుటకును వ్యాకరణ మూఁతకఱ్ఱ. కావుననే వేదార్థనిర్ణయసాధనముగ నుండెడి వ్యాకరణమును వేదమునకు రెండవ యంగముగాఁ బెద్దలు పరిగణించిరి. వ్యాకరణమను పదమునకు వివరించునది యని యర్థము. భాషను వివరించి విద్యార్థికిఁ జూపునది కనుకనే దీనికీ పేరు వచ్చినది. ఇంగ్లీషుభాష వ్యాకరణముతోడనే నేర్పబడుచున్నది. కావున నది తొందఱగా బాలురకు వచ్చుచు మాటాడుటకును వ్రాయుటకును బనికివచ్చుచున్నది. సంస్కృతమును మనము పిల్లలకు వ్యాకరణము లేకుండ నేర్పుచున్నాము. కావుననే పదాఱేండ్లుఁ బంచకావ్యములు నాటకములు చదివి యొకవాక్యమయినఁ దప్పులు లేకుండ వ్రాయలేనివారును, ఒకగంటయేని స్వే

యీవ్యవహారము మాటాడుటకే లేనివారునునై యేకవచనము నకు బహువచనము చెప్పలేని విద్యార్థులు కొందఱు తేలుచున్నారు. దీనివలన వ్యాకరణము బాసవచ్చుట కెంతముఖ్యమో తెలియఁబడెడి. కాని యేబాస వ్యాకరణమైనను ఆ బాసలోఁ బ్రవేశము రూఢమగునంతవఱకే నేర్పఁబడును. సంస్కృతమున మాత్రము భాష వచ్చినతర్వాతఁ బ్రారంభింపఁబడి అది ప్రత్యేకశాస్త్రముగ నేర్పఁబడుచున్నది. ఆ సంప్రదాయమును దెలుఁగులోనికిఁదీసికొనివచ్చి వ్యాకరణపుఁబొత్తములను బండ్లమీఁదఁ దోలింపవలయు నని యహోబలపండితుఁడు కొంత త్రోవత్రొక్కియున్నాఁడు. ఏ నన్నయభట్టీయమునో పరమప్రమాణముగఁ బాణినీయమును సంస్కృతమునకుఁ బెట్టుకొనినట్లు పెట్టుకొని, ఆసూత్రములచేతనే భూతవర్తమానకాలములందలి భాష నెల్ల సమర్థింపఁ బూనితిమేని యాంధ్రవ్యాకరణములోఁగూడ భాష్యములును, పరిభాషేందుశేఖరములును శబ్దేందుశేఖరములును బుట్టవలసియేవచ్చును. ఎప్పుడును బెరుగుచుండెడి వాడుకబాస కావున దీనికిఁ బ్రతిశతాబ్దియందును వ్యాఖ్యానములు వ్రాయవలసి వచ్చుచునే యుండును. కాని యిట్టి వ్యాకరణబాహుళ్యము తెలుఁగుబాసకు మనము కోరుకోఁదగ్గది కాదు. ఈశుష్కవ్యాసంగముతోఁ బరిశ్రాంతులైన విద్యార్థుల కైహికాముష్మికపారమార్థికవిజ్ఞాన సంపాదనలందు విసువు గలుగుట మనకుఁ దీఱని యాపద.

వ్యాకరణ బాహుళ్యము.

వ్యాకరణ లాఘవమునకుఁ బూర్వులు త్రొక్కిన దారులు

1. చిన్న చిన్న సూత్రములతో గొప్ప యంశముల జెప్పుట
2. ప్రసిద్ధమగు ప్రాయిభాషకే వ్యాకరణము వ్రాసి విశేషములఁ బ్రయోగజ్ఞానమునఁ దెలిసికొనుఁడనుట.
3. సామాన్యముగ జనులవాడుకలోఁ గల్గెడి తప్పులనుమాత్రము సవరించుచుఁ జెప్పుట.
4. గొప్పగొప్ప భాషాసంప్రదాయసిద్ధాంతముల నొక్కొక్క మాటతో ధ్వనింపఁ జేయుట.
5. ప్రాచీనవ్యాకరణములు చెప్పని యంశములనే వివరించుట.

ప్రాచీనవ్యాకరణనిర్మాతల కెల్ల వ్యాకరణబాహుళ్య మిష్టము లేదనుటకు వారి సూత్రనిర్మాణ మొకసాక్షి. సూత్రముల రచించిన పాణిన్యాచార్యులవారు మఱింత లాఘవమును గోరి యనువృత్తుల పద్ధతిఁ బెట్టుటం జేసి సూత్రముతో వృత్తి వల్లింపవలసిన యావశ్యకత గల్గి లాఘవమును మించిన గౌరవము వచ్చిపోయినది. సూత్రపాఠ మంతయు నష్టాధ్యాయి వరుసన వల్లించినవారికైనను ముందు సూత్రము స్మృతికిఁ దట్టునుగాని వెనుకటిసూత్రము తట్టదు కాన వెనుకటి సూత్రములనుండియే తఱచుగఁ దెచ్చుకోవలసి యుండెడి యనువృత్తులు వృత్తి రానిచో స్ఫురించుట లేదు. కావున నత్యంతలాఘవము నపేక్షింపక యేసూత్రమున నాసూత్రిపదములతో నన్వయము పూర్తి యగునట్లుండుట వ్యాకరణ

లాఘవమునకు గొప్పహేతువు చాలవఱకు నన్నయభట్టార
కుని సూత్రము లీతీరుననె యుండును. కొన్ని సూత్రము
లను స్పష్టప్రతిపత్తికై గౌరవమును సహించి రచించెను. 'భూ
యఉభయా.' 'లాఘవాపేక్ష' మితిమించి తల పగులఁగొట్టి
నను అర్థముగాని సూత్రాలువ్రాసి భాష్యాలకును వ్యాఖ్యా
నాలకును దారి చూపుట లఘూకరణము కాదుకదా! వ్యాక
రణము లఘువుగ నుండుకై నన్నయతొక్కినత్రోవలలో
నిదియు నొకటి.

మఱియుఁ "ప్రాయికనిత్యప్రయోగలక్ష్మ" అనుమా
టలచే సుప్రసిద్ధులగు మహాకవులు పలుచోట్ల వాడెడుప్ర
యోగములకే వ్యాకరణము గాని దారితప్పి యెక్కడనో
ఒక్కచోఁ బ్రమాదికముగఁ గాని జాతీయపదప్రీతితోఁ
గాని లోకోక్తిలోలతతోఁ గాని వాడినపదములకు వ్యాకర
ణము వ్రాయఁబని లేదనియుఁ జాటుపద్యములలోఁ బ్రాస్తావి
కపద్యములలో మహాకవులు వాడియున్నను గ్రంథస్థములు
కానియట్టివాని కెల్ల వ్యాకరణ మనావశ్యక మనియు సూచన
గన్పట్టెడిని—ప్రాయికము లనఁ దఱచు వాడఁబడినవి నిత్య
ము లన గ్రంథస్థములై చాలకాలము నిల్చునవి.

కొన్ని శ్రీనాథాదుల చాటువులుకూడ చిరస్థాయితను
గాంచినవి. కాని వానిని రచించునపుడు కవి గ్రంథస్థప్రయో
గములయెడ నున్నంతటి దోషభీతితో నుండఁడు కాన వాని
లోనిప్రయోగములనుబట్టి వ్యాకరణముల రచించి యీదారిని

వ్యాకరణ బాహుళ్యము.

రహదారిని జేయుట నన్నయకిష్టము లేదు. కావుననే అథర్వణుఁడమున్నగువారిట్టి దిద్దుటకు వీలు కలిగినది. "నః కా" అని సూత్రమున్నది. వెదకఁగా వెదకఁగా "నిషధేంద్రుబచ్చుకుఁ, ఉత్సవము కేగు, అండజాధీశ్వరుకొసఁగ, నఘుబాటుకోర్చు" అను నిట్టిప్రయోగాలు కన్పట్టినవి. ఐనను నగాగమసహితములకుఁ బ్రయోగసమృద్ధి గలదు కాని యితరములకు లేదు. ఇట్టిదిద్దుఁబాటులు కొన్ని తరువాతి కవులనాఁటి వాడుకలుమాఱుటచేఁ గలిగినవి. అదిసహజమే. వారినాఁడే విరుద్ధములైన ప్రయోగములుండునెడ వారిస్థాయికనిత్యప్రయోగలక్షణ పక్షపాతమే అట్టియుపేక్షకుఁ గారణమై వ్యాకరణలాఘవమున కుపకరించినదనుకోవచ్చును.

మఱియు " అర్ధంత్యస్తాలవ్యశ్చుగ్వక్రిస్యాన్నిథస్స వర్ణశ్చ" అని సూత్రించెను. చజలకు 'అఆ ఉఊ ఒఓఔలు కలసినప్పుడు దంత్యాంత గలుగుచుండు, అకారముతోఁ గూడిన చ జ లు దంత్యములనెను. ఇ ఈ ఎ ఏలం గూడి చజలు తాలవ్యము కనెను. ఇది తెలియక చెప్పె ననుట హాస్యాస్పదము. ఇట్లు చెప్పుటచేత నీయనరచనాపద్ధతి యొకకొంత తెల్లమగుచున్నది. జనుల కుచ్చారణమునఁబొరపాటెక్కడఁ గలుగునో అక్కడనే సవరణలుగ వ్యాకరణము వ్రాసెను గాని 'వాఁడు' అను పదములో నకారమున కొకసూత్రము, డూకు మఱొకసూత్రమును వ్రాసినట్లు వ్రాసి ప్రక్రియను పెంచి యుండలేదని దీనిచేఁ దెలియఁబడును. ప్రౌఢవ్యాకృతిలోని

సర్వనామప్రక్రియయిట్టిది కాదు. జాణజడ, మొదలైనపదాలను దాలవ్యాయుక్తములుగ వాడుటయిప్పటికి మాయని వాడుక యైయున్నది. చేప, జేన, చేద చేట మొదలైనవి A కు సరి పోయెడి యాకారముతో నుచ్చరించుట యిప్పటికిం గలదు. "చెలువులసాకిరి చాయమగఁడు" అను యతి యిట్టిదోషమున నేమో గలై వీనిసవరణసూత్రమే చేయనెంచి కడమయచ్చులని సవరణయావశ్యకము కామివానిపొంతకు నన్నయ పోలేదు. "సర్వ త్రాఽజ్వత్యాఙ్ క్ష్యంజ్ఞేయం యస్య దుతవికృతికేభ్యః" అను సూత్రముసైత మిట్టి సవరణకే యేర్పడిన ట్లున్నది. "అద్యఃక్రియాను" అను సూత్రము చేత నథర్వణాదులవలెఁ బ్రాజయుచ్చారణమును దోసిపుచ్చక ఇతఁడు అతఁడు మొదలైనవానిని యకారాదులగానే తీసికొని వానికి సంధిలోవైరూప్యము రాకుండుటకు యకారదృష్టిని . నిరసించుచున్నాఁడు. యితఁడు అనుకొను రోజులలో వచ్చును యెతఁడు= అను పదములు కలపునప్పుడు వచ్చునెతఁడు అను గ్రాంథికరూపము నిష్పన్న మగున ల్లెవఁడును సంధిచేయఁడు కదా? మీఁదు మిక్కిలి వచ్చునేతఁడు అని గ్రామ్యసంధిని గూడఁ జేయును గదా? అట్టివైపరీత్యము భాసకు రాకుండఁ బైసూత్రము "సర్వత్రా" అనునది సవరణచేయుచున్నది. ఈ రీతి నన్నయ్యదగుట తిరమైనచోఁ బరోపకారవరతతప్ప నన్నయయం దున్నపాండిత్యప్రకటనేచ్ఛ యశేషభాషారూపవివరణాగ్రహ ద్వారమునఁ గన్పట్టఁబోదు. ఆధున సూత్రములు చేసిన

లక్ష్యము లెల్ల నిట్టివే యనుట కిప్పటియుచ్చారణము వీలు కలుగఁజేయుట లేదుగాని యప్పటి యుచ్చారణరీతి శాసన వరిశోధనవలనఁ దేలునేని అప్పటి యుచ్చారణము ననుసరించి యే సూత్రములను సవరణకుఁ జేసెనో ఏసూత్రములను ప్రసిద్ధ ప్రయోగములకుఁ జేసెనో మనము తెలిసికోఁగలము. అన్నియు సవరణలకుఁ జేసినట్లు లేవు. కనుక నీసూత్రము నట్టిది కాదనుట న్యాయ్యముగ లేదు. చుట్టు, చుట్టాలు, జుట్టు మొదలగువానిని దంత్యములన కుంట కితర కారణము గన్పట్టదు. నిరుడు శ్రీయుతులు జయంతి రామయ్యపంతులుగారు తెలిపిన దుష్టుమార్పుల నాలోచించిన బాసపరిణామస్వభావము తెల్లమై అప్పటి యుచ్చారణముల సవరణ చేసి సంస్కరించిన రూపములను శిష్టప్రయోగరూఢములను జెప్పుటకే యీసూత్రములు చాల నిర్మితము లేమో అని మాత్రమేల తలంపఁగూడదు? తత్సమభాషకే యెక్కువగ వ్యాకరణము వ్రాసి యాచ్ఛికభాషకుఁ గొలఁదిగ వ్యాకరణము వ్రాసి యాగుట కలపేక్షిత గ్రంథ నిర్మాణ రుచియే కారణ మనుచున్నాను. నన్నయభారతమునఁ దత్సమములు మూఁడుపాళ్లును, ఆచ్ఛిక మొక్కపాలును నైయున్నదికదా! అప్పటి గ్రంథములవాడుక యెల్ల నిట్లు శిష్టసమ్మతిం బడయుచున్నట్లు మన మూహించుకొనుటతప్పుకాదు. ఇట్లుండఁ బొత్తముల వాడుకలో నెక్కువగ లేని యాచ్ఛికమునకుఁ బ్రక్రియాసమృద్ధితో వ్యాకరణము లు నింపుట వ్యాకర్తలకు సంస్కార్యమైన గ్రాంథిక భాష కుప

యోగించెడి పని కాదు, కావున నిది వదలి తత్సమువిచారణను ముఖ్యముగఁ జేసెను. ఇయ్యదియు వ్యాకరణము కొద్దిసేయురీతులలో నొకటియే.

మఱియుఁ గొన్నిచోట్ల సూచనలతో గొప్పవ్యాసము వ్రాయఁదగ్గయంశములను ధ్వనింపఁజేసి "సూచనాత్సూత్రమ్" అనునార్యోక్తిని సార్థకముఁ జేసెను.
అట్టివానిలో "ప్రవాహినీ దేశ్యా" అను నుడి యొకటి. ప్రవాహమునఁ బ్రాఁతనీరే యెప్పుడు నుండదు. ప్రాఁతదిపోవం గ్రొత్తది వచ్చు. అదియుంబోవ మఱొకటి వచ్చు అట్లే యే కాలమున కెయ్యది వాడుకలో నుండి మహాకవి ప్రయోగములలోఁ జేరుటచే నిర్దోష మనిపించుకొనుచుండునో, అట్టి జాను తెలుఁగే మిక్కిలి రసభావాదుల ధ్వనింప జాతీయమై లోకోక్తులై సామెతలై పొలుపారుచుండు. నిజమున కీసూచన ననుసరించియే కవిలోకయాత్ర జరుగుచున్నది. ఏకవి తన కాలములోని క్రొత్త జాతీయభాషను, క్రొత్త లోకోక్తులను వాడుకొని రసభావ పోషణము నొనర్పలేదు! ఏకవి గిఱిగీచినట్లు రేఖామాత్రమునైన నతిక్రమింపక ప్రాచీనకవిప్రయోగ పారాయణముతోనే కాలము గడపియుండెను! పొంకె, తొట్టి, మెట్టువసీకా, మొదలైన యిట్టి పదములచేత నేకవి యిప్పుడు ప్రసాదగుణమును ద్రాక్షాపాకమును జాతీయభాషలో నిమిడింపఁగలఁడు! కాన యిట్లు ఒప్పుకొని కొందఱును, ఒప్పుకొనక కొందఱును సర్వథా కావ్యపథమున శిరసావహించు పద్ధతి

వ్యాకరణ బాహుళ్యము.

నొక్క పదముతో ''ప్రవాహినీ'' అనిసూచించుచు వ్యాకరణమును
నెంత లఘువు చేసెనో మనము గమనింపవలెను. కేతన య
చ్చతెలుఁగు వేయునెడ యిట్టి యాశయముతోడనే యనుకొనవ
చ్చు. మఱియు ''సంకేతితసుప్రసిద్ధమేవ పదం'' అనుచోటఁ బ్ర
కృతవ్యవహారములోనుండి మహాకవి ప్రయుక్తమైనవే వాడవ
లెను గాని పాంటివంటిపదాలు వాడఁగూడ దనుచున్నాఁడు
ప్రసిద్ధము--కవిప్రయుక్తము. ఇట్లనుటచేతనే సంకేతిత మను
నర్థము వచ్చె. సంకేతితము గాని దానిని మహాకవులు వాడరుక
దా! ఇట్టియెడ సంకేతిత మనుట యెప్పుడును భాష ప్రజలసం
కేతమునకు గోచరమై యుండవలె నని యాచార్యాశయమై
యుండునోపు. అనఁగా అందఱకును వినుటతోడనే యీపదా
నికీయర్థమని నిఘంటువులు తిరుగ వేయకుండను, బొమ్మలు
మఱుగ నిఘంటువులు వల్లింప కుండను దెలియవలె నను నా
శయముతో.సంకేతితయనెననుకొనవలెను. అచ్చతెలుఁగు రామా
యణమునఁ దత్సమములను జొరనీమియను గొప్పనియమముఁ బెట్టు
కొనియుఁ దిమ్మకవి యీసముదాచారపాలనమునకే ప్రసాద
మును బోషించె. అథర్వణాచార్యులవారును వ్యాకరణలాఘున
మున కొకమంచిదారి చూపిరి. తెలుఁగు వాడుకభాష కాన
సంస్కృతమువలె నాఁగిపోవునది కాదు. కాన యెప్పుడును
వ్యాకరణములు పుట్టుచుండవలెను. అట్టివ్యాకరణములలోఁ బూ
ర్వవ్యాకరణోక్తములు పదియేనుపాళ్లును, తమది యొకపాలు
గను వ్యాకర్తలెల్ల వ్రాయుచున్న గ్రంథములూరక పెరిగి

పోవును. అట్లు గాకుండ పూర్వులు చెప్పనిదానినే క్రొత్త వ్యాకర్తలు వ్రాయుచుండిన గ్రంథము లఘు వగును. నేర్చుకొనువారికి సౌలభ్యము గలుగు. ఇట్టిపద్ధతిని దాను నిర్మించి నడచి, పునరుఁ జూపించినవాఁడథర్వణాచార్యుఁడు. నన్నయ భట్టీయమున నేవి చెప్పఁబడలేదో వాని నెల్లఁ బూస గ్రుచ్చి నట్లు చూపుచుఁ బునరుక్తి లేశ మయినఁ దననుడికారము నంటకుండఁ గారికలను వ్రాసి తెల్గును బోషించినతండ్రి యథర్వణముని. ఈ కారికలలో నన్నయోక్తముల కనువాద లుగనుండినవి యన్నియుఁ బ్రక్షిప్తము లని యథర్వణ కారికల యుపోద్ఘాతమున శ్రీపర్యుల చినసీతారామస్వామి శాస్త్రిగారు నిరూపించినారు. కాన అథర్వణుఁడు చూపిన లఘువ్యాకరణనిర్మాణరీతి మనము నేర్చుకోఁదగ్గదిగ నున్నది.

వ్యాకరణములు బాసను సాంతముగ నియమింపలేవు.

నూతనభావోద్దీపకములగు శబ్దము లెల్లప్పుడును దేశభాషాప్రవాహములఁ బుట్టుచుండును. అట్టిపదములు భాషాసాభాగ్యవేత్తలగు సహృదయులచేఁ బాత్రములం బ్రవేశపెట్టఁబడి విజ్ఞానుల యామోదములచే గ్రాహ్యములగు. "సోఽర్థస్తద్వ్యక్తిసామర్థ్యయోగీ శబ్దశ్చకశ్చన" అ ధ్వనికర్త. నన్నయ, అథర్వణుఁడు, వెల్లంకితాతంభట్టు, ఎలకూచి బాలసరస్వతి, ముద్దరాజురామన్న, అప్పకవి, అడిదము సూరకవి, కస్తూరి రంగకవి, కూచిమంచితిమ్మకవి. శిష్టు కృష్ణమూర్తిగారు, చిన్నయసూరి, బహుజనపల్లి సీతారామాచార్యులు మున్నగు

ప్రాచీనవైయాకరణు లెన్నెన్ని సూత్రాలు వ్రాసినను భారతములోని ప్రయోగము లే నిశ్శేషముగ సాధింపఁబడుట లేదు. ఇతరకవుల కొత్త భాషను గూర్చియు నిప్పటి యభినవభాషలనుగూర్చియు నేమి చెప్పవలె?

కావున వ్యాకరణములు భాష నంతను నియమించి చూపుట కేర్పడ వనియు భాషాప్రవేశమునకు దారి చూపు నవి యనియుఁ దెలుచున్నది.

ఈయంశమును ‘‘పర్యాప్తో మన్మతేతు సంకేతః’’ అనుసూత్రిముతో నన్నయాచార్యుఁడు సూచించె. దీనికహోబలపండితుఁడు ‘‘శాస్త్రస్య దిక్ప్రదర్శనార్థత్వాత్, యత్సంకేతితం శిష్టప్రయోగారూఢం చపదం,తత్ప్రయోజ్యమిత్యత్రాస్మాక మభినివేశః,, అని వివరించెను. మఱియు నహోబలపండితుఁడు స్వయముగఁ గూడ ‘‘ఆద్యప్రకృతేరపి ప్రయోగానుసారిత్వమేవ,, అని, ‘‘బోధయేత్కియదుక్త్యజ్ఞో మార్గవిత్సహయాతికిం, ప్రమాణ మకలంకస్య పూజ్యపాదస్య లక్షణమ్,, అను ధనంజయవచనమును బ్రమాణముగఁ జూపి తెలుఁగు ప్రయోగానుసారి యని యేమిచెప్పవలె ననినాఁడు. కైముతికన్యాయముగా నథర్వణాచార్యులవారును ‘‘భాషేయ మమితా తత్ర దేశ్యాచిత్రస్వభావయుక్, తచ్చిత్రతాతు ద్రష్టవ్యా పూజ్యపాదనుభాషితైః,, అనుచోఁ బ్రయోగముల వలననే భాషాస్వరూప మశేషముగఁ దెలియఁబడును గాని వ్యాకరణమువలనఁ గాదని తెల్పెను. వ్యాకరణమును గూడ

వ్రాసెం గాన బాసకు దిక్ప్రదర్శనము సేయునవి వ్యాకరణ లని యథర్వణాశయము వ్యక్తము.

చిన్నయసూరిగారును "రేఫంబులును లఘ్వలఘువులుం దక్కంగల విశేషంబులు నార్యవ్యవహారంబులం దెలియుట శ్రేయంబు," అని రేఫఱకారనిర్ణయమునకై కూచిమంచితిమ్మకవి అప్పకవి మున్నగువారు చేసిన యెత్తికోలును సైతమీసడించుచున్నాఁడు. ఇతరు లక్షరమున కక్షరమునకును బ్రక్రియాసూత్రములను వ్రాసిన యాచ్ఛికసర్వనామములకు శబ్దమంజరిగా వ్రాసి చూపిన సూరిగారికి వ్యర్థవ్యాకరణకల్పన మిష్టముకాదని వేఱుగఁ జెప్ప నేల?

ద్రౌపదిరోషము, వ్యాసుఁడు—తిక్కన.

శ్రీకృష్ణుఁడు సంధికిఁ బోవునప్పుడు వ్యాసరచనలో పాండవులెల్లఁ దమయభిప్రాయములను జెప్పినపిమ్మట ద్రౌపది సాత్యకి సహదేవుల శూరాలాపములను మెచ్చుకొనుచు భీముని శాంతిని జూచి మిగులఁగినియుచుఁ గన్దోయి నశ్రువులు నిండ శ్రీకృష్ణభగవానునితో నను మాటలలో ముఖ్యము లివి. "ఏమియు నీయని సంధి నొప్పుకొనవద్దు సృంజయసహితులై పాండవులు వారిని గెల్వఁగలరు సామదానములచే సాధింపఁదగినది వారి

యెడ లేదు. వారియెడఁ గృప నూపవలదు. సామదానము లచే సాధ్యులుగానివారిని దండించుట జీవితము గాపాడుకొనువారికి ధర్మము. నీవును పాండవులును గలసి యుద్ధముసేయుటయుక్తము. సర్వక్షత్రియసుఖావహము. లోభాక్రాంతులైన క్షత్రియులను, దదితరులను గూడ క్షత్రియుఁడు హతముసేయవలె. చంపఁదగినవానిని జంపకపోవుటచేఁ గల్గుదోషము, చంపఁదగనివానిని జంపినదోషమువంటిదే. నా దుఃఖముల నీవెఱుఁగుదు. దాసినైన నేను దృతరాష్ట్రునకుఁ గోడలనుగా జాలను భీమార్జునులు కృపణులై సంధిగోరిరేని వృద్ధుడైనమాతండ్రి మహారథులైనపుత్రులతోవచ్చి పోరఁగలఁడు. నా యేవురు కొమరులు మహాబలు లభిమన్యుని ముందుంచుకొని కౌరవులతోఁ బోరుదురు.

"పదుమూఁడేండ్లు కోపము లోనిడుకొని నిరీక్షించితి. ఇప్పుడు ధర్మమునే చూచుచున్న భీముని వాక్శల్యముచే హృదయము బ్రద్దలగుచున్నది" ఇట్లని బొప్పసన్నకంఠముతో నెలుంగు దొట్రుపడ వడకుచు క్రిక్కిరిసియున్న వక్షోజయుగమును గన్నీటితోఁదడుపుచు నేడ్చెను. లోని వేఁడి ద్రవీభవించెనో యన వెచ్చని కన్నీరు గారుచుండె.

ఈ ప్రసంగమున ద్రౌపదిని శ్రీకృష్ణపాండవులకు ధైర్యముఁ జెప్పుదానిగను, కౌరవులను జంపుడని స్పష్టముగా జెప్పుచున్న కుపితచిత్తురాలినిగను, కోపాతిశయముచే భర్తలను దృణీకరించుచున్న దానిగను, దుర్యోధనదుశ్శాసనులను రణాగ్ని

తులను జూడకపోతినని మహాతాపముఁ బొందుచున్నదానిని గను వ్యాసుఁడు చూపెను.

తిక్కన యీద్రౌపదిని జాల మార్చివేసినాఁడు. ఈయన ద్రౌపది రోషమును గడు నిగూఢముగ వెల్లడించుచున్నది. పాండవులను అననట్లు అనుచున్నది. లోకమువారు తనభర్తలను బరిహసింతురేమో అను భయము తనకుఁగలిగినట్లు పల్కుచు యుద్ధప్రోత్సాహమును జేయనట్లు చేయుచున్నది. "వారివలన గలిగినయవమానమువలననాకుఁ బిచ్చియెత్తినది, నేను కాళులం ప్రేలుచున్నాను. నా మాటలు పాటింపక పాండవులయొక్కయు నీయొక్కయు సౌజన్యమునకు భంగములేకుండఁ గార్యమును నిర్ణయించుకొనుఁడు" అని యుపసంహరించుచున్నది. ఈ మాటలో నెంతటి ధ్వని యున్నదో చూడుఁడు. "లోకమ్మున సహనశీలురని కీర్తి సంపాదించుకొనుటకే నీవును బాండవులును యత్నించుచున్నారు కాని నా బన్నములను గూర్చియు, నా దుఃఖమును గూర్చియు మీరేమియు గణన సేయుటలేదు" అని యెత్తిపొడుచుచున్నది. ఇచ్చట వ్యాసుఁడు రసభావప్రధానకవిగను తిక్కన ఔచిత్యదృష్టియగు కవిగను గన్పట్టుచున్నారు. కోపము భీముని శాంతిని సంధిప్రయత్నములను జూచుటచేతఁ బెచ్చుపెరిగి ద్రౌపదిని నవశురాలినిగాఁ జేసి గాంభీర్యమును బాఱఁదోలినదని తెల్పుట కామెను లోపలఁగలభావమును స్పష్టముగా వెడలఁగక్కుచున్న యధీరనుగాఁ జూపినవాఁడు వ్యాసభగవానుఁడు.

ద్రౌపదిరోషము, వ్యాసుడు-తిక్కన.

శుద్ధాంతముల నుండు రాజ్ఞికి సహజమైన గాంభీర్యమును బోద్రోలక ధీరతను గాపాడుచు భావమును నిరుపమానముగాఁ బోషించినవాఁడు తిక్కనమహాకవి.

ద్రోవదిబొమ్మను వేయుట మున్నుగువానిచేత నసామాన్యభావనిర్మాణదృష్టి వ్యాససూక్తులలో గగుర్పాటు గల్గించుచున్నది. రాణికి సముచితమైన భావసూచనాచాతురి తిక్కన నుడికారముల నాహా పుట్టించుచున్నది.

వ్యా సు డు.

ఉ. ద్రోవది బంధురంబయిన కొప్పున్నడి గ్రమ్మిన విచ్చి

వెండ్రుకల్, దా వలచేతఁబూని యసితచ్ఛవిఁ

బొల్చు మహాభుజంగమో, నా విలసిల్లి వ్రేలఁగ

మనంబునఁ బొందు విషాదరోషముల్, గావఁగ

లేక బాష్పములు గ్రమ్మఁగ దిగ్గనలేచి యార్తయై.

వ. గోవిందు ముందటంబెట్టి యిట్లనియె.

క. ఇవి దుస్ససేను వ్రేళ్ళం

దవిలి సగము ద్రెవ్విపోయి దక్కినయవి కౌ

రవులకడఁ దీఱుమాటల

యవసరమునఁ దలఁపవలయు నచ్యుత! వీనిన్.

సీ. ఈ వెండ్రుకలు పట్టి యీడ్చిన యాచెయి

దొలుతగాఁ ద్రొరిలో దుస్ససేను

కావ్యనాటకాదిపరిశీలనము.

తను వింత లింతలు దునియలై చెదరి యా
పడియున్నఁ గని యేడు కాఁకఁగాక
యలుపాలఁ బొనుపడునట్టి చిచ్చే యిది
వైనుగద పట్టిన భీమసేను
బాహుబలంబును బాటించి గాండీవ
మను నొకవి ల్లెప్పుడును వహించు
తే. క్షత్త్రవిక్రమంబు గాల్పనే? యిట్లు బ
న్నములువడిన ధర్మనందనుండు
నేను రాజరాజు పీఁనుంగుఁ గన్నారఁ
గానఁ బడయ మైతిమేనిఁ గృష్ణ!

ఉ. నెట్టన ఇట్టియల్క మది నిల్పితి రక్కసితాల్మిఁ జి
చ్చొచ్చెడిం, గట్టినయట్లు పెద్దయును గాలము దీనికి
నారు చెన్నఁడుం, బుట్టదు దుష్టనిగ్రహము పూని
జగంబులు గాచునట్టితోఁ, బుట్టువు నీవుఁ దేజమునఁ
బొల్చిన భర్తలుఁ గల్గ నచ్యుతా!

ఉ. అంతలు సేసి పోనడచి యక్కట! సంజయుచేతఁ
జెప్పిపు, త్రెంతురే? యిట్టియూఱట మదిం బ్రియ
మందె యుధిష్ఠిరుండు దా, నంతన యూళ్ళు లేవురకు
నైదు సుయోధనుఁ డిచ్చు నొక్కొ! యీ, కంత
కృపావిహీనమతి నాతఁడు నొంచునె యన్నదమ్ములన్?

ఈ పద్యమున 'అన్నదమ్ములన్' అను మాట ద్రౌపది కసిని అపారముగాఁ దెల్పుచున్నది.

ద్రౌపదిరోషము, వ్యాసుఁడు.

తిక్కన.

చ. తన మనుమడ్డబన్నములు దమ్మునిపైఁ గల కూర్మి
పేర్మి నీ, జనపతి సైఁపకున్నె? అది సక్కన రాజ్య
మంపాలు లేనితీ,ఱన కోడఁబాటుగల్గిన నెఱుంగమి
పెట్టరె? చాలరైరి ప్లీ, రసరోశా! నానలేమి యని
యాడరె? లోకమంవారు కేశవా!

ఈపద్యములో 'తమ్మునిపై' అనుమాట కసికొద్ది వచ్చినది.

శా. పంపేదం దమ కిట్టి తక్కువలు రూపింపంగ నేలా!
విచ్చారింపఁగ వారిక మేలు సంధి దము వారిం జూ
చినఁ దారు సాధింపం జాలరో కాక పోరఁ దగ
మర్దింపం దలంపేని శం, కింపం బట్టోశో! వారు బ్రా
హ్మణులె యేకీడైన సైరింపగఁ.

ఉ. ఓట యొకింత యేనియు సుయోధను చిత్తమునందు
లేదు నీ, మాటలఁ బోవునే దురభిమానము మొక్కఁ
దు పూనుఁగాక యుచ్చోటన సంగరంబులగు
చొప్పలు పుట్టినసైనఁ బాండవుల్, పోటున కిచ్చ
గింతురొకొ! పోదురో! కానలనుండ నచ్యుతా!

'కానలనుండఁ బోదురో' అనుమాటలో ఎంత భావధ్వని గలదో
చూడుఁడు.

చ. అరయమిఁ జేసి కోడలన కప్పుడు దాసిగఁ జేసె స
మ్మహా,పురుషుని పాలికిం బతులం బ్రోవఁగ పీరల
తోన యేను జెచ్చెరఁ జని కోటరంబు దగఁ జేయు
దునో! అటుగాక పాడిమై, వరవుడ మోపిచేయు
దునో! వారికి మాధవ! నిశ్చయింపుమా.

భారతకవి యౌచితి.

పాండు నరపాలనుతులుపప్లావ్యమునకు
వచ్చియున్నారనీవేఁగి వాసుదేవ
సహితముగ వారిఁగని తద్విషాదమేమి
భంగిమానునమ్మయిఁదగఁ బలుకవలయు.

వెనుక ద్రుపదుపురోహితునితో "బిడ్డలపాలికిప్డు పుత్తెంచెద" యనునపుడు పాండవులను బిడ్డలని ప్రేమసూచనతోఁ బేర్కొనిన ధృతరాష్ట్రుఁడిపుడు తన యాంతరంగికుఁడగు సంజయునితోఁ జెప్పుచు "పాండునరపాలసుతులు" అనుట కపటిగాఁ జూపఁబడెడి ధృతరాష్ట్రుని పరశ్రేయస్సహిష్ణుత లేమి కెంతయుఁ దగియున్నది. వారివిషాదము మాటలతోఁ బోగొట్టుమని పద్యముచివరఁ దేలుచున్నది. వారి దుఃఖముపోవుపద్ధతులన్నియునొప్పుకొనిరమ్ము. అట్లు నేను జరిపించెద. అని బాహ్యార్థము. "పాండునరపాల" అనునది భావధ్వని. "పలుకవలయు" అనునది వస్తుధ్వని.

"క్షీరోదకవృత్తి మనము, వారలునుంగలసి బ్రతుకవలవదెకొ నెమ్మిన్ వారిదుమలఁబడఁదగిమెదు, వారే? పితృభాగమేలువారలుగారే?" ఇచ్చట సంజయునకుఁగూడఁ దన దురభిప్రాయము దెలియనీయకుండవలెనని గ్రుడ్డిఱేఁడు తలంచుచున్నాఁడు. ఇది పిచ్చి. సంజయునకుఁ దనమాటలలోని ధ్వనులు విదితములుకానిచో నడవఁగలదా? పని.

అర్జునుఁడు గాంఢీవము మోపెట్టి జగత్త్రయక్షోభము సేయఁడా? భీముఁడు కురుకుమారులపైఁగవియుట భావించినఁ గంపమడరు. రుద్రునకునైన నోర్వరాని ధర్మజుకోపమునకుఁ దలఁకవలదా? అనుమాటలు ధృతరాష్ట్రుని భీతిని మహారాజౌచిత్యమును గప్పిపుచ్చుచుఁ దెల్పుచున్నవి.

అతిభీతుఁడైన ధృతరాష్ట్రునకు యుద్ధమిష్టముకాదనియు రాజ్యలుబ్ధుఁడైన దుర్యోధనుఁడు పాలుపంపున కొడంబడడనియుఁ దెలిసి సంజయుఁడు

“పాలీ: కౌరవులు దు
శ్శీలతఁజెడఁదలఁచిరేని చెప్పెద రుధిరా
భిలాన్నముకంటెను గడు
మేలగు భిక్షాన్నమైన మానడవడికిన్.

అని పాండవులను శాశ్వతవనవాసులుగఁ జేయుఁగలఁడనియేమో!

సంజయుఁడు ధృతరాష్ట్రసందేశములోని “వాసుదేవసహితముగ” ననుముఖ్యవచనమును మఱువలేదు. ముందుగఁ గృష్ణుఁడర్జునునితో వినోదముగనున్నయింటికి వెళ్ళినాఁడు.

ధర్మజుఁడు సంజయుని గుశలమడుగునపుడు శత్రుబలాబలనిర్ణయమును సుళువుగఁ జేసికొనుచున్నాఁడు,

ద్రోణకృపాశ్వద్ధామలు సుఖమున్నారా? అని ప్రథమప్రశ్నము వీరిని రాజు చక్కఁగాఁ జూచుకుంట పాండవులకు సగము బలము.

భీష్మునకుఁ గుశలమా? అను నది రెండవప్రశ్న. భీష్ముని యనుగ్రహము కౌరవులకాయువుపట్టు. అది సడలెనేమో! అని ధర్మజుని యోజన. ఒత్తురువాడ్డులవలనఁబుట్టుచుండెనా? అనుట, పొరుగురాజుల సాయముండునేమో అని తెలిసికొనుటకు? గాండీవి భుజబలంబు దలఁతురె? భీముగదా విహారముగ్గడింతురె? అనుట తమబలమును దృణీకరింపఁగల బలమువారికిఁగలదో అనియెఱుంగుటకు? కుశలప్రశ్నములు భావికార్యనిర్ధారణకుపయోగించుట ధ్వనికవితలక్షణము. నాటకములోనిపతాకాస్థానకమువంటిది.

సంజయునకడలుకల్గవలెనసియు వాఁడది కౌరవులకుఁ దెల్పవలయుననియు దానిచే వంశనాశము కాకుండ రాజ్యము రావలెననియుఁదలంచు ధర్మరాజు తమ్ముల బలపరాక్రమముల నుగ్గడించుచు ‘‘వినుము మనము మధ్యస్థులమని నర్జునునెదిరి సంజయా! యిటమున్నెవ్వనికిని మానముఁ బ్రాణంబును దగఁదక్కించుకొనఁగఁబోలునె? చెపుమా! అని యర్జును శౌర్యమును బ్రస్తుతించుచుండెను. అప్పుడు యుధిష్ఠిరుని స్మృతికిరాఁదగ్గ విషయమెయ్యది? పాండవులకుఁ గన్నుఁదాకు పుడకగాఁ గౌరవులలోనుండువ్యక్తి. అట్టివ్యక్తి కర్ణుఁడే. భీష్మద్రోణాదులు బలవంతులయ్యును పాండవపక్షపాతులు. వారివలనఁ బాండవులకు భీతిలేదు నిష్కపటముగ దుర్యోధనునికార్యమునకై ప్రాణముల ధారపోయఁదలఁచి యున్న

భారతకవియౌచితి.

వాఁడును పార్థుని ప్రతిజ్ఞ నేవగించువాఁడును సూర్యసూనుఁడే ఇది ధర్మజుని హృదయములోఁజొచ్చి చూడనికవి ప్రతిభ కెట్లు గోచరమగు?

చూడుఁడు.

దుర్యోధనునింటందగు
కార్యమునకు ఖడ్గమునకుఁ గలవాఁడై చా
తుర్యంబు మెఱయుకర్ణుని
యార్యత్వము చెల్లుచున్నయదియే నెమ్మిన్.

అని కర్ణుని పెత్తనము గుప్పున యుధిష్ఠిరునిస్మృతికి వచ్చినది. ఆతని పెద్దతనమున నసూయయుఁ బలుముఖముల వెల్లడి యగుచున్నది.

సంజయుని కార్యవాక్యములలో మొదటిది

"పొందొందఁగఁ దలఁచితి నీవు"

అనునది. ఇది సంజయుఁ డెప్పుడు ధర్మజునినోటవినెను? వినలేదు. ఊరక మొత్తువేయుచున్నాఁడు. స్తోత్రములతో మరల నడవులకుఁ బాండవులనంపవలె ననుకొనిన గుడ్డిరాజు మొదటి పాచిక యిది.

పూర్వమరణ్యప్రయాణము ననుమతించిన పెదతండ్రి సలహా యిపుడుమాత్ర మెట్లు గ్రాహ్యము సందియమును "వృద్ధతకతమునఁ జిత్తమొకవిధమగామి నప్పుడు సుతోద్ధతి మాన్పడ" అని పాపుచున్నాఁడు.

కావ్యనాటకాదిపరిశీలనము.

దయాపయోనిధీ! జనక్షయకరమును జయాపజయములు తెలియరానిదియునగు యుద్ధమును నీవంటి వారొప్పరని యుద్ధము నిరాకరించెను.

నీకుఁ దమ్ములబలము కలదు. నిన్ను వేల్పులుం జెనకలేరు. అని స్తుతించి, ,,ఒల్లవుకాక చివ్వకుఁ,, అనెనుఁ ఈముఖస్తుతులే పాండవుల నడవులకు మరల నంపకాలు సేయునని ధృతరాష్ట్రుఁడు తలఁచె.

,,పొందొందగ,, —,,ఒల్లవుగాక,, —అని సంజయుఁడు వేసిన రెండెత్తులకు యుధిష్ఠిరుఁడు పైయెత్తు వేయుచున్నాఁడు.

,, పోరితంబులే కయ్యెడు నర్థసిద్ధి
వెడగ్గైనను నొల్లక యొండుసేయునే? ,,

ఇంకొకగొప్పయెత్తు—,,ఎదిరింపనుయట్టులకా,,—మాకుంగుడుమిండిద్దె మీరు ప్రక్కగొనుఁడు. ! అనినఁ గుదురునా సంధి? అనుచున్నాఁడు. చక్క నగమీయవలెఁ గాని కొన్నియూళ్లిచ్చిన సంధికుదురదని సూచన. ఐదూళ్లిచ్చినఁ జాలుననఁబోవు ధర్మజుఁడిపుడిట్లనుట చావునకుఁ బెట్టినంగాని లంఖనాలకు దిగదనికాఁబోలు!

మనుమమ్మఁ బొగడి పదపడి
యనివారలఁ గెలువ నరిదియని పొత్తుగఁ జె
ప్పినమాటకు నేనొడఁబడ
విను సంజయ! పక్షపాతవృత్తి విడువుమీ

" పెట్టనికోట " ... ...

" ద్రోణుఁడు " ... ...

అను నీపద్యములలో సంజయుఁడు చెప్పినదానికి " యనుమతుఁ " అనునది పూర్వపక్షముగాఁ దోఁచు. ఇట్లే సంజయుని చేతఁ గొన్ని చెప్పించి వానినెల్ల ధ్వనిగను వాచ్యముగను సక్రమముగ ఖండించు ధర్మజుమాటలు తదేకదృష్టితోఁ గూర్చుట కవియాచిత్యవిజ్ఞానమునే తెలిపెడి.

ఇఁక ధర్మజసంజయుల మాటలు పూర్తిగాంచఁబోవుచున్నవి. శ్రీకృష్ణునిచే సిద్ధాంతమును జెప్పింపవలెను. కాన సంజయునిచే సారభూతమైన మాటను జెప్పించుచున్నాఁడు కవి.

అది

"పాలీక కౌరవులు"

అనునదియే.

ఇది యతికఠోరమగు పల్కని తెలిసికొనియే కాఁబోలు సంజయుఁడు వెంటనే బట్టుపొగడినట్లు ధర్మజుని యహింసను బొగడినాఁడు.

ఆల్పులకుమిగ్గంగఁ జేడైన హాలహాలము
భంగిఁ బొంగెడి కోపంబు మ్రింగికొనఁగ
నీలగళునెన్ని మొన్నంగఁ బోలునట్టి
నీవుసాలినఁ గాకేలనెగడుఁ బేరు?

అని కైవారముచేసి వదలెను

యుధిష్ఠిరుఁ డీకైవారాలను లొంగువాఁడుకాఁడు. అహింస మంచిది కాన కౌరవులకు రాజ్యము వదలి నీవడవికిఁ బొమ్మనునదిధర్మము కాదని ధర్మరాజునిరూపించుచున్నాఁడు.

అహింసయుత్తమధర్మము. అట్లైనను వంశదూషకులును లోకకంటకులునగు పాపాత్ములనిర్మూలనంబు సేయుట ధర్మంబని పెద్దలచేతవిందుము. ఇది ధర్మజుని సిద్ధాంతము. ధర్మము, పెద్దలుజ్ఞానదృష్టితోఁ బూర్ణముగ విచారించినంగాని తేలదనియు స్వల్పులు ధర్మము నధర్మ మనుకొనుటయు నధర్మమును ధర్మమనుకొనుటయుఁ గలదనియు లోకులకెల్లఁ బ్రతిపదమందును గావలసిన ధర్మనిర్ణయ ప్రకారము నెట్లు బోధించుచున్నాఁడో చూడుఁడు.

„ధర్మములట్లయుండి బోధను లరయుంగవచ్చిన నధర్మము
లై చెడుఁ గొన్ని ధర్మవర్తనములు గాకతోఁచి తుదిధర్మ
ములై చనుఁ గొన్నికర్మముల్„

ధర్మస్వరూపము పెద్దలచేఁ దెలిసికోవలెనని ధర్మరాజు నిశ్చితి.

ధర్మజ సంజయుల వాదము పూర్తిగాంచిన పిదప శ్రీకృష్ణుని తీర్మానము,

„ పాడితోడి యార్జనంబునం దమకుఁ గల్గిన కలిమి ననుభవించుచు సత్పథంబున నడచుచుండఁ దమ్మొరులన్యాయంబు చేసినప్పటికిఁ గదా శస్త్రాస్త్రధర్మంబు లిందాదులగు పెద్దలు గావించిరి. „

„రాజు లిచ్చువారు కాని వేడుకొనువారు కారు. సర్వ వర్ణాశ్రమ ధర్మపాలన మొనర్చు రాజులు నిజధర్మంబు వదలు దురే? „

„ కం॥ విను మవమానము పడి యి
ట్లునికిం బడయు పొగడు కంటె నుజ్జ్వలులై
మానోర్కొనిన నదిలెస్స. యెల్లై
నను వీరికిం బోరుమేలు నాకుం జూడన్ „

శ్రీకృష్ణుని గీతాసిద్ధాంతము కూడ నిట్టిదియె.

దుర్మార్గులను జంపుపట్టున దయకల్గెనేని శరీరమే నశించెడిది కాని యాత్మనశింప దనుకొని దయను మూలకుం ద్రోయుం డనియు ఫలము మాటం జూడక శిష్టరక్షణాదుష్టశిక్షణములను శూరులు సేయుచుండవలయు ననియు సంతతము పరమాత్మధ్యానమున భేదము నంటనీక కామదూర్గుండై ముక్తుం డు కావుట జనునకుం గావలసిన దనియు గీతాభావము వెలయుంగదా.

—♦సంజయురాయబారములోని నుడికారముల సొగసు.♦—

1. అర్జునుండు గాండీవంబు మోపెట్టి కృష్ణుని సారథ్యము నై జగత్త్రితయ సంక్షోభంబుం గావింపండే ?

2. ఒడ్డోలగంబున్న సమయంబున.

3. పెట్టనికోట. ఒట్టైనమంటలు. చుట్టపుమేర

4. మాకుంగుడుమిండి దెమీారు వ్రక్కగోనుండని చదురడ

చీన మనుపొందు చక్కంబడునే?

5. ఇంతలు సేసిన యట్టివారి నేల . గర్వంబు సెల్లంగ నిచ్చి జగము చేతఁదిట్టులుపడునట్లు సేసిపోయితి?

ఏల యడవుల నిమ్మెయి నిడుమగుడిచి తేల తాల్మి యధనముగాఁ నింతపడితి.

కం. తుదిఁబోయి కూ్రరకర్మా, స్పదముగు
తెలుఁగునఁ దొడఁగి బంధులగురులన్
వెదకి వధియించుసౌఖ్యంబది యేటికి?

6. నీలగళునెన్ని యెన్నంగఁబోలునట్టి నీవు.

7. పాండవాగ్రజన్మపలుకుల చందంబుచూడ సంధిలేని చొప్పుతోఁచె. ఇది కార్యవాదము.

8. కొఱలినుఱుకులై.

9. రసోచితవర్ణగుంభన—గాండీవజ్యారవంబుత్కటమయి మెలుచంద్రగమ్మినన్ ...

10. నెట్టనసభలో నెవ్వర కట్టెదుర నరాతితనముగా కెంతయుఁ దారెట్టితులువలో ద్రౌవదినట్టుపఱిచిరి

11. తిట్టులఁబోయి

12. దుశ్శాసనుండు చెప్పినట్లు పీరలు గొడ్డుపోయిరి కాక పీరలదెస వారికి నేమిఫలించె?

మెంతటిపోటుమాటలో చూడుఁడు.

13. పోయిన మొగమున

14. సంజయుఁ దిక్కు మొగంబై

15. బలమత్తాకృతియైనభీముండను శుంభత్కుంభిసంరంభ
ముంన్ నిలిపెన్ నాఁడును సంకుళంబయింతుదిన్ నేడున్
దదుద్రేకముంన్ మలంగంజేయునజాతశత్రునిక్రుపామా
ర్గ్యంబుచాలంగ వారలకేలా నయవిక్రియామోచితవిచా
రక్లేశముల్ మాధవా! ఇందర్జునుని భావములచ్ఛాత్రి
సట్లగపడెడిని.

మీఁగడతఱకలు.

బమ్మెర పోతరాజుగారి కవిదృష్టి.

ప్రహ్లాదుని చరితమును వ్యాసులవారు ఉపనిషత్సిద్ధాంతమును వెల్లడించుటకు సాధనముఁగాఁ దీసికొని భక్తిజ్ఞాన వైరాగ్యములకుఁ దార్కాణచేసెను. పోతరాజుగారు ప్రహ్లాదుని వ్యాసునిమాటలతోనే కాక స్వతంత్రించి మైతము కొంత వర్ణించి యొకమహాసాత్త్వికవ్యక్తియొక్క ప్రతికృతిని జిత్రించి చూపెను.

ఇది మనవాఙ్మయముం డెల్లెడలఁ గల యంశమే. ఏ గ్రంథకర్త సత్త్వగుణమున కగ్రస్థానమిచ్చి యుండలేదు? ఏకవిసాత్త్వికులైన మహాపురుషులకే పర్యవసానమున జయమును సమర్థించియుండలేదు ఏ పుస్తకమున సాత్త్వికుల నిష్ఠా

విశేషమును జూపుటకే రాజసతామసు ప్రచరితము లప్రధానమునఁ బ్రతినాయకవృత్తములలోఁ జేర్చియో, ప్రాసంగిక కథలుగఁ గూర్చియో చూపఁబడలేదు?

పోతరాజుగారు ప్రహ్లాదుని మహిమ కొనియాడుటాయిగ దీసికొనఁబడినదైనను హిరణ్యకశిపుపాత్రముయొక్క స్వభావ విశేషముల నచ్చొత్తి చూపుచు, రాజసతామసప్రకృతుల స్వరూపకథనమునకుఁ జాలప్రధానత నిచ్చి, కవికుండవలసిన లోకజ్ఞతను వెల్లడించియున్నాఁడు. రాజసులలో మొదటి స్థానము నధిష్ఠించియుండెడి హిరణ్యకశిపునివంటి బలశాలికి సమర్థునకు లౌకికునకుఁ బరమవిరక్తుఁడైన కొడుకు దాపురమైనపు డాతనిచేత మేతీరున నుండునో, ఎట్టివిచార మాతని కుద్భవించునో, అతఁడు ఏమిభాషించునో, ఏమిచేయునో. అన్నియుఁ బూస గ్రుచ్చినట్లు పోతన చెప్పఁబూనినాఁడు. చూడుఁడు.

శా. లభ్యంబైన సురాధిరాజపదమున్
లక్షింపఁ డశ్రాంతమున్
సభ్యత్వంబున నున్నవాఁ డబలుఁడై
జాడ్యంబుతో వీఁడు వి
ద్యాభ్యాసంబునఁ గాని తీవ్రమతి గాఁ
డంచున్ విచారించి దై
త్యేభ్యుం డొక్క దినంబునన్ బ్రియసుతున్
వీక్షించి సోత్కంఠుఁడై

తాను సమర్థుఁడై స్వార్థపరుఁడై కార్యశూరుఁడై కావల

తనంత ఆస్తి సంపాదించినాఁడు. ఇంతవాఁడు లేఁడనిపించుకొనినాఁడు. ఒకరికి లొంగక ప్రవర్తించినాఁడు. కొడుకు కూడ తనంతవాఁడు కావలెనని ఆశ. ఉపన్యాసవేదికలపై కెక్కినపు డేదియు శాశ్వతము కాదని యుపన్యాసము లిచ్చుచునే యున్నాఁడు. కాని తనకొడుకు హరినామస్మరణము చేసికొనుచుఁ బ్రహ్మజ్ఞుఁ డనిపించుకొనునప్పుడు, బైరాగి వేషముగా నున్నప్పుడు, బలపరాక్రమాదులు గలిగి నిగ్రహానుగ్రహసమర్థుఁడై లోకమును గడగడ లాడింప నపుడు, అతని సభ్యత్వము సాధుత్వము మొదలైనవి తండ్రికాత్మలో రుచించునా? కొన్నివేలు సంపాదించుకొని వృత్తి సన్యాసము చేసియున్న పెద్దమనుష్యులకు మాత్రము తమ కొడుకు బియల్ పరీక్షలో నుత్తీర్ణుఁడై వెంటనే పాపభీతిచే న్యాయవాదిపదము నంగీకరింపకున్న సాధారణముగ సమ్మతమగునా?

ప్రహ్లాదుని సభ్యత్వము జ్ఞానమువలనఁ గలిగినదే కాని దౌర్బల్యముచేఁ గలిగినది కాదు. కాని తండ్రికదియిష్టముకాదు కావున దుర్బలతచేఁ గలిగినదని నెపము పెట్టి గర్హించుచున్నాఁడు. జ్ఞానముచేఁ బ్రపంచము ననిత్యముగఁ దెలిసికొని

'విశ్వమందుఁ గన్న విన్న యర్థము లందు
వస్తుదృష్టిఁ జేసి వాంఛ యిడఁడు'

అని తాను స్వయముగఁ దెలిసికొనియు నద్దానిని గర్హించినఁ దాను బహిరంగసభలలో ధర్మపన్నాలు ఏకరువు వేయుటకు వీలుండదుకదా.

కావ్యనాటకాదిపరిశీలనము.

'అంధప్రక్రియ నున్నవాఁడు పలుకం
డస్మత్ప్రతాపక్రియా
గంధం బించుక లేదు మీరు గురువుల్
కారుణ్యచిత్తుల్ మనో
బంధుల్ మాన్యులు మాకుఁ బెద్దలు మముం
బాటించి యీబాలకున్
గ్రంథంబుల్ చదివించి నీతికుశలుం
గాఁ జేసి రక్షింపరే.'

తన ప్రతాపము దవానలమై సకల భువనములమాఁడ్చి వేసినది. సమర్థుఁడైన తనదౌర్జన్యము చేత దేవేంద్రునంతవాఁడు తన క్రమోల నొదల నెత్తలేకున్నాఁడు. తన్ను మించినవాఁడు తనకొడుకు కావలెనని యువ్విళ్ళూరుచున్నాఁడు. 'సర్వత్ర జయ మన్విచ్ఛేత్ పుత్రాదిచ్ఛేత్పరాజయమ్!' కొడుకుదారి వేరైనది. ఆసాధుమార్గము తాను చదివిన వేదశాస్త్రాదులలో నెల్లచోట్ల కైవారము సేయఁబడునదియైనను, తాను పరులకు ధర్మోపన్యాసములు చెప్పునపుడు మాటిమాటికి నోట వచ్చుచుండునదియైనను ఆత్మకు నచ్చినది కాదు.

అంతఃకరణములన్నియు నొక్కరీతి నుండవు. సాత్త్వికాంతఃకరణమునకు సాధుమార్గము రుచించును. రాజసబుద్ధికి సమానస్కంధులలో గొప్పకావలసినది. 'సమానానాముత్తమశ్లోకో అస్తు,' అని శ్రుతి రాజసవాంఛ ననువదించెడి. తామసులకు నిద్ర సోమరితనము మున్నగునవి నచ్చియుండును. కాని పుస్తకాలమాటల కలవాటుపడి యందఱును బహిరంగ

ప్రసంగములలో వాసికోనను ధర్మ్యమైనసాధుమార్గమునే శ్లాఘించుచుందురు. అంతఃకరణములోని మాలిన్యము కార్యకాలమున వెల్లడియగును ఎన్నోతిప్పలు పడినంగాని ప్రకృతి మాఱదు. హిరణ్యకశిపుఁడు తాననుకొనుచున్న ప్రహ్లాదుని జాడ్యము రాజనీతిగ్రంథములు చదువుటచేఁబోవునని యెంచెను. అవును. ఆగ్రంథములలో శత్రుమిత్రత్వములు నిగ్రహానుగ్రహములు పురుషార్థములుగాఁ జెప్పఁబడును. ఆసంస్కారము మనమున నంటుకొని బాలుని శీలము మాఱుట రాక్షసరా జుద్దేశించినది.

పాఠశాలచదువు నారదమహర్షి యనుగ్రహించిన పరవిద్యాపరిపాకమునఁ గృతార్థుఁడై యుండిన ప్రహ్లాదునిమార్పుఁ గలిగినది కాదు. అంతకంతకు నారదోపదేశము తల కెక్కిపోయినది. శ్రుతి మించి రాగానఁ బడినది. విష్ణుచింతలో సుతుఁడు మునిఁగి తేలుచుండుట తండ్రికిఁ బ్రత్యక్షమైనది. ఆశ్చర్యము గల్గినది. వాత్సల్యము విడఁజాలకున్నాఁడు.

“నాకుం జూడఁగఁ జోద్యమయ్యెడిఁ గదా
నాతండ్రి! యీబుద్ధి దా
నీకుం లోవలఁ దోఁచెనో! పరులు దు
ర్నీతుల్ పఠింపించిరో
యేకాంతంబున భార్గవుల్ పలికిరో”

అనుచున్నాఁడు. ‘నాతండ్రి!’ అనుపదము శోకఝరముతోఁ గలసి ఘూర్ణిల్లు వాత్సల్యప్రవాహమును వెల్లివిరియించుచు

న్నది. వాత్సల్యప్రతిబంధముచేఁ గొడుకు ననలేక పరుల మీఁదికిఁ బోవుచున్నాఁడు.

'కొఱగాని కొడుకు పుట్టినఁ
గొఱగామియె కాదు తండ్రి గుణములు చెఱుచున్.'

కడుపుతీపిచే సజ్జనులుకూడ దుష్టులగు సుతులతోఁ గలసి పోవుదురు. ఇక్కడ ననాధునకు తండ్రి సాధునకుకొడుకుతో నేకీభవింపఁ బ్రేరణసేయు పుత్రస్నేహము నాఁగికొన లేక అయ్యనిష్టమునకుఁ దనకుఁ దనచుట్టుగల శత్రుమండలమే కారణమేమో! అని యనుమానపడుట సహజముగనున్నది. అత్యంత విశ్వాసార్హులైన కులగురువులమీఁదఁగూడ సంశయము గల్గినది. ఆహా! దారేషణా పుత్రేషణా ధనేషణ లెంతకు లేవు?

చివరకు వాత్సల్యవశుఁడై బతిమాలుకొనుచున్నాఁడు.

'ఈ దానవ శ్రేణికిన్ వైకుంఠుండు కృతాపరాధుఁ
డతనిన్ వర్ణింప నీకేటికిన్.'

దేహాభిమానము గలవారికి జాతిపై నభిమానముం డును. ప్రహ్లాదుఁడు దేహత్రయాతీతుఁడై యున్నాఁడు. ఆయ నకు దానవజాతికి విరోధి యనినంత విష్ణువుపైభక్తిపోలేదు.

'సురలం దోలుటయో సురాధిపతులన్
స్రుక్కించుటో సిద్ధులన్
బరివేధించుటయో మునిప్రవరులన్
బాధించుటో యక్షకి

బమ్మెర పోతరాజు గారి కవిదృష్టి.

సురగంధర్వవిహంగనాగపతులన్
నాశంబు నందించుటో
హరి యాచున్ గిరి యంచు నేల చెడ మో
హాంధుండవై పుత్రకా!'

ఇట్టిదౌర్జన్యము నెట్లుపదేశించెనా అని మన కచ్చెరువు గల్గుచున్నది. కాని యీప్రకృతియే లోకమున విశేషముగఁ బ్రచారముకలది.

జాతీయకళాశాలలు వేదశాస్త్రపాఠశాలలు మున్నగు వానిని స్థాపించి పెక్కురు విద్యార్థులకు అన్నపానము లొసఁగి యు విద్యార్థివేతనము లొసఁగియుఁ బండితసత్కారము లొనర్చుచుండియుఁ బూర్వవిద్యలనెల్లఁ బునఃప్రతిష్ఠ చేయువలయునని భగీరథప్రయత్నము లొనర్చు దేశోద్ధరణబద్ధకంకణు లగు సంపన్నులు తమసుతుల నింగిలీషు కాలేజీలనుండి యేల తీసికొనిరారని? చాలకాలము న్యాయవాద వృత్తిలో మెలఁగి, కొంచెముగనో గొప్పగనో అసత్యోక్తి సంబంధము లేక యా వృత్తినడవదని త్రికరణశుద్ధిగా నెఱింగిన ముదుసలి న్యాయ వాదులు బిఏ ప్యాసైవచ్చిన తమపుత్రులను లా కాలేజీల కేల పంపుచున్నారని?

ఎల్లరకును బాపభీతికన్నఁ బదుగురిలో గొప్పగఁ దాము ను దమవాండ్రును గాలక్షేపము సేయువలెనను కోరిక మెండు. ఈసామర్థ్యము జ్ఞానబలము వలనఁగాని రూపు మాయునది

కాదు. అది రాజసప్రకృతికలభ్యము. కాని యెంతటిరాజునుఁ డైనను బహిరంగముగ నిట్టిమాటలను నోటరానీయఁడు. వాసి పోవునని భయము. హృద్గుహాలలోపల గూఢములై యిట్టి యాశయము లుండి యేకాంతప్రసంగములలో వెలువడుచుం డును. వీనిని పోతన కనిపెట్టినాఁడు. రవి కానని చోఁ గవికానకుండునే? అనుట యిదియే. ఇదియే కవిదృష్టి. యని నేను చెప్పఁ దలచుకొనినది. ఈరీతి హిరణ్యకశిపునింకను బలుకల్పనలతోఁ బ్రదర్శించినవాఁడు పోతరాజుగారు. వ్యాసులవారు కారు. కావున సహజపాండిత్యవిలాసమైన యిట్టి కవితాస్వాతంత్ర్యము పలుచోట్ల బోతన నుడికారములఁ గన్పట్టు.

శ్రీ చింతామణీ ముద్రాక్షరశాల రాజమండ్రి—1931

తప్పొప్పులపట్టిక.

పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు
౧	౧౫	వాక్యా	కావ్యా
౫	౧	విచార	విచారణా
౭	౪	జీత్రి	జిత్రి
౮	౧౮	కుంబలె	కుబలె
౨౦	౧౯	యూ చ్చత్య	యూచిత్య
౨౪	౧౧	సేర్చిన	నేర్చిన
౩౦	౧౪	లద	దల
౩౧	౫	చిడిపి	చిడిపి
	౯	రహాణ	రగహాణ
	౧౫	నన	[illegible]
౩౪	౧౯	నైమి	నైసమి
౩౬	౬	సీకా	సీకా
౩౯	౧౧	నిర్వ్రతి	నిర్వ్రతి
,,	౧౩	పాత్రి	ప్రాంత
౪౨	౮	బ్రాద్దిం	బ్రాక్థిం
౪౭	౧౩	జయమాు	జయాగమనమాు
౫౦	౭	వాఖ్య	వ్యాఖ్య
,,	౧౩	ఖ్య	ఖ్య

౫౧	౧౭	దిజ్ఞ	ధిజ్ఞా
౫౨	౧౩	మాతు	మాతుః
౫౨	౧౪	ని॥అను	అను
౫౩	౧౪	వ్వవహా	వ్యవహా
౫౪	౨౧	ఇత్యారు	ఇత్యాదు
౫౫	౨౨	యర్న	యత్న
౫౬	౧౫	మన్మథకాదంబ	కాదంబ
"	౧౬	పుండరీ	మన్మథ పు
౫౭	౧౨	మగి	మంగి
౬౩	౭	మయిన్న	మయియున్న
౬౫	౧౨	వట్టిన	వట్టైన
౬౬	౭	సంతగమ	సంతగను
"	౧౭	నాగరక	నాగరిక
౭౦	౨౦	బ్రిపథ	బ్రివీథ
౭౧	౧౯	రాచరిక	రాచత్రిక
౭౨	౧౧	త్స్వజన	త్స్వజన
౭౩	౨౦	వస్తువులును.	వస్తువులును
౭౪	౯	శ్లోము	శ్లోకము
"	౧౪	దున్నా	చున్నా
"	"	గొప్పను.	గొప్పను
౭౫	౯	తాలిపి	తాటిపి
"	౨౦	శ్లో౨	శ్లో౭

౭౬	౭	సఖులర	సఖులతో
,,	౧౮	మమహా	మహా
౭౭	౩	కలరుహై	కరరుహై
౭౮	౬	నిర్భంధ	నిర్బంధ
౭౮	౧౩	దర్భ	దర్ప
,,	౧౭	దాను	దాస
౮౧	౧౫	నిట్టివే	లిట్టివే
,,	౧౭	యమును	మును
౮౪	౧	పతిపద్య	ప్రతిపద్య
౮౫	౬	మాన	మాస
,,	౧౫	ఖోటిమై	ఖోటిపై
౮౬	౪	జనాని	జానాము
,,	౫	రావణ్య	లావణ్య
౮౭	౧౨	కన్పట్టిదు	కన్పట్టిదు
౮౮	౬	లెదెరు	లెదురు
,,	౮	ఇందా్ర	ఇందా
,,	౯	సందపా.	సందనపా
౮౯	౨౧	యోాగ	యోగ
,,	,,	మాస	మావ
౯౦	౧	నభా్రంతి	సభ్రాంతి
,,	౪	డయొ	డయ్యొ
౯౧	౧౧	కి్రించు్ర	కింద్రు

„	౧౭	యని	వని
౯౨	౪	సనురాగబు	సనురాగం
„	౭	వ్రత్తైస్త్రీ	వ్రత్తైస్త్రీ
„	౧౩	పాస్తై	పాస్త్రి
౯౩	౧౧	హాగ్షిల్ప	హాగ్షకల్ప
„	౧౨	నాందరి	నాంధరి
„	౧౪	మస్త	హస్త
„	౧౫	ఘటించి	ఘటించి
„	౨౧	వృష్టిః	వృష్టిం
౯౪	౧౦	వ్రభేయః	ప్రభేయం
„	౨౧	యాాందరి	యాాంధరి
౯౫	౬	బైమీా	భైమీా
„	౧౦	వివాహ	విబాహ
„	౧౯	మండలి	మందని
౯౭	౧౨	నుబాధిం	మునుబాధిం
„	౧౪	ప్రబలమ్యేన్న	ప్రబలమైయుః
„	౧౬	నొచిత	సొచితి
„	౧౯	ఘాతుకమ్త్రై	ఘాతుకమై
„	౨౨	ఆనంతు	ఆగంతు
౯౯	౭	ముకృ్య	ముఖ్యా

,,	౧౪	ముద్రియు	మూద్రియ
,,	౧౫	రవ్విభుజ	రవ్విభుజ
,,	౧౮	లబ్దు	లబ్ధు
౧౦౦	౧	దీసివేని	దీసివేసి
,,	౮	గూర్చి	వూర్చి
౧౦౧	౪	శుళు	నుళు
,,	౮	కావ్యసకా	కావ్యనా
౧౦౧	౧౫	నివిచ్ఛి	సవిచ్ఛి
,,	౧౭	సంసృ	సంస్కృ
౧౦౨	౯	ప్యజ్ఞ	వ్యజ్ఞ
,,	౧౦	సృజించి	సృజించు
,,	౧౮	దానికిసంత	దానికివంత
౧౦౩	౭	అపూబూ	అపూ
,,	౧౫	సామ్నాలనుయెట్లు	సామ్నాలనుఎట్లు
౧౦౪	౯	అనఁగా	ప్రరోచనయనఁగా
,,	౧౪	సనుసవి	లనుసవి
,,	౧౮	నిచ్చుటలో	నిచ్చుటతో
౧౦౫	౫	శరరము	శరము
౧౦౭	౧౫	రాయత్న	రాయణయత్న
,,	౧౬	బ్రితియం	బ్రత్యం

౧౦౭	౩	గిరి	గితి
,,	౭	రకములు	రకముల
౧౦౯	౨	మనవియు	మనవన్నిఁ
,,	౫	గ్రంధ	గ్రన్థ
,,	౯	చ్చోడిగ	చ్చోడింగ
,,	౧౪	మనఁగా	మనఁగా
౧౧౦	౪	భాషిం	భాసిం
,,	౧౨	నప్పుదు	నప్పుడు
,,	,,	లయోజన	లప్రయోజ
,,	౨౨	గారము	గారమున
౧౧౧	౬	పరిసీల	పరిశీల
,,	౯	యాస్త్రాన	యాస్థాన
,,	౧౦	దుబ్ధశ	మర్ద్దశ
౧౧౨	౩	జెప్పింపు	జెప్పంపు
,,	౭	దమ్ముల్క	దమ్ములక
,,	౯	పట్ట	పడ్డ
,,	౧౩	భాండవుల్	బాండవుల్
,,	౧౭	మోసి	మోపి
,,	,,	నిర్మ	నిర్ణ

,,	౧౯	యుద్ద	యుద్ధ
౧౪	౭	బడినవిఁ	బడినవి.
౧౬	౧౫	గాలానిని	గాలాని
౧౭	౫	భావ్యి	భావి
౧౮	౩	వన్న	వన్న
౨౧	౧౯	వహిం	వహ్యాం
౨౨	౪	యతులను,	యతుల
,,	౮	గుప్వా	గుప్సా.
,,	౧౦	క్రియలను	క్రియలును
,,	౧౫	చెపి	చెప్పి
,,	౧౯	చేయఁబడెను	చేసెను
౨౩	౧౫	పడు	పండు
౨౪	౩	వస్తు	వస్తు
,,	౮	దశిఁకు	దశకు
౨౬	౧౧	సుద్యార్థు	విద్యార్థు
౨౭	౧౭	నేర్పిబ	నేర్పఁబ
౨౮	౫	సంస్కృ	సంస్కృ
,,	౧౧	సంస్కృ	సంస్కృ
౨౯	౩	ప్రాయిభా	ప్రాయిశ్ఛా
౩౧	౧౪	దంత్యంత	దంత్యత

,,	౧౫	ఇతఃవప	ఎవ
,,	౧౬	క నెను	లనెను
,,	౧౯	నవర	నవర
౧౩౭	౫	చెలువు	చెయువు
,,	౬	గ్గైె	గ్గై.
,,	,,	యుచ్చులని	యుచ్చుల
,,	౧౪	"వచ్చును	యెతఁడు
౧౩౩	౧౬	కఅపేక్షి	క పేక్షి
,,	,,	చున్నాను	కో వచ్చు
౧౩౫	౧౫	గొప్ప	గొప్ప
౧౩౮	౧	వ్యాకరణ	వ్యాకరణవ
౧౩౯	౭	ధృత రా	ధృత రా
౧౪౦	౯	కాపులు	కాఋలు
౧౪౫	౯	పలీకా	పలీక కా
	౧	భిలాన్న	భీలాన్న
౧౪౮	౫	అనెను	అనెను.
౧౪౯	౧౭	ఆల్పు	అల్పు
౧౫౦	౪	ధర్మబు	ధర్మంబ
౧౫౧	౫	వై	తై